www.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక


గురువారం 10- 4 - 2025 | సంపుటి : 21 | సంచిక : 203 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



హెచ్‌సీయూలో మరో జింక **మృత్యువాత..**



2వ పేజిలో..



TV3 CHANNEL



రైతు సంక్షేమం లక్ష్యంగా కెసిఆర్ పాలన 2లో.


## దేశీయంగా సంస్కరణలకు ఇదే సమయం



- ట్రంప్-చైనా సుంకాల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలి
- పెట్టుబడులు ఆకర్షించేలా వ్యవహరించాలి
- మాజీ ఆర్‌బిఐ గవర్నర్ రఘురామ రాజన్

4

## మోహన్‌బాబుకు కోర్టులో ఎదురుదెబ్బ



- తప్పుదోవ పట్టించారంటూ కోర్టులో ప్రొడ్యూస్ చేసిన మనోజ్ న్యాయవాది
- కోర్ట్ క్లర్క్‌కు న్యాయస్థానం మెమో జారీ

2

## పెంచిన గ్యాస్ ధరలను వెనక్కి తీసుకోవాలి..



కేటీఆర్ డిమాండ్

పేద ప్రజల జేబులు ఖాళీ

2

## మహిళా సంఘాలకు కేంద్రం 15 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలి



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

2

## కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ

- వరుసగా రెండోసారి రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు
- తగ్గనున్న గృహ, వాహన రుణాల వడ్డీల భారం
- ద్రవ్యపరపతి కమిటీ నిర్ణయాలు ప్రకటించిన గవర్నర్ మల్హోత్రా
- బంగారం రుణాలపై ఆంక్షలు విధించే యోచనలో ఆర్‌బిఐ


4



**ముంబై, (నినాదం):** విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు- తగ్గించిన సంగతి తెలిసిందే. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు.

## కోలుకుంటున్న మార్క్ శంకర్

- మరో మూడు రోజులు ఆస్పత్రిలోనే చికిత్స
- కొడుకు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో పవన్ సంప్రదింపులు
- మార్క్ ఫొటోను విడుదల చేసిన కుటుంబ సభ్యులు



**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటు-చేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

5వ పేజిలో..

## ఆయనను తప్పిస్తేనే దేశానికి మోక్షం

### మోడీతో దేశానికి తీవ్ర నష్టం



- రాహుల్ ఆదేశాలతో కులగణన చేపట్టాం
- తెలంగాణ విముక్తికి పటేల్ కారణం
- తెలంగాణ ఇచ్చిన సోనియా ధన్యురాలు
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో రేవంత్





**ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. మోడీని తప్పిస్తే తప్ప దేశానికి విముక్తి లేదని అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన సమయమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం..మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే లోక్‌సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.**

**- అహ్మదాబాద్**





ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే అని గర్వంగా తెలిపారు. రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం

2వ పేజిలో..

**తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని సీఎం అన్నారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగ పడుతుందని, ప్రధాని మోడీ పాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. రాహుల్‌గాంధీతో కలిసి గాంధీ పరివారమంతా పని చేయాలని రేవంత్ పిలుపునిచ్చారు.**

## జగన్ రాప్తాడు పర్యటన అంతా డ్రామా

- పోలీసులును బట్టలూడదీసి కొడతానంటారా
- ఇదేనా ఓ మాజీ సీఎం మాట్లాడే భాష
- వచ్చిన హెలికాప్టర్ ఎలా వెళ్లగలిగింది
- జగన్ తీరు మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు
- మండిపడ్డ హోంమంత్రి అనిత

5




**విశాఖపట్నం, (నినాదం):** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. రాప్తాడు పర్యటన మరోసారి అధికార, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధానికి తెరలేపింది.. అయితే మంగళ వారం జగన్ టూర్ డ్రామాను తలపించింది.. ఏదో రకంగా శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని అంటూ ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు.. విశాఖలో మీడియాతో మాట్లాడిన ఆమె.. వైసీపీ హయాంలో ఐపీసీ సెక్షన్ ప్రకారం కాకుండా వైసీపీ సెక్షన్ ప్రకారం పోలీసులు వ్యవహరించారని విమర్శించారు..ఇక, జగన్ పర్యటన కోసం 1100మంది పోలీసులనుపెట్టాం..జగన్ వెళ్లే ప్రాంతం చాలా సెన్సిటివ్‌ఏరియా.. ప్రజలకు ఎటువంటి ఇబ్బందిలేకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నాం.. కానీ, వాట్సాప్‌లో రెచ్చగొట్టే మెసేజ్ పెట్టారు.. కావాలని ఓ సీన్ క్రియేట్ చేయాలని చూశారని మండిపడ్డారు. హెలిపాడ్ దగ్గరకు తోసుకుంటూ, నెట్టుకుంటూ వచ్చారు.. కొంత మంది పోలీసులకు గాయాలయ్యాయి.. ఇంతచేసి పోలీసులను తప్పు పడుతున్నారని అని జగన్‌పై హోంమంత్రి అనిత ఫైర్ అయ్యారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

### ప్రధాన నిందితుడి పాస్‌పోర్ట్ రద్దు

**కాన్సులేట్ సహాయంతో ప్రభాకర్‌రావును తీసుకొచ్చేందుకు చర్యలు**



02

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్‌ట్యా పింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసు కుంది. ఈకేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీల మాజీచీఫ్ ప్రభాకర్‌రావు పాస్ పోర్ట్ రద్దుఅయ్యింది. ఈమేరకు హైదరాబాద్ పోలీసులకు పాస్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా సమాచారం అందించింది. ప్రభాకర్ రావుపై రెడ్ కార్నర్ నోటీస్ జారీతో ఈమే రకు నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో స్థిరపడేందుకు గ్రీన్‌కార్డు కోసం ప్రభాకర్‌రావు దరఖాస్తు చేసుకున్నారు. గతం లోనే పాస్‌పోర్ట్‌ను జప్తు చేస్తు న్నట్లు ప్రకటించడంతో గ్రీన్‌కార్డ్ లభించలేదని తెలిసింది. మరోవైపు అమెరికా కాన్సులేట్, కేంద్రం సహకారంతో ఇండి యాకు రప్పించేందుకు తెలం గాణ పోలీసులు ఏర్పాట్లు ముమ్మ రం చేశారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఇప్పటికే జూబ్లీహిల్స్, బంజారా హిల్స్ పోలీసులు సుదీర్ఘంగా విచారణ కొనసాగిస్తున్నారు.

## మరో 20ఏళ్లు కాంగ్రెస్ కష్టమే..

### రేవంత్‌రెడ్డికి రఘునందన్ రావు మాస్ వార్నింగ్



02

**హైదరాబాద్, (నినాదం):** సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ ఎంపీ రఘు నందన్ రావు కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి లాస్ట్ ముఖ్యమంత్రి అని చెప్పారు. వచ్చే 20 ఏళ్లు కాంగ్రెస్‌కు తెలంగాణలో స్థానం లేదని అన్నారు. బుధవారం హైదరా బాద్‌లోని బీజేపీ కార్యాలయంలో రఘునందన్ రావు మీడియాతో చిట్‌చాట్ చేశారు.

## కొబ్బరి రైతులకు ప్రభుత్వం శుభవార్త

- 1330 రైతులకు 2.3 కోట్ల రూపాయలు జమ
- ఒక్కో చెట్టుకు 1000 రూపాయలు సాయం
- చెట్ల పునరుద్ధరణ స్కీమును వినియోగించుకోవాలి

05



## వృద్ధిరేటులో అట్టడుగున తెలంగాణ

- సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా
- కాంగ్రెస్ నిర్వాకంపై మండిపడ్డ కెటిఆర్


**హైదరాబాద్,(నినాదం):** జీఎస్డీపీ, తలసరి వృద్ధిరేటులో తెలంగాణ అట్టడుగున నిలవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను కాంగ్రెస్ సర్కార్ ధ్వంసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. జీఎస్టీ వృద్ధిరేటు గుండు సున్నాగా నమోదు కావడంతో ఆయన ధ్వజమెత్తారు. సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా అని మరోసారి రుజువుచేసిన సందర్భమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలివి లేని దద్దమ్మను గద్దెనెక్కిస్తారు.. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తారు.. కోట్లాది మంది జీవితాలతో చెలగాట మాడతారు అని కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఆర్థికవృద్ధిలో అగ్రభాగాన ఉన్న రాష్ట్రాన్ని పాతాళానికి పడేసిన ఈ పాపం క్షమించరానిది. టూరిస్టు పార్టీలను నమ్మితే జరిగే విధ్వంసమిది.. విజన్ లేనోళ్ల చేతిలో రాష్ట్రాన్ని పెడితే జరిగే వినాశ నమిది. నాటి పదేళ్ల దార్శనిక పాలనకు.. నేటి దగుల్బాజీ విధానాలకు మధ్య తేడాను 4 కోట్ల సమాజం నిశితంగా గమనిస్తోంది. ఇక జీవితంలో



ఈ ఢిల్లీ పార్టీలను తెలంగాణ నమ్మదు.. మళ్లీ ఎప్పటికీ మోసపోదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

02

## వారం టైం ఇస్తున్నా తర్వాత మీ ఇష్టం..



ప్రభుత్వానికి మాజీమంత్రి సబిత హెచ్చరిక

2వ పేజిలో..

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అటకెక్కించారు

- ఒక్క హామీ అమలు చేయలేక చతికిలపడ్డారు
- కెసిఆర్‌ది సాగుభాష.. రేవంత్‌ది చావు భాష
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు విమర్శలు



**సంగారెడ్డి, (నినాదం):** కేసీఆర్‌ది సాగు భాష అయితే.. రేవంత్ రెడ్డిది చావు భాష అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవన్నది ప్రజలకు అర్థమయి పోయిందన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా అని ప్రశ్నించారు. పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం బుధవారం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్రమంతా కూడా కేసీఆర్ వైపు చూస్తున్నది. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో, నీళ్ళేవో అర్థం అయిపోయింది. నో ఎల్ఆర్ఎస్ అని అన్నారు కానీ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.

2వ పేజిలో..

## ఆదాయ మార్గాలపై దృష్టి సారించండి

- పన్నుల వసూళ్లు పెరిగేలా చూడండి
- ఏఐ సాయంతో ఎగవేతదారులను గుర్తించండి
- అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

05



## భారతదేశ ఐడెంటిటీలో జైన మతం కీలక పాత్ర

### ప్రధాని నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ, (నినాదం):**

**భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.**

ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

# రైతు సంక్షేమం లక్ష్యంగా కెసిఆర్ పాలన

**మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి**

**నిజామాబాద్, (నినాదం):** రైతు సంక్షేమం కోసం కేసీఆర్ అధికారంలో ఉండగా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశారని నిజామాబాద్ జిల్లాకు చెందిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు అమలు చేసిన ఘనత కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. అయితే ఇవేవీ పట్టించుకోకుండా కాంగ్రెస్ ముందుకు సాగడంతో దౌర్భాగ్యం నెలకొందని అన్నారు. బుధవారం నాడిక్కడ మాట్లాడుతూ..రైతులను ఆదుకునేందుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావడం లేదని అన్నారు. ధాన్యం పండించిన రైతులను ఆదుకోని ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణలో చేపట్టిన రైతు సంక్షేమకార్యక్రమాల వల్ల ధాన్యం దిగుబడులు పెరిగాయన్నారు. కానీ ఇప్పుడు పంటలు ఎండుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కాళేశ్వరంను వృథా ప్రాజెక్టుగా చూపి పబ్బం గడుపుకోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. గొల్ల కుర్మల అభివృద్ధికి సీఎం కేసీఆర్ గొర్రెలు పంపిణీ చేశారన్నారు. చేపల పెంపకంతో మత్స్యకారులను ఆదుకున్నామని అన్నారు. ఇలా కులవృత్తులను ఆదుకున్న ఘనత బిఆర్ఎస్‌దని అన్నారు.అన్ని వర్గల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరు సరఫరా చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రణాళికలు చేసి అమలు చేశారని వివరించారు. గోదావరి నీటిని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్ లో నింపి అక్కడ నుంచి వివిధ ప్రాంతాల రైతులకు సాగునీరు అందించారని అన్నారు. ఇలా చేయడం వల్లనే ధాన్యం దిగుబడులు పెరిగాయన్నారు. బిఆర్ఎస్ ఆందోళనతో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిరాక తప్పదని అన్నారు. ఇప్పటికే తమ ఆందోళనతో రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. ఈ క్రమంలో ప్రాజెక్టులను నిర్మించడంతో ధాన్యం దిగుబడులు పెరిగాయని అన్నారు. రైతుల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ చేసామన్నారు. పంట నష్టం వచ్చినపుడు కూడా ముందుండి మరీ సాయం చేసిన ఘనత కెసిఆర్‌దే అని వేముల అన్నారు.

## రోనాల్డ్ రోస్‌కు ఊరట

**తెలంగాణలో కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు**



**హైదరాబాద్, (నినాదం):** సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ రోనాల్డ్ రోస్‌కు క్యాట్‌లో ఊరట లభించింది. రొనాల్డ్ రోస్ తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రోనాల్డ్ రోస్.. ఏపీ ప్రభుత్వంలో ఆర్థికశాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఇక తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యే ముందు రోనాల్డ్ రోస్.. విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం.. కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని ఐఏఎస్ అధికారులను గతేడాది అక్టోబర్‌లో డీవోపీటీ- ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై క్యాట్, హైకోర్టును ఆశ్రయించినా ఆయా ఐఏఎస్‌లకు ఊరట దక్కలేదు. దీంతో తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాల్సిన వాణిప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు. వెంటనే ఏపీలో రిపోర్ట్ చేశారు. మొత్తానికి ఏడు నెలల తర్వాత క్యాట్‌లో రోనాల్డ్ రోస్‌కు ఊరట దక్కింది. తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు..

## ప్రధాన నిందితుడి పాస్‌పోర్ట్ రద్దు

ఈ కేసులో శ్రవణ్‌రావును కీలక సూత్రధారిగా భావించిన పోలీసులు.. ఇప్పటికే మూడు సార్లు ఆయనను విచారించారు. అలాగే ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. ఆయనను హైదరాబాద్‌కు రప్పించేందుకు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఆయన మాత్రం ఇక్కడకు రాలేదు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు పాస్ట్‌పోర్టును రద్దు చేస్తున్నట్లు పాస్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా.. హైదరాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చింది. హైదరాబాద్ నుంచి అమెరికాకు వెళ్లిన ప్రభాకర్ రావు.. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయినప్పటి నుంచి అక్కడే తలదాచుకున్నారు. గతంలో చాలా సార్లు నోటీసులు ఇప్పించినప్పటికీ ప్రభాకర్ రావు ఇండియాకు రాలేదు.. విచారణకు సహకరించలేదు.దీంతో తెలంగాణ సీఐడీ నుంచి సీబీఐకి లేఖ రాసి.. సీఐబీ ద్వారా ఇంటర్‌పోల్‌కు సమాచారం అందించిన తర్వాత ప్రభాకర్ రావుకు రెడ్‌కార్నర్ నోటీసును జారీ చేశారు. రెడ్ కార్నర్ నోటీసు జారీ తర్వాత ప్రభాకర్‌రావు పాస్‌పోర్టును జప్తు చేస్తున్నట్లు ఇప్పటికే పాస్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియ ప్రకటించింది. దీంతో పాస్‌పోర్ట్‌ను ప్రభాకర్ రావు సమర్పించాల్సి ఉంటుంది. కానీ హాండోవర్ చేయకుండా పాస్‌పోర్టును తన వద్దే పెట్టుకోవడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభాకర్ రావు పాస్‌పోర్టును రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో పాటు అక్కడున్న అమెరికా కాన్సులేట్ సహాయంతో ప్రభాకర్‌రావును హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టారు.ఈ కేసులో ప్రభాకర్ రావును విచారిస్తే అసలు వాస్తవాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నారు. అందులో భాగంగానే ఆయన పాస్‌పోర్టు రద్దు అయ్యింది. ముఖ్యంగా పాస్‌పోర్టును జప్తు చేస్తున్నామని ప్రకటించిన నేపథ్యంలో అమెరికాలో స్థిరపడాలని అనుకుంటున్నానని ప్రభాకర్‌రావు గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే పాస్‌పోర్టు రద్దు అవడంతో గ్రీన్‌కార్డు కూడా రిజెక్ట్ అయినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ప్రభాకర్ రావు వేరే దేశానికి వెళ్లాలని అనుకున్నా, ఇండియాకు రావాలనుకున్న వీలులేదు. అమెరికాలో ఉన్న అధికారులు.. ప్రభాకర్‌రావును ఇంటర్‌పోల్‌కు అప్పగిస్తే.. ఇంటర్‌పోల్ సహాయంతో హైదరాబాద్‌కు రప్పేందుకు ఇక్కడి పోలీసులు పూర్తి స్థాయిలో రంగం సిద్ధం చేశారు.

## ఆయనను తప్పిస్తేనే..

ఉంటున్నారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు. కాగా మోదీ పరివారాన్ని గద్దె దింపే పరివారంగా అభివర్ణించి తీవ్ర విమర్శలు చేశారు. బ్రిటీష్ వాళ్లు ఎలా దేశ సంపదను లూటీ చేశారో, అదే బాటలో బీజేపీ వాళ్ల నాయకులు కూడా నడుస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల ఆస్తులు ప్రైవేటు కార్పొరేట్లకు అప్పగిస్తున్నారని విమర్శించారు. వచ్చే రోజుల్లో దేశం మీద విపరీతంగా పెరుగుతున్న బీజేపీ చెరను తొలగించాలన్న బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ అడుగు పెట్టనివ్వకపోవడం తమ గెలుపు సూచిక అని పేర్కొన్నారు.

## వారం టైం ఇస్తున్నా తర్వాత మీ ఇష్టం..

**ప్రభుత్వానికి మాజీమంత్రి సబిత హెచ్చరిక**

**హైదరాబాద్, (నినాదం):** వారం రోజులు టైం ఇస్తున్నా.. తర్వాత మీ ఇష్టం అని మాజీమంత్రి, బీఆర్ఎస్ నేత సబిత ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హైదరాబాద్ ఆల్వీస్టన్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆమె స్థానిక మహిళలతో ముచ్చటించారు. ఇందులో ఓ మహిళ.. చాలా రోజుల నుండి తమకు మంచి నీళ్లు రావట్లేదని చెప్పి కన్నీటి పర్యంతమైంది. మహిళను సముదాయించిన ఎమ్మెల్యే సబితా.. కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆమె.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వాటర్ సమస్య లేకుండా చేశామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి వాటర్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హైదరాబాదులో వాటర్ ట్యాంకర్లు తప్ప మరేం కనబడడం లేదని తెలిపారు. ప్రజల పట్ల ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వారం రోజుల్లో ఎన్టీఆర్ నగర్ లో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి భూములు అమ్మకంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల పై లేదని, హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న మంచినీటి సమస్యను వెంటనే తీర్చాలని డిమాండ్ చేశారు. గతంలో లేని నీటి సమస్య ఇప్పుడు ఎందుకు వస్తుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇక వ్యవస్థలను నడపడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సబితా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఈ బిల్లా రంగాలకు వేరే పని పాట లేదు..

**కాంగ్రెస్ ఎమ్మెల్సీ హాట్ కామెంట్స్**

**హైదరాబాద్, (నినాదం):** అభివృద్ధిని డైవర్ట్ చేయడమే ప్రతిపక్షాల ఎత్తుగడ అని, బిల్లా- రంగాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ప్రజలు పట్టించుకోరని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై విపక్షాలు చేస్తున్న ఆరోపణల పట్ల ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన.. బీఆర్ఎస్ , బీజేపీలపై హాట్ కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా ఆయన.. కాంగ్రెస్ పార్టీ గురించి, నేతల గురించి విపక్షాలు మాట్లాడుతున్న తీరు హస్యాస్పదంగా ఉందని అన్నారు.తెలంగాణ సమాజం కేసీఆర్ వైపు చూస్తోందని హరీష్ రావు మాట్లాడుతున్నాడని, కానీ కేసీఆర్ తెలంగాణ సమాజం వైపు చూడనట్టే, తెలంగాణ సమాజం కూడా కేసీఆర్ వైపు చూడబోదని వ్యాఖ్యానించారు. అసలు బీఆర్ఎస్ వైపు చూడకనే.. ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ ముఖాలు ఎక్కడా కనిపించలేదని ఎద్దేశా చేశారు. అలాగే రేవంత్ రెడ్డి పట్ల మీనాక్షి నటరాజన్ వ్యతిరేకంగా ఉన్నారని అనుకోవడం మీ పిచ్చితనమే అవుతుందని అన్నారు. మా పార్టీ అంతర్గత విషయాలు ఎలా ఉంటాయో తమకు తెలుసని, రేవంత్ రెడ్డి ఒక నిర్ణయం తీసుకుంటే, అది అందరికీ ఆమోదయోగ్యం అయిన తర్వాతే బయటికి వస్తుందని తెలిపారు. గతంలో పదేళ్లు అధికారంలో ఉండి కూడా ప్రజలకు సన్నబియ్యం ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఇక పూలే విగ్రహం పెట్టాలని అక్క కొత్త ప్రతిపాధనతో వచ్చిందని, పూలే విగ్రహం పెట్టడమే కాదు.. పూలే ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని, బీసీల న్యాయమైన హక్కులను ప్రభుత్వం తీరుస్తుందని అద్దంకి స్పష్టం చేశారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అటకెక్కించారు



మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసిస్తామని అన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్‌ది సాగు భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష. కేసీఆర్ ఎప్పుడు మాట్లాడిన మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేయాలి అనేది. ప్రాజెక్టుల నిర్మాణం చేసి రైతులకు నీళ్లు అందించాలని చెప్పేది. రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా చంపుతా తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది. ఢిల్లీలో బిసి సభకు రాహుల్ గాంధీని తీసుకొని వస్తా పార్లమెంట్‌లో బిల్లు ఆమోదింపజేస్తానని అన్నాడు. వీళ్ళ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు రాలేదు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ మరుసటి రోజు రేవంత్ రెడ్డి లేకుండా పిసిసి అధ్యక్షులతో ఉపముఖ్యమంత్రితో ఫోటోలు దిగారని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మొన్న ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తేస్తున్నామని ప్రకటించారు. ఈ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి ఆదేశించిందట ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటారంట. ముఖ్యమంత్రి హోంమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెడితే ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించు కుంటాడు అంట. ఇదేమి రాజ్యం. తోక కుక్క నాడిస్తున్నదా కుక్క తోక నాడిస్తున్నదా అర్థం కావడం లేదు. రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని ఉపముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా..? హెచ్‌సీయూ విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టారని విడుదల చేసినట్టే కదా..? అక్రమ కేసులో పెట్టినందుకు రాష్ట్ర హోం మంత్రిగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలబెడితే.. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్ర జీఎస్టీ ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం 12 శాతం జీఎస్టీ వృద్ధిరేటు ఉండేది. దేశ జీఎస్టీ కంటే సగానికి తెలంగాణ జిఎస్టి వృద్ధిరేటు- పడిపోయింది. దేశం 10 శాతం జీఎస్టీ వృద్ధిరేటు సాధిస్తే తెలంగాణ కేవలం 5 శాతం మాత్రమే వృద్ధిరేటు- సాధించింది. కేసీఆర్ ఉన్నప్పుడు దేశ జిఎస్టి వృద్ధి రేటు కంటే ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నాం తప్ప తక్కువగా లేం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ చెట్లు- పెడితే రేవంత్ రెడ్డి వాటిని నరుకుతున్నాడు. మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు. నిన్న హెచ్ సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూలగొట్టాడు రేవంత్ రెడ్డి. ఒక చిన్న పిల్ల వాళ్ళ నాన్న కొనిచ్చిన వాటర్ బాటిల్ తీసుకొని వస్తాను అన్నా వినకుండా ఇల్లును కూలగొట్టారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జీవో 58,59 కింద ఇదే పటాన్‌చెరు నియోజకవర్గంలో వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశాం. ఈరోజు రేవంత్ రెడ్డి వచ్చాక 58, 59 జీవో బంద్ పెట్టిండు. పైసలు కట్టినోళ్లకు కూడా పట్టాలు ఇవ్వడం లేదు. రైతుబంధు ఎగ్గొట్టిండు. రుణమాఫీ కూడా కాలేదు, రైతుబంధు రాలే, 4000 పెన్షన్ రాలే, అక్కచెల్లెళ్లకు మహాలక్ష్మి పెన్షన్ రాలే. కేసీఆర్ ఎన్నికల హామీ ఇవ్వకపోయినా 13 లక్షల పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. ఇప్పుడు పెళ్లయి పిల్లలు పుట్టినా కల్యాణ లక్ష్మి చెక్కు లేదు తులం బంగారం పూసే లేదు అని హరీశ్‌రావు విమర్శించారు.

# మహిళా సంఘాలకు కేంద్రం 15 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలి

## ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, (నినాదం):** మహిళలకు స్వావలంభన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని, మహిళా సంఘాలకు రూ. 15 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను కేంద్ర ప్రభుత్వం అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీలకు రూ. 16.5 లక్షల మేర రుణమాఫీ చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మహిళలకు ఇవ్వడానికి మాత్రం మనసు రావడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెబుతూ మహిళలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు.
బుధవారం తెలంగాణ మహిళా సాధికారత సమాఖ్య సంఘం సభ్యులు ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో ఎప్పుడూ తాము అబద్ధం చెప్పలేదని, మహిళా సంఘాలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామనే చెప్పామని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ. 20 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇస్తున్నట్లు అబద్దాలు చెబుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రూ. 5 లక్షల మేర వడ్డీ లేని రుణాలు ఇస్తున్నదని, కానీ అబద్దాలు చెప్పి మహిళలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నదని ధ్వజమెత్తారు.రాష్ట్రాలు ఏ చిన్న పని చేసినా కేంద్ర ప్రభుత్వం తమ భాగస్వామ్యం కూడా ఉందని చెప్పు కుంటుందని, ప్రతీచిన్న పనికి నిధులు ఇచ్చే కేంద్ర ప్రభుత్వం మహిళలకు మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని నిందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రూ.15 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంకులకు రుణాలు ఎగవేసి లూటీ చేసే పెద్ద పెద్ద వ్యాపారవేత్తలకు రూ. 16.5 లక్షల మేర రుణాలను కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసిందని, కానీ మహిళలకు మాత్రం రుణాలు ఇవ్వడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మనసు రాకపోవడం శోచనీయమని అన్నారు. నిజంగా మహిళల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ప్రకటించాలని సూచించారు.
మహిళల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాసు ధరను రూ. 50 పెంచి గుదిబండను మోపిందని మండిపడ్డారు. అంతర్జాతీయంగా ధరలు తగ్గుతుంటే ఇక్కడ పెంచడమేంటని నిలదీశారు. ఎందుకు పెంచుతున్నారని ప్రశ్నిస్తే ప్రధాని మోదీ ఇంత గొప్పోడు అంత గొప్పోడు అని బీజేపీ నాయకులు అంటున్నారని, ఇలా ఇష్టమున్నట్లు ధరలు పెంచితే మోదీ ఎంత గొప్ప వ్యక్తి మాకేంటి అని అన్నారు. ఈ కార్యక్రమలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రూప్ సింగ్ , జాగృతి నాయకులు మర్రిపల్లి మాధవి మరియు పెద్దయెత్తున మహిళలు పాల్గొన్నారు.

# బిసి గురుకుల విద్యార్థులకు సెయిలంగ్ శిక్షణ

**సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు వెల్లడి**

**హైదరాబాద్, (నినాదం):** విద్యార్థుల్లో చదువుతో పాటు వారి ఆసక్తిని గమనించి అనుగుణంగా అనేక అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు బీసీ గురుకుల విద్యాసంస్థ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఇందులో భాగంగా బీసీ గురుకుల విద్యార్థులకు సెయిలింగ్ క్రీడ ద్వారా శాస్త్రీయ శిక్షణతో పాటు నీటిలో నైపుణ్యం, సహనం, చురుకుదనం వంటి లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో యాచ్ క్లబ్ ఆద్వర్యంలో హుస్సేన్ సాగర్ లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బేసిక్ ఫౌండేషన్ కోర్సుకు అర్హత సాధిస్తారు. బేసిక్ కోర్సులో అర్హత పొందిన వారికి మెరుగైన శిక్షణ ఇవ్వడంతో పాటు- వారు జాతీయ, అంతర్జాతీయ సెయిలింగ్ పోటీ-ల్లో పాల్గొన్నే నైపుణ్యం వస్తుంది. 2026 లో జరిగే ఆసియన్ గేమ్స్ , 2028 జరిగే ఒలింపిక్స్ లో పాల్గొనే అవకాశం ఉంటుందని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న 14 ఏండ్ల లోపు వయసు గల విద్యార్థులలో ఆసక్తి గలవారిని ఈ శిక్షణకు ఎంపిక చేశామని, బాలురు 32, బాలికలు 19మంది శిక్షణకు హాజరు అవుతున్నారని ఆయన తెలిపారు. ఈనెల 7వ తేదీ నుంచి 11 తేదీ వరకు ఐదు రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తారని, బేసిక్ శిక్షణ పూర్తి చేసిన వారిలో బెస్ట్ అనిపించిన వారికి నెక్స్ట్ లెవల్ ట్రైనింగ్ ఉంటుదని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన శిక్షణ అందిస్తామని ఆయన వివరించారు.

## మాజీ గవర్నర్ తమిళిసైకి పితృ వియోగం

**సంతాపం తెలిపిన సిఎం రేవంత్ రెడ్డి**


**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తండ్రి,తమిళనాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గొప్ప సాహితీవేత్త కుమారి అనంతన్ (హరికృష్ణన్ నాడార్ అనంతకృష్ణన్) మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మహాత్ముడి సిద్ధాంతాలను పుణికిపుచ్చుకున్న దేశ భక్తుడు, తమిళ భాషా ప్రేమికుడు, అనంతన్ గారిని కోల్పోవడం ఎంతో బాధాకరం అని పేర్కొన్నారు. కుమారి అనంతన్ నాలుగుసార్లు శాసనసభకు, ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నో సేవలు అందించారని గుర్తుచేశారు. తండ్రిని కోల్పోయి దుఃఖంలో ఉన్న తమిళ సై కి, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అనంతన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

## గురుకుల ఉద్యోగులకు జీతాలు ఎప్పుడిస్తారు..? ఆర్ఎస్పీ



**హైదరాబాద్, (నినాదం):** ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని ప్రగ్భలాలు పలుకుతున్న సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. గురుకుల ఉద్యోగులకు జీతాలు ఎప్పుడిస్తారు..? అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. నేటికి అన్ని సంక్షేమ గురుకులాల్లో పనిచేసే వేలాదిమంది ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదని ఉద్యోగులు హాహాకారాలు చేస్తున్నారు. వాళ్లకు డీఏ అరియర్లు రాలేదు..! వాళ్ల కుటుంబాలు ఎట్ల బతకాలి..? ప్రభుత్వ సంక్షేమ కోచింగ్ సెంటర్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు గత రెండు నెలలుగా వేతనాలు అందలేదు. ఇట్లయితే పిల్లల భవిష్యత్ ఎట్ల బాగుపడుతది? ఒకటో తారీఖున జీతం వేస్తానన్న మాట ఎక్కడ పోయింది.. రేవంత్ రెడ్డి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

## హెచ్‌సీయూలో మరో జింక మృత్యువాత..



**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మరో జింక మృత్యువాత పడింది. బుధవారం రాత్రి 7 గంటల సమయంలో కుక్కల దాడిలో జింక మృతి చెందింది. 100 ఎకరాల్లో చెట్లని కొట్టివేయడం వల్ల ఆవాసం లేక బయటకు వచ్చిన జింకను కుక్కలు కరిచి చంపాయి. ఒకవైపు వరుసగా జింకలు చనిపోతుంటే మరోవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంటూ కాంగ్రెస్ సర్కార్ బుకాయిస్తున్న సంగతి తెలిసిందే. మూగజీవుల ప్రాణాలు తీస్తున్న రాక్షస ప్రభుత్వమని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 5వ తేదీన జింకపై కుక్కలు దాడి చేసి చంపిన సంగతి తెలిసిందే. ఒళ్లు గగుర్పొడిచేల ఆ జింకపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా కరిచాయి. దేహాన్ని రెండుగా చీల్చాయి. ఈ దాడిలో కూన అక్కడికక్కడే మరణించింది. ఈ విషాదం ఏప్రిల్ 5న హెచ్‌సీయూలో బయటపడింది. రెండుగా చీలి ఉన్న జింక దేహాన్ని చూసి హెచ్‌సీయూ విద్యార్థులు, పర్యావరణ, జంతు ప్రేమికుల హృదయం తల్లడిల్లింది. ఇంకా ఎన్ని మూగజీవాల ప్రాణాలు పోవాలని పర్యావరణ, జంతు ప్రేమికులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెనక్కి తీసుకోవాలి..

**పెట్రోల ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ**
**సెస్సు వసూళ్లతో సొంత రాజకీయ ప్రచారాలు**
**సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న మోడీ**
**పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి**
**కేంద్రమంత్రి హర్దీప్ సింగ్‌కి కెటిఆర్ లేఖ**

**హైదరాబాద్, (నినాదం):** పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడు తుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్‌పీజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీ-ఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు-పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం 'మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్'గా మారిందని విమర్శించారు. మోదీ చెప్పిన 'అచ్చే దిన్' అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు. ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలన్నారు. ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహకార ఫెడరలిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దేశ ప్రజలు పెట్టు-కున్న నమ్మకాన్ని నిలబెట్టు-కోవాల్సిన సమయం కేంద్రప్రభుత్వానికి వచ్చిందన్నారు కేటీ-ఆర్. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలని కేటీఆర్ ఉచించారు.

# మరో 20 ఏళ్లు కాంగ్రెస్ కష్టమే..

## రేవంత్‌రెడ్డికి రఘునందన్ రావు మాస్ వార్నింగ్

**హైదరాబాద్, (నినాదం):** సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ ఎంపీ రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి లాస్ట్ ముఖ్యమంత్రి అని చెప్పారు. వచ్చే 20 ఏళ్లు కాంగ్రెస్‌కు తెలంగాణలో స్థానం లేదని అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో రఘునందన్ రావు మీడియాతో చిట్‌చాట్ చేశారు. రేవంత్ ఎంపీగా చేసిన మల్కాజ్‌గిరిని తామే దక్కించుకున్నామని అన్నారు. రేవంత్ సొంత నియోజకవర్గంలో మహబూబ్‌నగర్ ఎంపీ బీజేపీ గెలిచిందని గుర్తుచేశారు. రేవంత్ ఇన్‌చార్జిగా ఉన్న చేవెళ్ల బీజేపీ దక్కించుకుందని చెప్పారు. ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడగొట్టింది కూడా బీజేపీనేనని.. ఈ విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు. తెలంగాణలో బీజేపీని రేవంత్ రెడ్డి అడుగు పెట్టనిచ్చేది ఏందని రఘునందన్ రావు సెటైర్లు గుప్పించారు.
రాష్ట్రంలో పాలన ఉందా: ఎంపీ డీకే అరుణ
కేసీఆర్ నియంతృత్వమే రేవంత్ ప్రభుత్వానికి కూడా వచ్చిందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ విమర్శించారు. అమరచింత ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవానికి చంద్రఘడ్‌కు చెందిన మహిళ వస్తే సగం డెలివరీ చేసి పంపడం ఘోరమని అన్నారు. అసలు ప్రభుత్వం అజామాయిషీ ఆస్పత్రులపై ఉందా.. రాష్ట్రంలో పాలన ఉందా అని ప్రశ్నించారు. ఇవాళ మహబూబ్‌నగర్‌లో ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి చలనం లేదని మండిపడ్డారు. పత్రికల్లో పెద్దపెద్దగా హామీలపై గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ అమలు చేయడం లేదని అన్నారు. అమరచింతలో జరిగిన సంఘటనకు సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలకు ఎలాంటి చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. అలాగే బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. హైదరాబాద్ నగరంలో 12 యూనివర్సిటీల్లో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సంబంధించిన జీవో 12ను వెంటనే వెనక్కు తీసుకోవాలని నిరసనకు వెళ్తే 900 మందిని అన్యాయంగా అరెస్ట్ చేసి 13 పోలీసు స్టేషన్‌లలో ఉంచారని చెప్పారు. వారికి అడిగే హక్కు లేదా.. ఈ ప్రభుత్వానిది నిరంకుశ పాలన కాదా అని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు.



# మోహన్‌బాబుకు గట్టి ఎదురుదెబ్బ

**హైదరాబాద్, (నినాదం):** సినీ నటుడు మంచు మోహన్ బాబుకు ఎల్బీనగర్ కోర్టులో చెక్కుదురైంది. జల్‌పల్లిలోని ఇంటి వివాదంపై గతంలో మోహన్ బాబు కోర్టులో పిటిషన్ వేశారు. మంచు మనోజ్ ఇంట్లోకి రాకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటీషన్ వేశారు. ఇంట్లో ఇబ్బందులు గురి చేస్తున్నాడంటూ మంచు మనోజ్‌పైన కోర్టును ఆశ్రయించారు మోహన్ బాబు. గతంలో మోహన్ బాబుకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే కోర్టును తప్పుదోవ పట్టించారంటూ కొన్ని ఆధారాలను మనోజ్ న్యాయవాది కోర్టులో ప్రొడ్యూస్ చేశారు. దీంతో మోహన్ బాబుకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును కొట్టివేసింది ఎల్బీనగర్ కోర్టు. అంతే కాకుండా తప్పిదంకు పాల్పడిన కోర్ట్ క్లర్క్‌కు న్యాయస్థానం మెమో జారీ చేసింది. మరోవైపు మంచు ఫ్యామిలీ వివాదాలకు ఇంకా ఫుల్‌స్టాప్ పడినట్లు లేదు. ఆస్తులకు సంబంధించి మంచు మోహన్ బాబు, మంచు విష్ణు, మంచు మనోజ్ మధ్య గొడవలు జరుగుతూనే ఉన్నాయి. మంచు మోహన్ బాబు, మంచు విష్ణు ఒకటిగా ఉండగా... మంచు మనోజ్ మాత్రం ఒంటరిగానే పోరాడుతున్నారు. జల్‌పల్లిలోని నివాసానికి సంబంధించి ఇప్పటికే మోహన్‌బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు కూడా. తన ఇంట్లో ఉన్న వారిని ఖాళీ చేయిచాలంటూ పోలీసులకు తెలిపారు. దీనికి సంబంధించి విచారణకు రావాల్సిం దిగా మంచు మనోజ్‌నోటీసులు కూడా వెళ్లాయి. మనోజ్ విచారణను కూడా ఎదుర్కున్నారు. ఇదిలా ఉండగా.. తాజాగా జల్‌పల్లిలోని నివాసం వద్ద ఉదయం నుంచి ఉద్రిక్తత నెలకొంది. జల్‌పల్లి నివాసంలోకి తనను రానీయడం లేదంటూ ఇంటి వద్ద కూర్చుని మంచు మనోజ్ ఆందోళనకు దిగారు. దీంతో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. అంతేకాకుండా జల్‌పల్లి నివాసం పరిసరాల్లోకి ఎవరూ రాకుండా అడ్డుకున్నారు.అయితే జల్‌పల్లి నివాసంలో చోరీ జరిగిందని మంచు మనోజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అన్న మంచు విష్ణు ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు కార్లను దొంగలించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసిన అనంతరం కార్లను పోలీసులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. కానీ మనోజ్‌ను జల్‌పల్లి నివాసంలోకి వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకోవడంతో ఇంటి వద్దే మనోజ్ నిరసనకు దిగారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఏప్రిల్ 1న పాప పుట్టినరోజు కోసం జైపూర్ వెళ్ళానని.. అదేరోజు తన ఇంట్లో విధ్వంసం చేశారని మనోజ్ తెలిపారు. ఈ గొడవలను కావాలనే ఫ్యామిలీ గొడవగా మార్చిపిచ్చోళ్లను చేస్తున్నారని మండిపడ్డారు. తమది ఆస్తి గొడవ కాదని.. స్టూడెంట్ విషయాల్లో స్టార్ట్ అయిన గొడవ అని చెప్పారు. తాను ఊర్లో ఉన్నప్పుడు ఏమీ చేయడం చేతగాక ఊరు దాటిన వెంటనే విష్ణు ప్లానింగ్‌తో ఇల్లు ధ్వంసం చేశారని మండిపడ్డారు. 'నా జుట్టు విష్ణు చేతికి వెళ్ళాలి అన్నది అతని లక్ష్యం' అంటూ వాపోయాడు. జల్‌పల్లి ఇంట్లోకి వెళ్లడానికి అన్ని అనుమతులు ఉన్నప్పటికీ పోలీసులు మాత్రం వెళ్లనీయడం లేదని మంచు మనోజ్ పేర్కొన్నారు.

నినాదం

గురువారం । తెలంగాణ
10 ఏప్రిల్ 2025
www.ninadam.co.in

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT KUSHAIGUDA
I.A. No. 187 OF 2021
IN
O.S. No. 439 OF 2021
Between:
Smt. M. Geetha Rani & Others ...Petitioner/Plaintiffs
And
Smt. N. Anupama & Others ...Respondent/Defendants

To
1.R7. M/s. Chirragoni Constructions Rep. by its partner Sri. Ch. Kishtaiah S/o. Late Mallaiah,Aged about 70 years, OCc : Businessm R/o. 33/3, Saraswathi Nagar Colony, Lothkunta, Secunderabad - 500015

2.R8. M/s. Sri Dharani Constructions, Rep. by its Managing Partner Sri. Maram Reddy Ravindra Reddy S/o. Sri. Thirupathaiah,Aged about 44 years, Occ : Pvt. Employee,R/o. H.No: 24-360/1/S3, Akash Residency, Sri Sai Nagar Colony, Lothkunta, Secunderabad - 500015, Ph: 9052923609

Take notice that Petitioners/Plaintiffs have filed the above mentioned Interlocutory Application Vide I.A. No. 187 of 2021 in O.S No. 439 OF 2021, before the Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, At Kushaiguda, seeking to restrain the Respondent/Defendants therein from making any further constructions including plastering, drainage, Electric wiring and fittings, sanitary, fall ceiling, painting etc,. in and over the petition schedule property or any part of the structures standing thereof, till the disposal of the main suit. That, the I.A. No. 187 of 2021 in O.S No. 439 OF 2021 is posted to 16.04.2025 for your appearance at 10.30 am before Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, At Kushaiguda, failing which the matter will be decided in your absence.

(BY THE ORDER OF THE COURT)
CHANDRASEN LAW OFFICES
KANCHAN KASHYAP,
Advocate
#3-6-305/8, 1ST Floor,
Avanthinagar,
Basheerbagh, Hyd-500029

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT KUSHAIGUDA
I.A. No. 188 OF 2021
IN
O.S. No. 439 OF 2021
Between:
Smt. M. Geetha Rani & Others ...Petitioner/Plaintiffs
And
Smt. N. Anupama & Others ... Respondent/Defendants

To
1.R7. M/s. Chirragoni Constructions Rep. by its partner Sri. Ch. Kishtaiah S/o. Late Mallaiah,Aged about 70 years, OCc : BusinessmR/o. 33/3, Saraswathi Nagar Colony,Lothkunta, Secunderabad - 500015

2.R8. M/s. Sri Dharani Constructions, Rep. by its Managing Partner Sri. Maram Reddy Ravindra Reddy S/o. Sri. Thirupathaiah,Aged about 44 years, Occ : Pvt. Employee,R/o. H.No: 24-360/1/S3, Akash Residency, Sri Sai Nagar Colony, Lothkunta, Secunde rabad - 500015, Ph: 9052923609

Take notice that Petitioners/Plaintiffs have filed the above mentioned Interlocutory Application Vide I.A. No. 188 of 2021 in O.S No. 439 OF 2021, before the Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, At Kushaiguda, seeking to restrain the Respondent/Defendants therein from alienating the petition schedule property or any part thereof till the disposal of the main suit. That, the I.A. No. 188 of 2021 in O.S No. 439 OF 2021 is posted to 16.04.2025 for your appearance at 10.30 am before Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, At Kushaiguda, failing which the matter will be decided in your absence.

(BY THE ORDER OF THE COURT)
CHANDRASEN LAW OFFICES
KANCHAN KASHYAP,
Advocate
#3-6-305/8, 1ST Floor,
Avanthinagar,
Basheerbagh, Hyd-500029.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT KUSHAIGUDA
I.A. No. 189 OF 2021
IN
O.S. No. 439 OF 2021
Between:
Smt. M. Geetha Rani & Others ...Petitioner/Plaintiffs
And
Smt. N. Anupama & Others ...Respondent/Defendants

To
1.R7. M/s. Chirragoni Constructions Rep. by its partner Sri. Ch. Kishtaiah S/o. Late Mallaiah,Aged about 70 years, OCc : Businessm R/o. 33/3, Saraswathi Nagar Colony,Lothkunta, Secunderabad - 500015

2.R8. M/s. Sri Dharani Constructions, Rep. by its Managing Partner Sri. Maram Reddy Ravindra Reddy S/o. Sri. Thirupathaiah, Aged about 44 years, Occ : Pvt. Employee, R/o. H.No: 24-360/1/S3, Akash Residency, Sri Sai Nagar Colony, Lothkunta, Secunderabad - 500015, Ph: 9052923609

Take notice that Petitioners/Plaintiffs have filed the above mentioned Interlocutory Application Vide I.A. No. 189 of 2021 in O.S No. 439 OF 2021, before the Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, At Kushaiguda, seeking to restrain the Respondent/Defendants therein from alienating or creating any third party rights or mortgaging the semi constructed flats or any part thereof in and over the petition schedule property till the disposal of the main suit. That, the I.A. No. 189 of 2021 in O.S No. 439 OF 2021 is posted to 16.04.2025 for your appearance at 10.30 am before Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, At Kushaiguda, failing which the matter will be decided in your absence.

(BY THE ORDER OF THE COURT)
CHANDRASEN LAW OFFICES
KANCHAN KASHYAP,
Advocate
#3-6-305/8, 1ST Floor,
Avanthinagar,
Basheerbagh, Hyd-500029.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT KUSHAIGUDA
O.S.No. 439 OF 2021
Between:
Smt. M. Geetha Rani & Others ...Plaintiffs

And
Smt. N. Anupama & Others ...Defendants

To
1.D7. M/s. Chirragoni Constructions Rep. by its partner Sri. Ch. Kishtaiah S/o. Late Mallaiah, Aged about 70 years, OCc : BusinessmR/o. 33/3, Saraswathi Nagar Colony, Lothkunta, Secunderabad - 500015

2.D8. M/s. Sri Dharani Constructions, Rep. by its Managing Partner Sri. Maram Reddy Ravindra Reddy S/o. Sri. Thirupathaiah,Aged about 44 years, Occ : Pvt. Employee,R/o. H.No: 24-360/1/S3, Akash Residency, Sri Sai Nagar Colony, Lothkunta, Secunde rabad - 500015, Ph: 9052923609

Take notice that Plaintiffs have filed the above suit, O.S No. 439 OF 2021, seeking for Declaration, Recovery Of Possession And Mandatory Injunction, which is pending before the Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, At Kushaiguda and the same is posted to 16.04.2025 for your appearance at 10.30 am before Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, At Kushaiguda, failing which the matter will be decided in your absence.

(BY THE ORDER OF THE COURT)
CHANDRASEN LAW OFFICES
KANCHAN KASHYAP,
Advocate
#3-6-305/8, 1ST Floor,
Avanthinagar,
Basheerbagh, Hyd-500029.

# ప్రైవేట్ హంగామా..




- అడ్మిషన్లకై ముందే గాలం..
- విద్యా సంవత్సరం ముగియకముందే అడ్మిషన్ల కోసం ప్రచారాలు
- రకరకాల ఆఫర్లతో తల్లిదండ్రులను ఆకట్టుకునే యత్నం

**కోదాడ,(నినాదం):** ఈ ఏడాది విద్యా సంవత్సరం ముగియకముందే.. వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్ల కోసం ప్రైవేటు పాఠశాలలు ప్రచారాలకు తెర లేపాయి.. రకరకాల కరపత్రాలు.. ఫ్లెక్సీలతో హంగామా చేస్తున్నాయి.. ఇప్పటికీ ఉమ్మడి నల్గొండ జిల్లాలో దాదాపుగా 1258 కి పైగా ప్రైవేటు పాఠశాలలు ఉండగా.. వచ్చే విద్యా సంవత్సరం కోసం మరికొన్ని విద్యాసంస్థలు ఆను మతులు తెచ్చుకొని.. అనుమతి లేకుండా మరికొన్ని పాఠశాలలు విద్యార్థులు, తల్లితండ్రులను ఆకట్టుకోవడానికి అన్ని రకాల మార్గాలను వినియోగిస్తున్నారు. ఇప్పుడే అడ్మిషన్లు తీసుకుంటే డిస్కౌంట్లు అని మభ్యబెడుతున్నాయి. కొన్ని పాఠశాలలో నర్సరీ విద్యార్థులకు వసూలు చేసే ఫీజులు ఇంజనీరింగ్ విద్యార్థుల ఫీజులను దాటుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు. వీటిపై దృష్టి సారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**ఇప్పుడు అడ్మిషన్ తీసుకుంటే డిస్కౌంట్లు..**

'మేము ఇప్పుడు ఉన్న విద్యాసంస్థల కన్నా ఐదు, 10 రెట్లు ఎక్కువగా విద్యాబోధన చేస్తాం. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి ఉన్న విద్యా ర్థులకు ప్రత్యేక శిక్షణలను ఇస్తాం. ఐఐటీ, తదితర పోటీ పరీక్షలకు సంబంధించి ఇప్పటి నుంచి శిక్షణ ఇస్తాం... 'మీరు మీ పిల్లలను మా పాఠశాలల్లో చేర్పించండి. వారి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత మాది' అంటూ... రకరకాల ఆకర్షణీయమైన కరపత్రాలు వేయించి ప్రచారం చేస్తున్నారు.. దర్జాగా ఫ్లెక్సీలను వేసి ప్రచారాలు జోరుగా కొనసాగిస్తు న్నారు. ఇప్పటికే ఉన్న మరికొన్ని పాఠశాలలు.. మరింత మంది విద్యార్థులను చేర్చుకునేందుకు ఇప్పుడు అడ్మిషన్ తీసుకున్న వారికి పుస్తకాలు ఉచితంగా ఇస్తామంటూ కొందరు.. ట్యూషన్ ఫీజులో 30శాతం డిస్కౌంట్ ఇస్తామని మరికొందరు ప్రచారాలు సాగిస్తున్నారు. ప్రస్తుతం జిల్లా కేంద్రాలతో పాటు తాలూకా, కొన్ని మండల కేంద్రాల్లో ఈ వ్యవహారాలు సాగుతున్నాయి.

**ఉదయం ఐడి.. సాయంత్రం ప్రచారం...**

పాఠశాలల యాజమాన్యాలు ఉదయం విధులు నిర్వహించే ఉపాధ్యాయులు, సిబ్బందిచే సాయంత్రం కాగానే ప్రచారం కోసం తిప్పుతున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు పుట్టగొడుగుల్లా ప్రైవేటు పాఠశాలలు పుట్టుకొస్తుండడంతో ఇప్పటికే విద్యాసంస్థలను నడిపిస్తున్న యాజమాన్యాలు వచ్చే విద్యా సంవత్సరం తమకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకుగానూ ముందస్తు జాగ్రత్తలు పడుతున్నారు.

**వెలుస్తున్న కార్పొరేట్ పాఠశాలలు.. విద్యా వ్యాపారంగా మారిన 'కోదాడ'**

.జిల్లా వ్యాప్తంగా 250 ప్రైవేట్ పాఠశాలలు ఉంటే ఒక కోదాడ పట్టణంలో దాదాపుగా 58 పైగా ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. దీనిని బట్టి అర్థం చేసుకోవాలి వీధికొక పాఠశాల ఏర్పాటు అయిందని... వారు చేసే హంగామాలు అన్ని ఇన్ని కావు, రకరకాల ప్రచారాలతో తల్లిదండ్రులు, విద్యార్థులను తమ వైపు ఆకట్టుకోవడానికి ప్రచారాలు సాగిస్తున్నారు. వారు చేసే ప్రచారాలతో తల్లిదండ్రులు, విద్యార్థులు ఆ పాఠశాలల వైపు దృష్టి సారిస్తున్నారు.

**ఎత్తులకుపై ఎత్తులు...**

ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల మధ్య సహృద్భావ వాతావరణం ఉండాలి. ఒకరిని మించి మరొకరూ ప్రచారం చేసుకోవడం తప్పుకాదు. కానీ ఒక పాఠశాలలో ఉన్న లొసుగులను మరొక పాఠశాల యాజమాన్యాలు ఎత్తిచూపుతూ లబ్ధి పొందే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇప్పటికే ఉన్న పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీతం. ఎక్కువగా ఇస్తామని ఇతర రాయితీలు కల్పిస్తామని చెబుతూ తమ వైపు తిప్పుకుంటున్నారు. వారితోనే ప్రచారాలు చేసుకుంటున్నారు..

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థాన, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారి దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని 08 ఏప్రిల్, 2025న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1. లక్ష్మీ శ్రీనివాస్ డెవలపర్స్ ప్రతినిధిగా దాని భాగస్వామి ఎస్. శ్రీనివాస్ గౌడ్, నివాసం: ఇం.నెం. 1-12-115/26/బి, సోమయ్య టవర్స్, ఎఎస్ రావు నగర్, ఇసిఐఎల్, హైదరాబాద్-500062, ఫోన్: 040-48523459. 2. ఎస్. శ్రీనివాస్ గౌడ్, తండ్రి లక్ష్మీపతి గౌడ్, వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: కన్‌స్ట్రక్షన్ బిజినెస్, ఓ/ఒ. లక్ష్మీ శ్రీనివాస్ డెవలపర్స్, ఇసిఐఎల్, నివాసం: ఇం.నెం. 42-588/1, గ్రీన్ హిల్స్ కాలనీ, ఇసిఐఎల్, హైదరాబాద్-500062, ఫోన్: 9949994194. 3. ఎస్. లక్ష్మీ, భర్త శ్రీనివాస్ గౌడ్, వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: కన్‌స్ట్రక్షన్ బిజినెస్, ఓ/ఒ. లక్ష్మీ శ్రీనివాస్ డెవలపర్స్, ఇసిఐఎల్, నివాసం: ఇం.నెం. 42-588/1, గ్రీన్ హిల్స్ కాలనీ, ఇసిఐఎల్, హైదరాబాద్-500062, ఫోన్: 9059993562. 4. అదుల వెంకటేష్ గౌడ్, తండ్రి నర్సింహ గౌడ్, వయస్సు: 44 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 1-48, మెయిన్ రోడ్ యాపల్ల, మహబూబ్‌నగర్ జిల్లా-509401, ఫోన్: 9010903989. | రూ. 94,76,448/- (రూపాయలు తొంభై నాలుగు లక్షల డెబ్బై ఆరు వేల నాలుగు వందల నలభై ఎనిమిది మాత్రమే) |

స్థిరాస్తి యొక్క వివరణ: SECU5TF2103310010 - స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి యజమాని పేరు: ఎస్. శ్రీనివాస్ గౌడ్ తండ్రి లక్ష్మీపతి గౌడ్, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 24.04.2021, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 3703/2021, మల్కాజ్‌గిరి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. ఎస్ఆర్ఓ: మల్కాజ్‌గిరి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి మల్కాజ్‌గిరి సర్కిల్ క్రింద, మల్కాజ్‌గిరి మం॥, మౌలాలి గ్రా॥ వద్ద సర్వే నెం. 357/2 2వ భాగములో 275 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 229.9 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 37లో నిర్మించబడిన ఎంసిహెచ్ నెం. 42-588/1 (పిటిఐఎన్ నెం. 1171068946) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 36 (మదన్ మోహన్), తూర్పు: ప్లాట్ నెం. 42, పడమర: 25' వెడల్పు రోడ్డు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: మౌలాలి
తేది: 08.04.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ కార్యాలయం : 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మర్‌జోన్ ఐటి పార్క్, టవర్-బి, ,1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లె రోడ్, పోరూర్, చెన్నై-600116, టి.ఎన్.

స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన [(అనుబంధం-IV) (రూల్-8(1)]

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్), ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ ద్వారా పూర్తి యాజమాన్య క్రింద) వద్ద తగువిధముగా నమోదైనది (ఇక ముందు "SMHFC"గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు (పేర్లు క్రింద తెలుపబడినది) జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనము చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే "SMHFC" వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం | రుణగ్రహీత(లు) / హామీదారు(లు) పేరు రుణ ఖాతా నం. | సెక్యూర్డ్ ఆస్తుల (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | LAN :- 616339211583462<br>1. నందిపాటి వసుధ భర్త ఐచ్చు శ్రీనాథ్<br>2. ఐచ్చు శ్రీనాథ్ తండ్రి ఐచ్చు లక్ష్మణ<br>3. శ్రీ వింధు ప్రొప్రైటర్ | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బండ్లగూడ మండలం, బండ్లగూడ ఖల్సా గ్రామంలో గల సర్వే నెం.166 (ఇప్పుడు వార్డు నెం.18 మరియు బ్లాక్ నెం.13గా)లో 99 చ.గ.లు లేదా 82.77 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణం గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన మున్సిపల్ నెం.8-1-131 (పాత), 8-1-131/ఎఫ్ (కొత్త) ఇంటి యావత్తు. సరిహద్దులు : తూర్పు : రోడ్, దక్షిణం : రోడ్, పడమర : టి. సురేందర్ యాదవ్ పోర్షన్, ఉత్తరం : రోడ్. | 18.01.2025<br>రూ.49,89,048.43 (రూపాయలు నలభై తొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల నలభై ఎనిమిది మరియు పైసలు నలభై మూడు మాత్రమే) వడ్డీతో. | 08.04.2025 |
| 2 | LAN :- 605607510269408<br>1. కొండపల్లి వెంకటేశ్వర్లు (దరఖాస్తుదారు) తండ్రి కొండపల్లి గోపయ్య<br>2. కొండపల్లి నిర్మల (సహ-దరఖాస్తుదారు) భర్త కొండపల్లి వెంకటేశ్వర్లు<br>3. దివ్య కిరాణం (సహ- దరఖాస్తుదారు) ప్రొప్రైటర్ కొండపల్లి వెంకటేశ్వర్లు | వెంకటాపురం గ్రామం, ఇం.నెం.2-42లో 242 చ.గ.లు లేదా 202.33 చ.మీ.ల విస్తీర్ణం కలిగి ఎసిసి ప్లింత్ ఏరియా 108 చ.గ.లు మరియు ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 312 చ.అ.లు ఖాళీ స్థలంతో కవర్ చేసిన ఆర్‌సిసి రూఫ్ కట్టడం గల ఇంటి ఆస్తి యావత్తు. సరిహద్దులు : తూర్పు : కొండపల్లి శ్రీనివాస్ ఖాళీ స్థలం, దక్షిణం : కొండపల్లి భద్రమ్మ ఇల్లు, పడమర : నెక్కొండ నుండి కేసముద్రానికి పిడబ్ల్యుడి ఆర్ & బి రోడ్, ఉత్తరం : కొండపల్లి రవీందర్ ఇల్లు. | 18.01.2025<br>09.01.2025 నాటికి రూ.10,54,331.8 (రూపాయలు పది లక్షల యాభై నాలుగు వేల మూడు వందల ముప్పై ఒక్కటి మరియు పైసలు ఎనిమిది మాత్రమే) వడ్డీతో. | 09.04.2025 |

ప్రదేశం: హైదరాబాద్/ రంగారెడ్డి జిల్లా, తెలంగాణ
తేది : 08.04.2025/09.04.2025
సం/-
అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- 26న మెగా జాబ్ మేళా
- యువత సద్వినియం చేసుకోవాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**భూపాలపల్లి, ఏప్రిల్9 (నినాదం న్యూస్):** నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ద్యేయంగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, జాబ్ మేళా నిర్వహించే టాస్క్ కంపెనీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి ఈ నెల 26 న నిర్వహించే మెగా జాబ్ మేళా కార్యక్రమ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో టాస్క్ కంపెనీ నిర్వహిస్తున్న జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు పాల్గొంటు న్నట్లు తెలిపారు. 700 కంపెనీలు పాల్గొంటున్న ఈ జాబ్ మేళాలో 10 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ నెల 26వ తేదీన నిర్వహించే జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఈ జాబ్ మేళా కార్యక్రమంపై గ్రామ గ్రామాన విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈనెల 26వ తేదీన జిల్లా కేంద్రం లోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే జాబ్ మేళాకు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరవుతారని తెల్పారు. క్యూ ఆర్ కోడ్ లో దరఖాస్తు ఉంటుందని విద్యార్హతలు ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. క్యూ ఆర్ కోడ్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోని వారు 26వ తేదీన నిర్భహించే జాబ్ మేళా స్టాళ్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు. 10 వతరగతి నుండి డిగ్రీలు, పిజీలు ఇతర పై చదువులు చదువుకున్న నిరుద్యోగ యువత కు గొప్ప అవకాశమని అన్నారు. మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో అవగాహన కల్పించాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. మందులు, ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమపై గ్రామ స్థాయిలో అధికారులు నిరుద్యోగ యువతను గుర్తించి వారి పూర్తి బయో డేటా నివేదిక తయారు చేయాలని తెలిపారు. అట్టి జాభితా మేరకు అర్హతలు బట్టి వారికి అవకాశాలు కల్పనకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. జాబ్ మేళా రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ పై యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ జాబ్ మేళాలో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొనేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అదే రోజున నియమక ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ నిరుద్యోగ ఈ జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెడు వ్యసనాలకు బానిస కాకుండా యువత కు ఈ జాబ్ మేళా ద్వారా ఉపాధి లభిస్తుందని తెలిపారు. దూరం అని కాకుండా ఎక్కడ అవకాశం వస్తే ఆ జిల్లాకు వెళ్లాలని, నేను కలెక్టర్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ ఉద్యోగం చేస్తున్నామని అన్నారు. యువతి ,యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ శాఖ ద్వారా కూడా పెద్ద ఎత్తున జాబ్ మేళా పై ప్రచారం కల్పిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కేటీపీఎస్ సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

- ఎమ్మెల్యే గండ్రకు తెలంగాణ జేఏసీ ఉద్యోగుల వినతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న 57 సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగ జేఏసీ నాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల ,కార్మిక,పెన్షనర్ల జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 57 సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను టీజి- జేఏసీ చైర్మన్ బూరుగు రవి అధ్యక్షతన నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలోని 15 లక్షల ఉద్యోగుల సంబంధించి 257 ఉద్యోగ సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల ,కార్మికుల పెన్షనర్స్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న తీర్మాణాల నిర్ణయం మేరకు 33 జిల్లాలలో ప్రజాప్రతినిధులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన 57 పెండింగ్ లో ఉన్నసమస్యలను పరిష్కరించేలా వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వినతి పత్రంలో కోరారు. గతంలో జేఏసీ రాష్ట్రస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి మార్చి నెలాఖరు తర్వాత అన్ని ఆర్థికపరమైన ఆర్థికేతర అంశాలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన నేపథ్యంలో తక్షణమే సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. సమస్యలపై పోరాటమే నేపథ్యంగా ఏర్పాటైన జెఏసి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో సదస్సులను ఏర్పాటు చేయడం జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను చేపట్టడంతో పాటు రాష్ట్రస్థాయిలో ఉద్యోగులతో సదస్సును ఏర్పాటు చేసి చివరిగా రాష్ట్రస్థాయిలో మహాధర్నాకు కూడా కార్యాచరణ ప్రకటిస్తు ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి, మంత్రివర్గం దృష్టికి తీసుకెళ్లాలని రాష్ట్ర జేఏసీ పిలుపునిచ్చిన నేపథ్యంలో భూపాలపల్లి నూతన జేఏసీ చైర్మన్ గా ఎన్నికైన బూరుగు రవి ,సెక్రెటరీ జనరల్ శైలజ, అడిషనల్ సెక్రెటరీ జనరల్ రేగురి సుబాకర్ రెడ్డి , దశరథ్ నేతృత్వంలోని ఎమ్మెల్యేకు 57 సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జేఏసీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కూలర్ పేలి ఆస్తినష్టం

- మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది
- ఊపిరి పీల్చుకున్న కుటుంబ సభ్యులు



**కొడంగల్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్) :** షార్ట్ సర్క్యూట్ తో కూలర్ దగ్ధ మై అగ్ని ప్రమాదం సంభవించి ఆరు లక్షలు ఆస్తి నష్టం జరిగిన ప్రమాద ఘటన బొంరాస్ పేట్ మండలం లోని తుంకి మెట్ల గ్రామం లో చోటు చేసుకుంది.తుంకిమెట్ల గ్రామానికి చెందిన సఫీయా బేగం వేసవి తాపం తట్టు కోలేక బుధవారం మధ్యహ్నం తన ఇంట్లో ఉన్న కూలర్ పెట్టుకుంది.మధ్యాహ్నం 3 గంటలకు షార్ట్ సర్క్యూట్ తో కూలర్ లో మంటలు చెలరేగీ ఇల్లంతా వ్యాపించాయి.భయాందోళనలకు గురైన బాధిత కుటుంబ సభ్యులు భయపడి ఇంట్లో నుంచి బయటకు పరుగులు తీశారు.పరిస్థితి ని పసిగట్టిన ఇరుగు పొరుగు వారు ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చెసే ప్రయత్నం చేశారు.కొడంగల్ లోని అగ్ని మాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడం తో హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది అతి కష్టంతో మంటలను అదుపులోకి తెచ్చారు.జరిగిన అగ్ని ప్రమాదం లో కూలర్ ఉన్న గది పూర్తిగా తగులబడగా మరో రెండు గదులు పాక్షికంగా దెబ్బతిన్నాయి.మూడు లక్షల నగదు మూడు తులాల బంగారం తో పాటు విలువైన వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యాయనీ బాధితురాలు బోరున విలపించింది.దాదాపు ఆరు లక్షల వరకు ఆస్థి నష్టం సంభవించిందని పేదవారైన తమను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని బాదితులు విజ్ఞప్తి చేశారు.వేసవి కాలం కావడం తో తరుచు అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందనీ అందుకు అందరూ అప్రమత్తంగా ఉంటూ ఆస్తి ప్రాణ నష్టాలు జరుగ కుండా కాపాడుకోవాలని అగ్నిమాపక సిబ్బంది మండల ప్రజలకు సూచనలు

# మరో ఆడబిడ్డకు నగదు డిపాజిట్

- మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు
- మన ఊరు మహా లక్ష్మీ కార్యక్రమం నిజంగా అభినందనీయం
- అనంతగిరి తహసీ ల్దార్ హిమబిందు



**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్9 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో నూతన సంవత్సరం కానుకగా గ్రామంలో ఆడపిల్ల జన్మిస్తే మన ఊరు మహాలక్ష్మి కార్యక్రమం లో భాగంగా ఎంతోకొంత నగదును ఆడబిడ్డ తల్లిదండ్రుల తల్లి పేరుమీద పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ ఓపెన్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు... గ్రామస్తులు. దానిలో భాగంగా బుధవారం రెండో ఆడబిడ్డ గౌరారపు కోటేష్ ,సునీత దంపతుల కుమార్తె గౌరారపు లోక్ష్య కు సంబంధించిన 18,464 రూపాయలను పోస్ట్ ఆఫీస్ లో జమ చేశారు.పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్ ను అనంతగిరి ఎమ్మార్వో హిమబిందు పాప తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ... గొండ్రియల గ్రామంలో ఆడపిల్లగా పుట్టటం అదృష్టంగా భావించి, ఆడపిల్లకు మంచి భవిష్యత్తును అందజేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం నిజంగా అభినందనీయమన్నారు. పాపకు తల్లిదండ్రుల ఆశీర్వాదంతో పాటు గ్రామం మొత్తం ఆశీర్వదించడం చాలా గొప్ప పరిణామాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మన ఊరు మహాలక్ష్మి వాలంటీర్లు, గ్రామ పెద్దలు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా రాజీనామ చేయాలి

- హబ్సిగూడలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో
- యువజన కాంగ్రెస్ నాయకులు




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్9 (నినాదం న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ అధిష్టానం పిలుపుతో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపు మేరకు డివిజన్ ఇంచార్జి పసునూరి ప్రకాశ్ రెడ్డి, హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు హబ్సిగూడా డివిజన్ , కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో. ర్యాలీ జరిగింది. హబ్సిగూడా డివిజన్ గాంధీ గిరిజన బస్తి మరియు శోభన నగర్ లలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లోహబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సుధాకర్ రెడ్డి గారు, ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్, హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ధర్మేందర్ నాయక్ (ధర్మ) చింతల బాబు రావు, మురళీ కృష్ణ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, రాజన్న గారు,జవీద్ గారు, సాయి, షేక్ షబ్బీర్,బాబు, గంగాధర్, అఖిల్ సుమన్ నాయక్, లక్ష్మీనారాయణ, జయత, లలితా , కమలమ్మ,, సుగుణ లలిత తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీలు..పన్నుల్లో హేతుబద్దత ఉండాలి !

సంపాదకీయం

ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధానం కారణంగా కొంత వెసులబాటు కలుగుతోంది. అయితే ఇది మరింతగా ప్రజలరు ఆదుకునేలా ఉండాలి. వడ్డీరేట్లు ప్రజలకు, వ్యాపారులకు, ఉద్యోగులకు అనువుగా ఉండాలి. వారు భరించేవిగా ఉండాలి. పన్నులు కూడా హేతుబద్దంగా ఉండాలి. విపరీతంగా పన్నులు, వడ్డీలు వసూలు చేస్తే ప్రజలు భరించలేరని గుర్తించాలి. స్వయం ఉపాధి పొందే వారికి,చవువుకునే వారికి ఉపయుక్తంగా ఉండాలి. డబ్బు వినిమయం, వస్తు కొనుగోళ్లకు అవినాభావ సంబంధం ఉంది. డబ్బు మార్కెట్లో చలామణి అవుతూనే వస్తూత్పత్తి అన్నది ప్రజలకు చేరాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా పరపతి విధానం ఉండాలి. అది ఇల్లు కావు, ఇతర పదార్థాలు కావచ్చు. అలాగే పెట్రో ధరలు, గ్యాస్ ధరలు కూడా ప్రజల కొనుగోలు శక్తికి మించి ఉండరాదు. ఇవి వస్తువుల ధరలు కూడా నియంత్రిస్తుంటాయి. వీటి ధరల ఆధారంగానే మార్కెట్లో వస్తువుల ధరలు పెరుగుతాయి. ఇవి బ్యాలెన్స్ చేయడం అన్నది ప్రభుత్వం నడిపిస్తున్న వారికి అవసరం. అదేపనిగా ఉచిత పథకాల కారణంగా సమాజంలో పనిచేసే వారు తగ్గిపోతున్నారు. తినికూర్చునే వారు పెరుగు తున్నారు. దీంతో వస్తూత్పత్తి కూడా తగ్గుతుంది. ఇది కూడా గమననించాల్సి ఉంది.ఇకపోతే ధర పెరిగినంత మాత్రాన పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించ లేము. కనుక వాటికోసం మనం వెచ్చించే మొత్తం పెరిగింది. ఐతే కార్మికుల, ఉద్యోగుల వేతనాలు మొత్తం మాత్రం పెరగడంలేదు. దీంతో మనం ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించివేస్తున్నాం. ఇతర సరుకుల వినియోగం ఎప్పుడైతే తగ్గిందో, ఆ మేరకు ఆయా రంగాలలో మాంద్యం ఏర్పడుతుంది. దీనిని నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. కాని అలా జరగడం లేదు. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడల్లా వాటిమీద వసూలు చేసే పన్నుల మొత్తం కూడా పెరుగుతోంది. ప్రస్తుత సంక్షోభాన్ని నివారించాలంటే ప్రజల కొనుగోలుశక్తిని పెంచే మార్గాలు అన్వేషించాలి. ఉపాధికల్పన మార్గాలను అన్వేషించాలి. కనీసం పెట్రో ఉత్పత్తుల మీద పన్నులను పెంచడం తగ్గిస్తే ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. అప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకోగలరు. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్రో ధరల పెరుగుదల వలన అదనపు ఆదాయం సమకూరుతోంది. ఆవిధంగా వచ్చిన అదనపు ఆదాయాన్ని ఉపాధి కల్పన వంటి రంగాలకు ఖర్చు చేయడం బదులు, కార్పొరేట్లకు మరిన్ని రాయితీల్విడానికో, వారి బకాయిలను మాఫీ చేయడానికో వినియోగిస్తోంది. అలాగే మరిన్ని ఉచిత పథకాలకు వెచ్చిస్తున్నారు. వాస్తవానికి మన దేశంలో పెట్రోలు ధరలో 45.5 శాతం, డీజిల్ ధరలో 39.8 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులకే పోతుంది. పన్ను రూపంలో వసూలు చేసేదానిలో కేంద్రం రాష్ట్రాలతో భాగం పంచుకోవాలి. అందుచేత మోడీ ప్రభుత్వం నేరుగా పన్ను రూపంలో కాకుండా స్పెషల్ డ్యూటీ, రోడ్ సెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ వంటి పేర్లతో వసూలు చేస్తోంది. తరచూ ఆర్థిక మాంద్యం ఏర్పడడం వల్ల సరుకుల వినిమయం తగ్గిపోతుంది. అదే విధంగా ద్రవ్యోల్బణం పెరుగుతూ వుంటుంది. మన రూపాయి విలువ పడిపోయినా, సరుకుల ధరలు పెరిగినా అది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. వీటికి తోడు మన దేశ వార్షిక జిడిపి వృద్ధి రేటు ముందు అంచనా వేసినట్టుగా ఉండడం లేదని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ట్రంప్ విధానాలు, పాలస్తీనా,ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద ప్రభావం చూపనున్నాయని అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి ఆర్థి దుస్థితికి తాజా ఉదాహరణాలు. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. ఐతే మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెట్టివేస్తున్నారు. ఇకపోతే పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడం వలన దాని ప్రభావం రవాణా రంగం మీద పడుతుంది. దాని కారణంగా ఇతర సరుకుల ధరలు కూడా పెరుగుతాయి. ఇవన్నీ కలిసి ద్రవ్యోల్బణం పెరుగుతుంది. దీని పర్యవసానంగా శ్రామిక ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. దానివలన సరుకుల వినియోగం తగ్గిపోతుంది. మార్కెట్ లోని సరుకులు చెల్లుబాటు కావు. అందువలన ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. ఇకపోతే మనదగ్గర పంటలు బాగానే పండుతున్నాయి. మిర్చి, పప్పు ధాన్యాలు విపరీతంగా పండుతున్నాయి. వరి లెక్కకు మించి పండిస్తున్నారు. అయితే ఈ ధరలు ప్రజలకు చేరడం లేదు. తాజాగా ఆక్వా రైతులు ట్రంప్ దెబ్బకు విలవిల్లాడుతున్నారు.

# అసమాన ప్రతిభాశాలి యజ్ఞేశ్వర చింతామణి

**ఏప్రిల్ 10... సర్ వై.చింతామణి జయంతి**

చిర్రావూరి యజ్ఞేశ్వర చింతామణి. ఈ పేరు చాలా మందికి తెలియనిది. నేటి జర్నలిస్టులు గాని, రాజకీయ నాయకులు గానీ చింతామణి గురించి ఎక్కువగా విని ఉండక పోవచ్చు. ఆయన ఒక తెలుగువాడిగా పుట్టడం తెలుగు వారందరికీ గర్వ కారణం. చదువులో రాణించలేక పోయినా, ఆంగ్ల భాషలలో విశ్వవిద్యాలయ పట్టా లేకున్నా, పుట్టిన గడ్డను వదిలి, నిండా 18ఏళ్లు నిండకుండానే, ఒక ఆంగ్ల పత్రిక కు సంపాదకుడుగా కాగలిగి, దాదాపు మూడు దశాబ్దాల కాలం అదీ ఇంగ్లీషు వారి పరిపాలనా సమయంలో ముఖ్య సంపాదకత్వ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన అసమాన ప్రతిభాశాలి చింతామణి. చిర్రావూరు యజ్ఞేశ్వర చింతామణి 1880 - 1941) పోప్ ఆఫ్ ఇండియన్ జర్నలిజంగా పేరుపొందిన ప్రసిద్ధ పాత్రికేయులు, ఉదారవాద రాజకీయ నాయకులు. అలహాబాదు నుండి వెలువడిన లీడర్ అనే ఆంగ్ల పత్రికకు 1909 నుండి 1934 వరకు మూడు దశాబ్దాలపాటు సంపాదకత్వం వహించారు. ఈయన ఇండియన్ హెరాల్డ్, స్టాండర్డ్ పత్రికలను కూడా వ్యవస్థీకరించారు.1880 ఏప్రిల్ 10న తెలుగు నూతన సంవత్సరాది నాడు చింతామణి జన్మించారు. విజయనగరం ఆస్థానంలో రాజపురోహితులు. ఆయన తండ్రి చిర్రావూరు రామసోమయాజులు, వేదపండితుడు, విజయనగరం సంస్థానంలో మహారాజా విజయరామ గజపతిరాజుకు రాజగురువు. తాతలు, తండ్రుల లానే చింతామణి కూడా పురోహితులు అవుతారని అందరూ అనుకున్నారు. యజ్ఞేశ్వర చింతామణికి 10 యేటనే వివాహమైనది. చింతామణి అనారోగ్యం వల్ల,



మాతృవియోగం వల్ల ఎఫ్.ఏ పరీక్షలో ఉత్తీర్ణుడు కాలేక పోయారు. అయితే, యువరాజా సూచనతో, విజయనగరం మహారాజా కాలేజ్‌లో ఇంగ్లీషు చదువు కోసం వెళ్ళినా, చింతామణి విశాఖలో స్థానిక రాజకీయ వ్యక్తులతో తిరగటం ప్రారంభించారు. విశ్వవిద్యాలయాల నుండి పట్టాలు పొందలేక పోయాయినా, అసమానమైన ఆంగ్లభాషా పాండిత్యాన్ని సంపాదించారు. చదువుకొనే రోజుల్లోనే పత్రికలకు వ్యాసాలు రాశారు చింతామణి. స్వయంకృషితో పట్టు సాధించి, అనేక సభలలో ఉపన్యాసాలను ఇచ్చేవారు. పత్రికా రచనపై ఆయనకు ఆసక్తి మెండుగా ఉండేది. ప్రారంభ దశలో “తెలుగు హార్స్” అనే పత్రికకు సంపాదకుడిగా ఉన్నారు. ఈయన వ్రాసే వ్యాసాలు వైజాగ్ స్పెక్టేటర్ పత్రికలో అచ్చు అవటం ప్రారంభమైంది. ఆ తర్వాత కొంతకాలానికే 18 యేళ్ల వయసులోనే వైజాగ్ స్పెక్టేటర్ పత్రికకు సంపాదకత్వం వహించే అవకాశం లభించింది. అప్పట్లో 30 రూపాయలు జీతం ఇచ్చారు. ఆ తరువాత చింతామణి ఆ పత్రికను 300 రూపాయలకు కొని, తనతో పాటు వైజాగ్ స్పెక్టేటర్ పత్రికను విజయనగరానికి తీసుకొచ్చారు. తర్వాత ఆ వారపత్రికకు “ఇండియన్ హెరాల్డ్” అని నామకరణం చేశారు. ఆ తర్వాత ఈ విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకుంటూ చింతామణీ “నేను కేవలం సంపాదకుడినే కాదు, ఫోర్మెన్, ప్రూఫ్ రీడర్, విలేఖరి, ఉపసంపాదకుడు, యజమాని అన్నీ నేనే” అని వివరించారు. పత్రిక బాగా ప్రాచుర్యం పొందినా ఆర్థిక ఇబ్బందుల వల్ల రెండు సంవత్సరాలలో దాన్ని మూసివేయవలసి వచ్చింది. ఆ సమయంలోనే చింతామణి భార్య మృతి చెందగా, మద్రాసుకు మకాం మార్చి, కొంతకాలం యునైటెడ్ ఇండియా అనే వారపత్రికలోను, ఆ తర్వాత జి. సుబ్రమణ్యం అయ్యర్ సంపాదకత్వంలో వెలువడుతున్న “మద్రాస్ స్టాండర్డ్” దినపత్రికలో ఒక సంవత్సరం పాటు పనిచేశారు. 1903లో నాగేంద్రనాథ్ గుప్తా ప్రారంభించిన “ఇండియన్ పీపుల్” పత్రికకు సంపాదకత్వం వహించడానికి అలహాబాదు మకాం మార్చారు. 1909 అక్టోబరులో మదన్ మోహన్ మాలవ్యా, తేజ్ బహద్దర్ సప్రూ వంటి మితవాద కాంగ్రెస్ నాయకులు “లీడర్” అనే ఆంగ్ల దినపత్రికను ప్రారంభించారు. “ఇండియన్ పీపుల్” పత్రిక “లీడర్” పత్రికలో కలిసి పోయింది. చింతామణి లీడర్ పత్రిక సంపాదకత్వ బాధ్యతను స్వీకరించారు. చింతామణి నిష్పక్షపాతమైన విమర్శకుడిగా పేరు గడించారు. ఈ పత్రికలోని సంపాదకీయాలు ఇతడికి మంచి పేరు ప్రతిష్ఠలను తెచ్చిపెట్టగా, 1916 వరకు లీడర్ పత్రికా సంపాదకుడిగా ఉన్నారు. 1927నుండి మళ్లీ లీడర్ పత్రికకు సంపాదకునిగా వ్యవహరించారు. పత్రికా రంగంతో పాటు రాజకీయాలపై కూడా ఆసక్తి ఉంది. 20 సంవత్సరాలు కూడా నిండని వయసులో 1900 సంవత్సరం చివరలో లాహోరులో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు హాజరయ్యేందుకు ప్రయాణ ఖర్చులకు డబ్బు లేకపోతే అప్పు చేసి వెళ్లారు. ఆ సమావేశాలలో అనేక విషయాలపై ఆయన చేసిన గంభీరమైన ఉపన్యాసాలు. సురేంద్రనాథ్ బెనర్జీ, భూపేంద్రనాథ్ బోస్ వంటి కాంగ్రెస్ నాయకుల ప్రశంసా పాత్రాలు అయినాయి. “హిందూ” పత్రిక ఆ ఉపన్యాసాలను ప్రశంసించింది. 1916లో తిరిగి 1927లోనూ ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనమండలి సభ్యులుగా ఎన్నికైనారు.1921-23 మధ్య అప్పటి యునైటెడ్ ప్రావిన్సెస్ (నేటి ఉత్తర ప్రదేశ్) కు విద్య, పరిశ్రమల శాఖల మంత్రిగా పనిచేశారు. 1930-31లో లండన్‌లో జరిగిన మొదటి రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రతినిధిగా హాజరైనారు.కాంగ్రెస్ వాదిగా రాజకీయాలలో పాల్గొని, గాంధీ సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన ఉద్యమాలతో విభేదించి, మితవాదిగా పంథా మార్చు కున్నారు. అయినా గాంధీ, నెహ్రూతో సహా నాటి నేతలంతా చింతామణిని అభిమానించేవారు.బ్రిటీషు ప్రభుత్వం ఆయనకు 1939లో సర్ బిరుదునిచ్చి సత్కరించింది. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటు (ఎల్.ఎల్.డి)ప్రదానం చేసింది. అలహాబాద్ విశ్వవిద్యాలయం డి.లిట్. గౌరవ పట్టాను ఇచ్చింది.తెలుగు తేజాన్ని, రాజకీయ పరిజ్ఞానాన్ని భారతదేశ మంతటా చాటిన చింతామణి 1941, జూలై 1 న తన 62వ యేట మరణించారు.

# సహజ సురక్షిత వైద్యం హోమియో

**ఏప్రిల్ 10... ప్రపంచ హోమియోపతి దినోత్సవం**


హోమియోపతి వ్యవస్థాపకుడు డాక్టర్ హనీమాన్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆయన జన్మించిన ఏప్రిల్ 10 న ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని జరుపు కుంటారు. హోమియోపతి గురించి అవగాహన పెంచడానికి, హోమియోపతికి ప్రాప్యతను మెరుగు పరచడానికి దీనిని జరుపుకుంటారు. డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హనీమాన్ ఏప్రిల్ 10, 1755వ సంవత్సరంలో ఫ్రాన్స్‌లోని పారిస్‌లో జన్మించాడు. ఆయన హోమియోపతి, మానవ ఫార్మకాలజీ పితామహుడు, నానోమెడిసిన్ సృష్టికర్త. గొప్ప శాస్త్రవేత్త. ఈ సంవత్సరం 2021 హనీమాన్ 266 వ పుట్టినరోజు అవుతుంది. ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని డాక్టర్ హనీమాన్ పుట్టిన జ్ఞాపకార్థం




జరుపు కుంటారు. హోమియోపతిని మరింత అభివృద్ధి చేయడానికి సవాళ్లు, భవిష్యత్తు వ్యూహాలను అర్థం చేసుకోవడానికి జరుపు కుంటారు. నేడు ప్రపంచం లోని వందకు పైగా దేశాలలో హోమియోపతి వైద్య పద్ధతిని అనుసరిస్తున్నారు. హోమియోపతి రంగంలో ప్రపంచం లోనే అగ్రస్థానంలో ఉన్న దేశం భారత దేశం.మలేరియా వ్యాధి నివారణకు సింకోన బెరడుతో చేసిన మందు వాడుతారని తెలుసుకున్న హనీమన్ ఆ బెరడు మలేరియాను ఏ విధంగా నివారిస్తుందో తెల్సుకోవాలను కున్నాడు. అందుకోసం సింకోనా బెరడుతో కషాయం తయారు చేసుకొని తనమీద తన స్నేహితులమీద ప్రయోగాలు జరిపి, ఏ ఔషదమైతే ఆరోగ్యవంతునిలో ఒక వ్యాధి లక్షణాలను కలుగజేస్తుందో ఆ లక్షణాలున్న వ్యాధికి ఆ ఔషదం ఇచ్చినప్పుడు వ్యాధి నయమవుతుందని తెలుసు కున్నాడు. తన ప్రయోగ ఫలితాలను గురించి 1976లో లాన్సెట్ జర్నల్‌లో ప్రచురించడంతో పాటు, ఈ నూతన వైద్య విధానికి హోమియోపతి గా నామకరణం చేశాడు.హోమియోపతి అనేది గ్రీకు పదాల హోమియో నుండి ఉద్భవించింది. హోమియో అంటే సారూప్యత మరియు పాథోస్, అంటే బాధ లేదా వ్యాధి. ఒక పదార్థం ఏ బాధని కలిగిస్తుందో ఆ బాధని నివారించటానికి అదే పదార్థాన్ని మందుగా వాడాలి అన్నది హోమియోపతి మూల సూత్రం. సారూప్య లక్షణ వైద్యం. హోమియోపతి నేడు పాటిస్తున్న అత్యంత ఆధునిక వైద్య విధానం, మరియు ఇది వ్యాధి యొక్క మూల కారణాన్ని పరిష్కరించడం ద్వారా రోగులకు లోపలి నుండి చికిత్స చేయగలదు. హోమియో పతి మందులు బాహ్య లక్షణాలను అదుపులో పెట్టటానికి ప్రయత్నించవు.

# దేశీయంగా సంస్కరణలకు ఇదే సమయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్9(నినాదం న్యూస్):** ప్రస్తుతం అమెరికా-చైనా మధ్య తీవ్రస్థాయిలో జరుగుతున్న వాణిజ్యయుద్ధం భారత్‌కు మంచి అవకాశాలు సృష్టిస్తుందని ప్రముఖ ఆర్థికవేత్త, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు తలపడినప్పుడు వాణిజ్యంలో కొంత అస్థిరత ఉంటుందని చెప్పారు. ఈ సమయంలో భారత్ సరైన నిర్ణయాలు తీసుకొంటే లబ్ధి పొందుతుందన్నారు. అయితే ట్రంప్ నిర్ణయాలతో అమెరికా సెల్ఫ్‌గోల్ చేసుకొందని రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. భారత్ చురుగ్గా వ్యవహరించి పెట్టుబడులు పెరిగేలా.. ఎగుమతులకు ప్రోత్సాహం లభించేలా అమెరికాతో వాణిజ్య చర్చలు జరపాలని అన్నారు. భారత్ ఇప్పుడు ఒక్క అమెరికాపైనే కాకుండా .. టారిఫ్‌ల విధానాన్నే పూర్తిగా సరళీకరించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. భారత్ ఇప్పుడు ఆర్థిక రక్షణాత్మక వైఖరి నుంచి దూరంగా జరిగి.. వాణిజ్య, పెట్టుబడుల వాతావరణాన్ని సంస్కరించాల్సిన అవసరం ఉందని రాజన్ అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితులను అవకాశాలుగా భావించి భారత్ నిర్ణయం



తీసుకోవాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించేలా దేశీయంగా సంస్కరణలను చేపట్టాలని చెప్పారు. తూర్పు, ఉత్తర దేశాలతోపాటు- ఆర్సీఈపీ, ఆసియాన్ వంటి గ్రూపులు, చైనా, జపాన్ వంటి దేశాలతో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోవాలన్నారు. బీజింగ్‌తో న్యూఢిల్లీ వాణిజ్య లోటు- ఉన్నా.. బ్యాలెన్స్‌గా వ్యవహరించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ట్రంప్ నిర్ణయాలు స్వల్పకాలానికి అమెరికాకు సెల్ఫ్‌గోల్‌లా పనిచేస్తాయని రాజన్ హెచ్చరించారు. ఆ దేశంలో నిరుద్యోగిత, ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టి.. ఫెడ్ వడ్డీరేట్లు- తగ్గించేందుకు సౌకర్యవంతంగా ఉన్న సమయంలో.. సొంత ఆర్థికవ్యవస్థనే ఆయన పట్టాలు తప్పిస్తున్నారన్నారు. అమెరికాకు ఎగుమతులు చేయడంపై ఆధారపడిన వియత్నాం వంటి దేశాలు ఈ నిర్ణయాలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయని చెప్పారు. వీటితో పోలిస్తే భారత్‌పై టారిఫ్‌ల ప్రభావం పరిమితిగా ఉంటుందని చెప్పారు. మన జీడీపీతో పోలిస్తే ఎగుమతులు తక్కువగా ఉండటమే ఇందుకు కారణమని రాజన్ అభిప్రాయపడ్డారు. మన వృద్ధిరేటు పైనా పెద్దగా ప్రతికూల ప్రభావం ఉండదన్నారు. ట్రంప్ టారిఫ్‌ల దెబ్బను తప్పించుకోవడానికి చైనా నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకొన్న కంపెనీలకు భారత్ ఓ ఆకర్షణీయమైన ప్రదేశమని రాజన్ వెల్లడించారు. మనం సరైన నిర్ణయాలు తీసుకొంటే.. అమెరికా తక్కువ టారిఫ్‌లు విధించిన దేశాల్లో భారత్ ఉండటం, దేశీయంగా ఉన్న బలమైన మార్కెట్ వంటి భారీగా పెట్టు-బడులను తీసుకొచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించే నిర్ణయాలు తీసుకోవడంతోపాటు-.. పన్ను చట్టాలను మరింత సరళీకరించాలి.భారత్‌కు సేవారంగ ఎగుమతులకు మాత్రం టారిఫ్‌ల సెగ తాకలేదని చెప్పాలని రాజన్ వివరించారు. ఇటీ-వల కాలంలో దేశంలో సేవారంగ ఎగుమతులు తయారీ రంగాన్ని దాటేశాయన్నారు. ఇక అమెరికా టారిఫ్‌లు భారత్‌లో ద్రవ్యోల్బణ నియంత్రణకు కూడా ఉపయోగపడే అవకాశాలున్నాయని చెప్పారు. భారత ఎగుమతులు తూర్పు ఆసియా వంటి మార్కెట్ల వైపు చూస్తాయని.. అదే సమయంలో దేశీయ మార్కెట్లు- కూడా వాటిని ఆకర్షిస్తాయని చెప్పారు. ఇక చైనా ఉత్పత్తులకు అమెరికాలో ప్రవేశం కష్టం కావడంతో.. భారత్ వైపు మళ్లే అవకాశం ఉన్నట్లు- వెల్లడించారు. ఇక టారిఫ్‌లు ఇలానే కొనసాగితే మాత్రం ప్రపంచంలో ఆర్థిక మాంద్యం ఏర్పడే ప్రమాదం ఉందని రాజన్ అంచనా వేశారు.

## ట్రంప్ నిర్ణయాలతో మార్కెట్లపై ప్రభావం

- టంప్ సుంకాలపై చైనా ఎదురుదాడి
- ప్రతీకార సుంకాలతో బదులు తీర్చుకున్న డ్రాగన్

**న్యూఢిల్లీ,ఏప్రిల్9(నినాదం న్యూస్):**
అగ్రరాజ్యం అమెరికా, డ్రాగన్ దేశం చైనా మధ్య టారిఫ్ వార్ మరింత ముదిరింది. ఈ వ్యవహారం ఆసియా మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో మార్కెట్లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ట్రంప్ సుంకాల నిర్ణయంతో లక్షల కోట్లు మదుపురుల పెట్టబడి ఆవిరవుతోంది. దేశంలో వ్యతిరేకత వస్తున్నా..అనేక దేశాలు హెచ్చరిస్తున్నా ట్రంప్ మూర్ఖంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ట్రంప్ బెరింపులను చైనా కూడా పట్టించుకోవడం లేదు. అమెరికా ఇటీవల ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సుంకాలపై చైనా గట్టిగానే బదులిచ్చింది. డ్రాగన్ దేశం సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించింది. అయితే, సుంకాలను వెనక్కి తీసుకోవాలని.. లేకపోతే మరింత సుంకాలను ప్రకటించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. చైనా వెనక్కి తగ్గకపోవడంతో ట్రంప్ అన్నంత పని చేశారు. చైనా వస్తువులపై భారీగా సుంకాలను ప్రకటించారు. తాజా సుంకాలతో 104శాతానికి సుంకాలు చేరాయి. కొత్తగా ప్రకటించిన సుంకాలు వెంటనే అమలులోకి వస్తాయని వైట్‌హౌస్ వెల్లడించింది. ఏప్రిల్ 2న అమెరికా చైనాపై 34శాతం సుంకాలను విధించింది. దీనికి స్పందనగా డ్రాగన్ దేశం సైతం అగ్రరాజ్యంపై 34శాతం సుంకాలు విధించింది. చైనా కొత్తగా ప్రకటించిన 34శాతం సుంకాలను ఉపసంహరించుకోకపోతే 50శాతం అదనంగా సుంకాలను ప్రకటిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఏప్రిల్ 9 నుంచి అమలులోకి వస్తాయని.. దాంతో పాటు చైనాతో అన్ని చర్చలు సైతం రద్దు చేస్తామని స్పష్టంచేశారు. దీనికి అమెరికా ప్రతీకార సుంకాలు ఏకపక్షమని.. రెచ్చగొట్టడమేనంటూ చైనా స్పందించింది. తాము సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించామని.. భవిష్యత్‌లోనూ మరిన్ని సుంకాలు పెంచుతామని ఘాటు-గా బదులిచ్చింది. సార్వభౌమాధికారం, భద్రతా, అభివృద్ధి తదితర ప్రయోజనాలు కాపాడు కునేందుకు ప్రతీకార చర్యలు తీసుకుంటామని చైనా వాణిజ్యమంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 2న ట్రంప్ భారత్‌పై 26శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.వియత్నాంపై 46 శాతం, చైనాపై 34 శాతం, తైవాన్‌పై 32 శాతం, దక్షిణ కొరియాపై 25 శాతం, జపాన్‌పై 24 శాతం, యూరోపియన్ యూనియన్‌పై 20 శాతం సుంకాన్ని ప్రకటించారు. ఆయా దేశాలు అమెరికాపై చాలా ఎక్కువ సుంకాలను విధిస్తున్నాయని, వాటిపై ప్రతీకార సుంకాలను విధిస్తున్నామని ట్రంప్ వ్యాఖ్యానించారు. యూఎస్-చైనా టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశం ఉన్నది. అమెరికా విధించిన కొత్తగా ప్రకటించిన సుంకాలపై చైనా సైతం ఎంత మేర సుంకాలు విధిస్తుందో చూడాల్సిందే. టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ టారిఫ్ వార్ కారణంగా ఇతర దేశాలపై సైతం భారీ ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలిన విషయం తెలిసిందే. తాజాగా సుంకాల ప్రకటనతో మార్కెట్లు ఎలా గట్టెక్కుతాయో వేచి చూడాల్సిందే.

## దేశీయంగా ఆక్వా మార్కెట్ పెంచాలి

**ఏలూరు, ఏప్రిల్9(నినాదం న్యూస్):**
మన దేశ ఆక్వా ఎగుమతులపై అమెరికా 26 శాతం సుంకం విధించడంతో రొయ్యల సాగు రైతులు బేజారవుతున్న వేళ,చంద్రబాబు ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రొయ్యలను దేశంలోని మార్కెట్లకు ఎగుమతి చేసి, నష్టాలను పూడ్చుకునేలా ఆక్వా రైతులకు తోడ్పాటు ఇవ్వాలి. దీంతో మాంసం ప్రియులకు రొయ్యలు అందుబాటులోకి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ సంక్షోభాన్ని వ్యాపార అవసరంగా మార్చుకోగలిగితే మంచిది. ట్రంప్ టారిఫ్‌లతో మన ఆక్వా రంగం కుదేలవుతున్న వేళ దేశీయంగా మార్కెట్‌ను పెంచితే మంచిది. దేశంలో 60శాతం మంది మాంసం ప్రియులకు రొయ్యలు దక్కడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం భరోసా ధర కల్పించి రైతులకు ఊరట కల్పించేలా చర్యలు తీసుకోవాలి.సవాలక్ష సమస్యతో సతమతమవుతున్న ఆక్వా రైతులకు అమెరికా విధించిన 26 శాతం సుంకం కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఇప్పటికే ఆక్వా రైతులు సమావేశాలు ఏర్పాటు- చేసుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటి, రెండు రోజుల్లో స్పందించి తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే మూకుమ్మడిగా క్రాప్‌హాలిడే ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నారు. అయితేఇం÷-దుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. వంద కౌంట్‌ను రూ.220కు కొనుగోలు చేయాలని ఎగుమతి వ్యాపారులకు చంద్రబాబు సూచించారు. అయితే, ఈ ధర తమకు గిట్టుబాటు- కాదని రైతులు అంటున్నారు. మిర్చి రైతుల పరిస్థితి మాదిరిగానే తమ పరిస్థితీ మారనుందని, భవిష్యత్తులో ఈ ధర పెరగకపోగా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణ ప్రతికూల పరిస్థితులు, విద్యుత్ కోతలను అధిగమించి రైతులు ఈ ఏడాది రొయ్యలను సాగు చేశారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో రొయ్యలకు మంచి ధర లభించింది.

# కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ

**ముంబై,ఏప్రిల్9(నినాదం న్యూస్):** విశ్లేషకుల అంచనా లను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజరు మల్హోత్రా బుధవారం వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొ చ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు- తగ్గించిన సంగతి తెలిసిందే. ద్రవ్య పరపతి విధాన సవిరీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజరు మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు- తగ్గించినట్లు- ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు- తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటను 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు- ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు. తగ్గింపు నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆవెరీదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మరాలని కమిటీ




నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించ నున్నాయి. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించొచ్చని కూడా గవర్నర్ అభిప్రాయపడ్డారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. తయారీ రంగం పునరుద్ధరిస్తున్న సంకేతాలు కన్పిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు- 6.5శాతంగా నవెరీదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నవెరీదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.6శాతం, 6.3శాతం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4శాతానికి దిగి రావొచ్చని అంచనా. త్రైమాసికాల వారీగా 3.6శాతం, 3.9శాతం, 3.8శాతం, 4.4శాతం నవెరీదయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ 4వ తేదీ నాటికి విదేశీ నిల్వలు 676 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వీటితో రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఇకపోతే బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి నిబంధనలు కఠినతరం కానున్నాయి. దీనికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని రిజర్వ్ బ్యాంక ఆఫ్ ఇండియా ప్రకటించింది. దీంతో ముత్తూట్ ఫైనాన్స్, ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ వంటి రుణ జారీ సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి. బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం ఇటీవల విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అడ్డుకొనేందుకు ఆర్‌బీఐ చర్యలకు సిద్ధమవుతోందని కొన్నిరోజుల క్రితమే వార్తలు వచ్చాయి. దీనిపై ఆర్‌బీఐ తాజాగా స్పందించింది. వివిధ రకాల నియంత్రణ సంస్థలు అనుసరిస్తున్న మార్గదర్శకాలను సమన్వయం చేయడంతో పాటు, సాధ్యమైనంత వరకు రిస్క్ తగ్గించేందుకు త్వరలో సమగ్ర నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొంది. ఎంపీసీ సమావేశ వివరాల వెల్లడి సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజరు మల్హోత్రా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్‌బీఐ ప్రకటనతో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు ఇంట్రాడేలో 10 శాతం మేర పతనం అయ్యాయి. బీఎస్‌ఈలో ఆ కంపెనీ షేర్లు రూ.2063కు చేరాయి. ఐఐఎఫ్‌ఎల్ షేర్లు సైతం 8 శాతం మేర క్షీణించాయి. మణప్పురం షేర్లు 3 శాతం, చోళమండలం షేర్లు 4.7 శాతం మేర పడ్డాయి. ముత్తూట్ ఫైనాన్స్ జారీ చేసే రుణాల్లో 98 శాతం వరకు బంగారం తాకట్టుగా పెట్టుకుని ఇచ్చేవే అధికం కావడంతో ఆ కంపెనీ షేర్లు ఎక్కువగా ప్రభావితం అయ్యాయి. మణప్పురం 50 శాతం, ఐఐఎఫ్‌ఎల్ 21 శాతం చొప్పున మొత్తం రుణాల్లో వాటాను కలిగిఉన్నాయి. రుణాల జారీ విషయంలో ఆర్థిక సంస్థలేవీ ఒకేతరహా విధానాలు పాటించడం లేదని ఆర్‌బీఐ గుర్తించింది. బంగారం తాకట్టు రుణాల జారీ నుంచి ఆ నగదు వినియోగం, వేలం వరకు ఇలా ప్రతి దానికీ విధివిధానాలను ఖరారు చేసే అవకాశం ఉంది.

# కొబ్బరి రైతులకు ప్రభుత్వం శుభవార్త

- 1330 రైతులకు 2.3 కోట్ల రూపాయలు జమ

**అమరావతి, ఏప్రిల్9(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొబ్బరి రైతులకు శుభవార్త చెప్పింది. వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేసినట్లు తెలిపింది. కొబ్బరి రైతుల కోసం ఏర్పాటు చేసిన పథకం కింద వారికి సాయం అందించింది. ప్రస్తుతం ఏపీలోని కోనసీమ ప్రాంతంలో కొబ్బరి తోటల పునరుద్ధరణ పథకం అమలులో ఉంది. ఈ పథకం కేవలం కొబ్బరి రైతుల కోసం మాత్రమే ఏర్పాటు చేయబడింది. నష్టపోయిన కొబ్బరి రైతులకు ప్రభుత్వం ఈ పథకం కింద సాయం అందిస్తుంది. చనిపోయిన కొబ్బరి రేట్లు-, కాయలు కాయని చెట్లకు ప్రభుత్వం డబ్బుల ఇస్తుంది. గతేడాది మే, జూన్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన, కాయలు కాయని చెట్లను ఉద్యానవన శాఖ గుర్తించింది. రైతుల పేర్లు నమోదు చేసుకుంది. నష్టపోయిన ఆ రైతులకు ఆర్థిక సాయం కింద కొంత డబ్బు వారి అకౌంట్లలో పడింది. ప్రభుత్వం ఒక్కో చెట్టుకు 1000 రూపాయలు సాయం చేసింది. కోనసీమలో 850 హెక్టార్లలో 23 వేలకు పైగా కొబ్బరి చెట్లకు ప్రభుత్వం డబ్బులు విడుదల చేసింది. 1330 రైతులకు ఏకంగా 2.3 కోట్ల రూపాయలు వారి అకౌంట్లో జమ అయ్యాయి. కోనసీమ రైతులు తప్పని సరిగా కొబ్బరి చెట్ల పునరుద్ధరణ స్కీమును వినియోగించుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారు. హెక్టారుకు 32 చెట్లకు పరిహారం అందిస్తామని అన్నారు. ఇక, ఈ పథకం ప్రతి ఐదేళ్లకు ఒకసారి మాత్రమే అమలు చేస్తారు. ఒకసారి ఈ పథకం కింద లబ్ధి పొందితే.. తర్వాత సంవత్సరం ఈ పథకం వారికి వర్తించదు. సాధారణంగా కొబ్బరి చెట్లు ప్రదేశం అనుకూలతను బట్టి 60 నుంచి 100 సంవత్సరాల వరకు బతుకు తాయి. చెట్ల రకం బట్టి 3 నుంచి 5 సంవత్సరాల్లో కాయలు కాయటం మొదలవుతుంది. ఒక చెట్టు- సంవత్సరానికి 75 కాయల్ని కాస్తుంది. కొన్ని చెట్లు వంద అడుగులు పైనే పెరుగుతాయి.

# సముద్ర అలలకు దెబ్బతిన్న బోటు

**శ్రీకాకుళం, ఏప్రిల్9(నినాదం న్యూస్):** గత మూడు రోజులు నుండి బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీణ ప్రభావం వలన సముద్రంలో అలలు తాకిడికి శ్రీకాకుళం జిల్లా లక్కివలస పంచాయతీ గెద్దలపాడు గ్రామానికి చెందిన శ్రీరంగం వీరాస్వామికి చెందిన ఇంజిన్ బోటు పూర్తిగా ధ్వంసమైంది. విషయం తెలుసు కున్న మత్స్యక అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరి స్తున్నారు. అల్పపీడనం ప్రభావం వలన బోటు-ను లంగరు వేశారు. అలలు తాకి డి ఎక్కువ అయి బోటు పూర్తిగా ధ్వంసం అయ్యిందని మత్స్యకారులు తెలిపారు.

# పోర్ట్ హాస్పిటల్ ప్రైవేటీకరణ ఆపాలి

- డాక్ ఎంప్లాయిస్ యూనియన్ ధర్నా




**విశాఖపట్టణం, ఏప్రిల్9(నినాదం న్యూస్):** విశాఖపట్నం పోర్టు హాస్పటల్ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం యునైటెడ్ ఫోర్ట్ అండ్ డాక్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పోర్టు చైర్మన్ ఆఫీస్ వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు ప్రైవేటీకరణ ఆపాలని, రీటెండర్ తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోర్టు యాజమాన్యం సొంత నిధులతోనే హాస్పటల్ ను అభివృద్ధి చేయాలన్నారు. మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. అవసరమైన నిపుణులైన డాక్టర్లు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, అధునాతన వైద్య పరికరాలను సమకూర్చాలని డిమాండ్ చేశారు. పోర్టు స్టేడియంలో విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ లో బాలుడు చనిపోయిన సంఘటన, యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడమేనని ఆరోపించారు. కనీస భద్రతా ప్రమాణాలు పాటించలేదన్నారు. ప్రభుత్వ ఆస్తులపై అజమాయిషీని ప్రైవేట్ వారికి అప్పగిస్తే, ఇదేవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారని ఆయన గుర్తు చేశారు.కనుక పోర్ట్ ఆస్తులను ప్రైవేటు- వారికి ఇవ్వరాదన్నారు. రీటెండర్ పక్రియ వెనక్కి తీసుకోని ఎడల ఈనెల 21న మరోసారి పోర్ట్ ఎటిబి వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. సత్యనారాయణ, కార్యదర్శి బి.జగన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి. రామలింగేశ్వరరావు, విడి ఎల్ బి అండ్ డాక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జె.సత్యనారాయణ బి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు


- హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- 70వేల లడ్డూలను సిద్దం చేసిన టిటిడి



**తిరుమల, ఏప్రిల్9(నినాదం న్యూస్):** కడప జిల్లా ఒంటిమిట్టలో శ్రీకోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 11న సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణాన్ని నిర్వహించనున్నారు. సిఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. టిటిడి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. రామచంద్రుడి కల్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. భక్తుల కోసం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-2లో బుధవారం శ్రీవారి సేవకుల సాయంతో తిరుమల లడ్డూలను ప్యాకింగ్ చేయించింది. డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఏఈవో బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది శ్రీవారి సేవకులు 70 వేల లడ్డూలను ప్యాకింగ్ చేశారు. వీటిని ఒంటిమిట్ట తరలిస్తున్నారు. ఇకపోతే ఒంటిమిట్టలో కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా మంచినీరు తదితర ఏర్పాట్లు చేశారు.

# ధైర్యంగా ఉండు... లిటిల్ వారియర్

- జూనియర్ ఎన్టీఆర్ పోస్ట్



**అమరావతి, ఏప్రిల్9(నినాదం న్యూస్):** పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ సింగపూర్‌లోని స్కూల్లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో గాయపడి కోలుకుంటున్నాడు. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే ఈ ఘటనపై ఇప్పటికే పలువురు రాజకీయ నేతలతో పాటు- పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతున్నారు. జూనియర్ ఎన్టీఆర్ ఈ ఘటనపై స్పందిస్తూ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ కుమారుడు గాయపడిన విషయం తెలిసి తాను ఎంతో బాధపడినట్లు తెలిపారు. చిన్నారి మార్క్ శంకర్ త్వరగా ఆరోగ్యం పొందాలని ఎక్స్ వేదిక ద్వారా తారక్ కోరుకున్నారు. 'ధైర్యంగా ఉండు లిటిల్ వారియర్' అంటూ ఒక పోస్ట్‌ను షేర్ చేశారు.

# ఆదాయ మార్గాలపై దృష్టి సారించండి

- పన్నుల వసూళ్లు పెరిగేలా చూండండి
- ఏఐ సాయంతో ఎగవేతదాదరులను గుర్తించండి
- అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి, ఏప్రిల్9(నినాదం న్యూస్):** రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయ మార్గాలు పెంచుకోవలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువుగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ పక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని ఆదేశించారు.. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా పక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. -టె-క్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని.. వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీ-డీ.. ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింతం వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు సీఎం చంద్రబాబు.. రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి కనిపించింది అన్నారు సీఎం.. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైందని.. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదన్నారు.. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైందన్నారు. కొత్త పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది.. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 2023-24 కంటే 2024-25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు-వసూలయ్యాయని అధికారులు తెలిపారు..

# జగన్ రాప్తాడు పర్యటన అంతా డ్రామా..

- వచ్చిన హెలికాప్టర్ ఎలా వెళ్లగలిగింది
- జగన్ తీరు మార్చుకోకపోతే ప్రజలే బుద్ది చెబుతారు
- మండిపడ్డ హోంమంత్రి వంగలపూడి అనిత



**విశాఖపట్టణం, ఏప్రిల్9 (నినాదం న్యూస్):** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. రాప్తాడు పర్యటన మరోసారి అధికార, ప్రతిపక్షం మధ్య మాటల యుద్దానికి తెరలేపింది.. అయితే మంగళవారం జగన్ టూర్ డ్రామాను తలపించింది.. ఏదో రకంగా శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని అంటూ ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు.. విశాఖలో మీడియాతో మాట్లాడిన ఆమె.. వైసీపీ హయాంలో ఐపీసీ సెక్షన్ ప్రకారం కాకుండా వైసీపీ సెక్షన్ ప్రకారం పోలీసులు వ్యవహరించారని విమర్శించారు.. ఇక, జగన్ పర్యటన కోసం 1100 మంది పోలీసులను పెట్టాం.. జగన్ వెళ్లే ప్రాంతం చాలా సెన్సిటివ్ ఏరియా.. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నాం.. కానీ, వాట్సాప్ లో రెచ్చగొట్టే మెసేజ్ పెట్టారు.. కావాలని ఓ సీన్ క్రియేట్ చేయాలని చూశారని మండిపడ్డారు. హెలిపాడ్ దగ్గరకు తోసుకుంటూ, నెట్టుకుంటూ వచ్చారు.. కొంతమంది పోలీసులకు గాయాలయ్యాయి.. ఇంతచేసి పోలీసులను తప్పు పడుతున్నారని అని జగన్‌పై హోంమంత్రి అనిత ఫైర్ అయ్యారు. 12.42 కిలో మీటర్ల రోడ్డు మార్గం కన్ఫర్మ్ అయ్యింది.. కొద్ది నిమిషాల్లో చాపర్ బయల ్దేరిపోయింది.. ఇదంతా ముందస్తు ప్రణాళిక మేరకే సగింది. ఇలా కూడా ఆలోచన చేస్తారా? అనిపించిందని వ్యాఖ్యానించారు. జగన్ మాట్లాడుతుంటే వైసీపీ 5 ఏళ్ల జగన్ అరాచక పాలన గుర్తుకొచ్చింది.. చంద్రబాబు ప్రతిపక్ష నేతగా వున్నప్పుడు విశాఖ ఎయిర్ పోర్ట్ ఘటన జనాలు మర్చిపోలేదు.. ముసుగులేసుకుని కస్టోడీయల్ టార్చర్ ప్రజలు మర్చిపోతారనుకుంటున్నారా? ఇలాంటి సంస్కృతి మాది కాదు.. ఇప్పటి సీఎం, డిప్యూటీ- సీఎం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, హోంమంత్రిపై అనేక కేసులు ఉన్నాయి.. ఖాకీ చొక్క ఊడదీస్తానని మాజీ సీఎం అనొచ్చా.. అని ప్రశ్నించారు.. వైసీపీ హయాంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు 2800 పై చిలుకు హత్యలు జరిగాయి.. ఇలా ప్రవర్తిస్తేనే 151 నుంచి 11 కి దిగిపోయావు.. నువ్వు మారకపోతే అవి కూడా రావని అనిత ఎద్దేవా చేశారు.. వైసీపీ వాళ్ల తీరు మారకపోతే చట్టం తనిపని తను చేసుకుపోతుందన్నారు. ఇక, జగన్ ని వదిలి చాపర్ వెళ్లిపోవడంపైనా సమగ్ర దర్యాప్తు చేస్తాం అన్నారు.. పెందుర్తి ట్రాఫిక్ అంశంపైనా పోలీసులు తప్పులేదు.. అవన్నీ అవాస్తవాలు అని హోం మంత్రి వంగలపూడి అనిత కొట్టిపారేశారు.. మొత్తానికి జగన్ మోహన్ రెడ్డి డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. రాప్తాడు నియోజకవర్గానికి వెళ్తున్న జగన్మోహన్ రెడ్డికి 1100 మంది పోలీసులతో రక్షణ ఇచ్చామన్నారు. 250 మంది పోలీసులు హెలిపాడ్ వద్ద ఉన్నారని తెలిపారు. వీఐపీని తీసుకువెళ్లడానికి వీలుకాని హెలికాప్టర్ 15 నిమిషాల్లో ఎలా ఎగిరి వెళ్లిందని ప్రశ్నించారు. ప్లాన్ ప్రకారం ఇదంతా చేశారని అనిపిస్తోందని... వీటన్నింటి పైన విచారణ కొనసాగుతుందని తెలిపారు. మాట్లాడితే లా అండ్ ఆర్డర్ లేదు లా అండ్ ఆర్డర్ లేదు అంటున్నారని.. గతంలో చంద్రబాబు బయటికి రాకుండా అడ్డుకున్నారని.. ఎయిర్‌పోర్టుల్లో గుండాలను పెట్టి, అడ్డుకున్నారని గుర్తుచేశారు. పార్టీ కార్యాలయాల మీద దాడులు చేయించారని.. ఇలాంటివన్నీ చేసింది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కస్టోడియల్ టార్చర్ అనేది జగన్మోహన్ రెడ్డి సంస్కృతి అని.. తమది కాదని స్పష్టం చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించి నందుకు తమ మీద అనేక మంది మీద కేసులుపెట్టారన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇవ్వాలని.. కానీ ఒక మాజీ ముఖ్యమంత్రిగా జగన్‌కు జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇస్తున్నామని చెప్పారు. ఇవ్వాల్సిన భద్రత కన్నా ఎక్కువ భద్రత ఇస్తున్నామని వెల్లడించారు. పోలీసుల బట్టలు ఊడదీస్తామంటూ మాట్లాడే పద్ధతి సరియైనదేనా అని ప్రశ్నించారు. ఎవరైనా పోలీస్ డిపార్ట్‌మెంట్ మీద శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడినా, పోస్టులు పెట్టినా తగిన విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భద్రతా వైఫల్యం ఆరోపణలపై హోం మంత్రిగా తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వయంగా మీటింగ్ పెట్టి.. పార్టీ నిర్ణయాన్ని, ప్రభుత్వం నిర్ణయాన్ని గౌరవించాలని.. ఎవరు బయటకు రావద్దని పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి అనిత వెల్లడించారు.

# జగన్ బాటలో.. నోరు పారేసుకున్న కారుమూరు

- అడ్డంగా నరికేస్తామంటూ హెచ్చరికలు
- మాజీమంత్రి తీరుపై మండిపడ్డ టిడిపి నేతలు



**ఏలూరు, ఏప్రిల్9(నినాదం న్యూస్):** వైకాపా అధినేత జగన్ పోలీసుల బట్టలూడదీస్తానిన హెచ్చరిస్తే..గతంలో ఆయన మంత్రివర్గంలో మంత్రి అయిన ఓ మంత్రి మరో అడుగు ముందుకు వేశారు. అవతలి వారిని, ఇవతలి వారిని లాక్కచ్చి కొడతానంటూ మాజీమంత్రి కారుమూరి నాగేశ్వర రావు హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులపై వైసీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇలా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీ ఇంటికి ఎంత దూరమో.. మా ఇంటికి కూడా అంతే దూరం' అంటూ బెదిరింపు దోరణిలో మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చాక గుంటూరుకు ఇటు వైపువాళ్లను లాక్కొచ్చి కొడతామని.. అటు వైపువాళ్లను నరికి పారేస్తాంటూ కారుమూరి పరుస పదజాలంతో మాట్లాడారు. ఏలూరులో జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కారుమూరి ఈ వ్యాఖ్యలు చేశారు. 'మన ప్రభుత్వమే వస్తుందని.. 'గుంటూరు అవతలవారిని నరికేస్తాం... ఇవతలవారిని ఇంటి నుంచి లాక్కొచ్చి కొడతాం' అని వ్యాఖ్యలు చేశారు. నేను పెద్దిరెడ్డి దగ్గరకు వెళ్లాను. కూటమి ప్రభుత్వం ఏం చేసినా కూడా దాన్ని దాటి ప్రజలు మనకు ఓటేస్తారని చెప్పాను. తెలుగుదేశం నాయకులు సైతం మాపై కక్ష పెట్టుకోవద్దు అని అంటున్నారు. అది మాత్రం జరగదు. గుంటూరు ఇవతల వాళ్లను ఇంట్లో నుంచి లాగి కొడతారు. గుంటూరు అవతలి నుంచి నరికిపారేస్తారు. మనింటికి వాళ్ల ఇల్లు ఎంత దూరమో వాళ్లింటికి మనిల్లు అంతే దూరం' అంటూ మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. కారుమూరి చేసిన వ్యాఖ్యల వీడియోను టీడీపీ అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. జగన్ అహంకారానికి ప్రజలు బుద్ధి చెప్పినా, వైసీపీ నేతల్లో అధికార మదం ఇంకా దిగలేదని.. వారి నేర ప్రవృతికి ఇదే నిదర్శనమని అన్నారు. గతంలో ఆయన మంత్రిగా ఉన్న సమయంలో రైతుల్ని ఎర్రిపప్పలు అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్పందించిన కారుమూరి ఎర్రిపప్ప అంటే బుజ్జికన్నా అని అర్థంగా చెప్పారు. దాంతో అందరూ ఆయనను ఎర్రిపప్పా అని సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. కాగా కారుమూరి నాగేశ్వరరావు చేసిన హెచ్చరికలపై టీడీపీ నేతలు మండి పడుతున్నారు. బహిరంగంగా చంపుతామని హెచ్చరిస్తున్న ఆయనపై కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. వైసీపీ నేతలను రెచ్చగొట్టి.. హింస జరిగేలా చేసి..రాష్ట్రంలో పరిస్థితులు దిగజార్చేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయని టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మద్యం ఆదాయం తాకట్టుతో 32 వేల కోట్ల అప్పు

- నకిలీ బ్రాండ్లతో సొంత వ్యాపారానికి తెర
- గత జగన్ ప్రభుత్వ నిర్వాకంతో తీవ్ర నష్టం
- ఎక్సైజ్ అధికారుల సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర



**తిరుపతి, ఏప్రిల్9(నినాదం న్యూస్):** గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారంటూ ఏపీ అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు.. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలోని సావేరి సమావేశ మందిరంలో ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.. ఈ సమావేంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. 2014-19 మధ్య ప్రజలకు ఇబ్బంది లేని విధంగా టీడీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ పాలసీ తీసుకొచ్చి అమలు చేశాం.. కానీ, 2019- 24 మధ్య కాలంలో ఐదేళ్లుఎ క్సైజ్ వ్యవస్థను నాశనం చేశారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చి.. మద్యం వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారు. కొత్త పాలసీ పేరుతో వ్యవస్థ మొత్తాన్ని విచ్చిన్నం చేశారు. రాష్ట్రంలోని డిస్టిలరీల నుండి మద్యం షాపుల వరకు మొత్తాన్ని హస్తగతం చేసుకున్నారు. ఎన్ ఫోర్సు మెంట్ లేకుండా చేసి మద్యం అక్రమ వ్యాపారాలకు తెరలేపారు. మల్టీ నేషనల్ బ్రాండ్స్ మొత్తాన్ని మార్కెట్ నుంచి దూరం చేసి, తమ సొంత బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్దారు అంటూ విరుచుకుపడ్డారు.. ఇక, గత ప్రభుత్వం అమలు చేసిన మద్యం విధానంతో ప్రభుత్వ ఆదాయం.. ప్రజల ఆరోగ్యం రెండూ తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రి అన్నారు. ఏపీలో నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా పెరిగింది.. సరిహద్దు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు పెరగగా మన రాష్ట్రంలో మద్యం ఆదాయం తీవ్రంగా కోల్పోయాం. నాసిరకం సొంత బ్రాండ్ల కారణంగా లక్షల మంది అనారోగ్యం బారిన పడగా, పలువురు కిడ్నీ, లివర్ సమస్యల బారిన పడ్డారని విమర్శించారు.. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ ద్వారా నాసిరకం బ్రాండ్లకు స్వస్తి పలకడం జరిగింది. 6 రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీని అధ్యయనం చేసి నూతన పాలసీకి శ్రీకారం చుట్టాం.. పాత బ్రాండ్లను తిరిగి పునరుద్ధరించాం. 350కి పైగా బ్రాండ్లు ఏపీలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు.. మద్యం ధరలను కూడా పొరుగు రాష్ట్రాలతో సమానంగా చేయడం వలన అక్రమ రవాణా ఆగింది అన్నారు కొల్లు రవీంద్ర. గతంలో ఉన్న బెల్టు షాపులపై కూడా చర్యలు తీసుకోవడంతో దాదాపు నిర్మూలించాం.. గత ఐదేళ్లు ఎక్సైజ్ శాఖను విచ్చిన్నం చేసి ఎన్ఫోర్స్మెంట్ కూడా సరిగా లేకుండా పోయింది. నవోదయం 2.0 ద్వారా సారా రహిత రాష్ట్రంగా ఏపీని మార్చేలా చర్యలు తీసుకుంటు-న్నాం అని వెల్లడించారు.. గంజాయి నిర్మూలన కోసం హోమ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు- చేసుకున్నాం.. టూరిజం పెంపు కోసం 3స్టార్ హోటల్ కి లైసెన్స్ ఫీజు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నాం.. గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు- పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారు.. గత ఐదేళ్ల అక్రమాల గురించి ఆ పార్టీ నేతలే బట్టబయలు చేశారు. క్యాష్ అండ్ క్యారీ.. విధానంతో దాదాపు లక్ష కోట్ల లావాదేవీలు జరగడంపై సీఐడి విచారణ జరుగు తోందన్నారు.. కానీ కూటమి పాలనలో అన్ని షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ అందుబాటు-లో ఉంచి పారదర్శకతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.. మరోవైపు ఆన్ లైన్ ఇండెంట్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో పారదర్శకతకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.

# మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే సిద్ధం చేయండి..

- మంత్రి లోకేశ్ ఆదేశాలు



**అమరావతి, ఏప్రిల్9(నినాదం న్యూస్):** ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరో గుడ్‌న్యూస్ చెప్పారు. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు ప్రారంభమైనాయి. తాజాగా విద్యాశాఖలో సంస్కరణలు, మెగా డీఎస్సీ, పది, ఇంటర్మీడియట్ ఫలితాలు, డ్యాష్ బోర్డు రూపకల్పనపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. న్యాయపరమైన చిక్కులు లేకుండా సాధ్యమైనంత త్వరగా మెగా డీఎస్సీ ప్రకటనకు ఏర్పాట్లు చేయాలన్నారు. పది, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల విడుదలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. టెన్త్, ఇంటర్ ఫలితాలను ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చిన 'మనమిత్ర' యాప్ ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జీఓ-117కు ప్రత్యామ్నాయ జీఓను సాధ్యమైనంత త్వరగా సిద్ధం చేయాలన్నారు. పాఠశాలలు తెరిచేనాటికే పాఠ్యపుస్తకాలు సిద్ధం చేయాలన్నారు. ఇప్పటికే 48 శాతం పుస్తకాల ముద్రణ పూర్తైనట్లు అధికారులు మంత్రికి తెలిపారు. అలాగే టీచర్ల బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అమరావతిలో కేంద్రీయ గ్రంథాలయం, శిక్షణ అకాడమీ, మ్యూజియం నిర్మాణాలకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేసవి సెలవులో కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లోని టీచర్ల బదిలీలను పూర్తి చేసేందుకు మంత్రి లోకేష్ అనుమతి తెలిపారు. మొత్తం జూన్ నాటికి విద్యాశాఖలో సంస్కరణలు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పోస్టులకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా చర్చించారు.

# కోలుకుంటున్న మార్క్ శంకర్

- మరో మూడు రోజులు ఆస్పత్రిలోనే చికిత్స
- కొడుకు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో పవన్ సంప్రదింపులు
- మార్క్‌ఫోటోను విడుదల చేసిన కుటుంబసభ్యులు



**అమరావతి, ఏప్రిల్9(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటు-చేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లగా.. పవన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని చూడడానికి వెళ్లారు. అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫొటోను కుటుంబసభ్యులు విడుదల చేశారు. ఈ ఫొటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం. గత రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు పవన్ కళ్యాణ్ సహా చిరంజీవి దంపతులు వెళ్లారు. పవన్ కళ్యాణ్ నేరుగా ఆసుపత్రికి చేరుకొని మార్క్‌ను కలిశారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు కావడంతో పాటు, ఊపిరితిత్తులకు పొగ చేరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ వైద్యులు, అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే మాట్లాడారు. మార్క్ కోలుకుంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ చేరడంతో ఆ కారణంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందుల గురించి పరీక్షలు చేస్తున్నామని వారు పవన్ దృష్టికి తీసుకొచ్చారు. మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే మార్క్‌కు పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. అయితే, తాజాగా మార్క్ శంకర్‌కు సంబంధించిన ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫోటోలో మార్క్ కాళ్లకు గానీ, చేతులకు గానీ ఇబ్బంది పెట్టే అంత గాయాలు అయితే కనిపించడం లేదు. మోచేతి దగ్గర ఒక కట్టుతో పాటు, ముఖానికి ఆక్సిజన్ సిలిండర్‌తో మార్క్ కనిపిస్తున్నాడు. రెండు చేతులతో థమ్స్అప్ చూపిస్తూ, తాను బాగానే ఉన్నానని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది.

# హనుమాన్ జయంతి ఉత్సవాలకు..
# భద్రత ఏర్పాట్లు

- రూట్ మ్యాప్‌లను పరిశీలించిన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్09(నినాదం న్యూస్):** త్వరలో జరుగనున్న హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయం, కొత్త పేట, చంపాపేట్, సింగరేణి కాలనీ, సరూర్ నగర్ లోని ట్యాంక్ బండ్ పోస్ట్ ఆఫీస్, గాంధీ విగ్రహం, దిల్సుఖ్ నగర్, సరస్వతి నగర్ వంటి ప్రాంతాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాల రూట్ మ్యాప్ లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేశారు. రాచకొండ పరిధిలోని సున్నితమైన ప్రదేశాలలో ఉత్సవాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతియుతంగా ఊరేగింపులు జరిగేలా చూడాలని, భక్తులతో, ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. మతసామరస్యానికి భంగం కలిగించే చర్యలను పోలిసు శాఖ ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు. భక్తులు, ప్రజలు సంతోషంగా, శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ గారి వెంట ఎల్ బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి నరసింహా రెడ్డి, డీసీపీ ట్రాఫిక్-2 శ్రీనివాసులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం




**చేవెళ్ల, ఏప్రిల్ 09(నినాదం న్యూస్):** బిజెపి పార్టీ చేపట్టిన బస్తి ఛలో అభియాన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని వీరయ్య ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల సమావేశాన్ని బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాష్ పాల్గొన్నారు. కార్యకర్తల ఉద్దేశించి వారు మాట్లాడుతూ... బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామానికి వెళ్లి బిజెపి ప్రభుత్వం దేశ రక్షణ కోసం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తెలియజేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రతాప్ రెడ్డి, ఓబిసి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు శర్వలింగం, అడెట్ల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, కృష్ణ గౌడ్, మల్లారెడ్డి, రాష్ట్ర ధార్మిక పరిషత్ నాయకులు కేశపల్లి వెంకట్ రామ్ రెడ్డి, జై శంకర్ ఇంద్ర సేన రెడ్డి, కృష్ణ, అంజి యాదవ్ బాల్ రెడ్డి, శ్రీకాంత్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కృష్ణమోహన్, కరుణాకర్ ప్రవీణ్, దయాకర్, అభిలాష్, ధనుష్ రెడ్డి సందీప్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ భుజంగా రెడ్డి, భాస్కర్ జయసింహ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో పాల్గొన్న పామెన భీమ్ భరత్



**చేవెళ్ల, ఏప్రిల్ 09(నినాదం న్యూస్):** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశం గుజరాత్ లోని అహ్మదాబాద్ 84 వ ఏఐసీసీ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ పొన్నం ప్రభాకర్ గారితో పాటుగా పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేనా భీమ్ భరత్ వీరితో పాటుగా జుక్కల్ ఎంఎల్ఏ తోట లక్ష్మీకాంతరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి



- పెంచిన గ్యాస్ ధరలతో పేదవాడి బ్రతుకు భారంగా మారింది
- అధికధరలతో పేదవాడి నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం
- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమగుల జంగయ్య

**చేవెళ్ల, ఏప్రిల్ 09( నినాదం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినా గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని, చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో నియోజకవర్గ మహించార్జి కె రామస్వామి అధ్యక్షతన ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశంలో పేదవాడి బతుకు ఆగమ్య గోచరంగా మారిందని అంతర్జాతీయ మార్కెట్లో కురుడాయలు ధరలు తగ్గుతూ ఉంటే భారతదేశంలో మాత్రం డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పేదవాడు రచకు భారంగా మారిపోయేదని ఆవేదన వ్యక్తం చేశారు రోజురోజుకు ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుంది అని కేంద్ర ప్రభుత్వం మాత్రమే పెట్టుబడి దాని వర్గానికి కొమ్ముకొస్తూ పేద ప్రజల కష్టాలు గాలికి వదిలేస్తే చోద్యం చూస్తుందని పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం స్విచ్ బ్యాంకుల్లో ఉన్న నల్ల ధనాన్ని తీసుకువచ్చి ప్రతి పౌరుడి ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తాను అని చెప్పిన హామీని మూడవ సారి అధికారంలోకి వచ్చిన అమలు చేయకపోవడం విదురంగా ఉంది అని ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ శంకర్ పల్లి మండల కార్యదర్శి సుధీర్ షాబాద్ మండల కార్యదర్శి నక్క జంగయ్య బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య ఎన్ఎఫ్ఐ డబ్బులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల శివ లలితా సుగుణమ్మ పెంటయ్య శ్రీకాంత్ యాదగిరి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్రికి డంపింగ్ యార్డ్ జెఏసి నాయకుల కృతజ్ఞతలు



**అల్వాల్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం స్మశానవాటికలో అక్రమ డంపింగ్ తొలగుంపుకు జె.ఏ.సి గా ఏర్పడిన కాలనీల ప్రజలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి నీ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్ళ నుండి మచ్చ బొల్లారం స్మశానవాటికలో యదేచ్ఛగా అక్రమ డంపింగ్ ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, దానికి స్థానిక అధికారులు సహకరించడం, ప్రశ్నించిన స్థానిక కాలనీల ప్రజలను భయబ్రాంతులకు గురి చేయడం విధితమే పరిసరాల ప్రజలు ఎదుర్క%శీ%టున్న సమస్యను ప్రభుత్వ దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మచ్చ బొల్లారం ప్రజలకు సురక్షితమైన, వాతావరణాన్ని అందించాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి కిఏకంగా 5 గంటల పాటు డంపింగ్ యార్డ్ చెత్తలోనే కూర్చుని ప్రజలతో కలిసి ధర్నా నిర్వహించడం, సంబంధిత మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లడం, అంతే కాకుండా అసెంబ్లీలో ఈ సమస్యను ప్రస్తావించి, ముఖ్యమంత్రికి దృష్టికి కూడా ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడంతో ప్రభుత్వం యంత్రాంగం కదలి సంబంధిత హైడ్రా కు నిజానిజాలు తెలుసుకని సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించడంతో నిన్న అనగా8 న హైడ్రా కమీషనర్ రంగనాథ్ మచ్చ బొల్లారం స్మశానవాటిక లోని డంపింగ్ యార్డు ను సందర్శించి అక్రమంగా డంపింగ్ యార్డులో నిర్మిస్తున్న కట్టడాలను నిలిపివేయాలని ఆదేశించడంతో, దీనికంతటికి ఎమ్మెలీ మర్రి చొరవ,తెగింపు కారణమని, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన స్ఫూర్తి, ధైర్యంతోనే వారు కూడా డంపింగ్ యార్డుకు వ్యతిరేఖంగా పోరాటం చేయగలిగామని ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలాంటి దమ్మున్న ఎమ్మెల్యే సహాకారం ఎప్పటికీ ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ పూర్తిగా డంపింగ్ యార్డును హిందూ స్మశానవాటికలో నుండి తొలగించే వరకు తన పోరాటం ఆగదని ప్రజల భాగస్వామ్యంతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని , ప్రజలు తమ హక్కుల కోసం ఎవడికి భయపడకుండా ముందుకు వచ్చిన నాడే అక్రమ భూ దందాలు, ప్రభుత్వ స్థలాల కబ్జాలు అంతమవుతాయని, అల్వాల్ సర్కిల్లో చాలా సమస్యలున్నాయని, ముఖ్యంగా ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవడం మనందరి ప్రధాన కర్తవ్యమని, ప్రతి పౌరుడు ముందుకు వచ్చి కబ్జాలకు వ్యతిరేఖంగా పోరాటం చేయాలని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని ప్రభుత్వ భూములను కాపాడుకునేందుకు అర్ధ రాత్రి సమయంలో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటాను అన్నారు. డంపింగ్ యార్డు విషయంలో ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు, బెదిరింపులకు బయటపడ వద్దని, ప్రజల కోసం తాను ఎంత దూరమైన వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని జేఏసీ నాయకులకు భరోసానిచ్చారు. బి.ఆర్.ఎస్ నాయకులు డోలి రమేష్, మహేష్, ప్రశాంత్ రెడ్డి, మచ్చ బొల్లారం జె.ఏ.సి సభ్యులు, కవిత, పుష్ప, సుధాకర్, వీరేందర్, లచ్చిరెడ్డి, రచప్ప, రహీమ్ వరదారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆరోరోజు కొనసాగిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం

- బడి మానేసిన విద్యార్థుల వివరాలు తెలుసుకున్న వాలంటీర్లు



**కొడంగల్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు చిట్లపల్లి గ్రామంలో గత ఆరు రోజుల నుంచి ఎన్ ఎస్ ఎస్ క్యాంపు నిర్వహిస్తూ, పలు రకాల కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఆరో రోజు బుధవారం గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శిస్తూ, బడిమానేసిన విద్యార్థుల వివరాలు సేకరించి, బడిమానేయుటకు గల కారణాలను విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. చదువు యొక్క ఆవశ్యకతను, చదువు యొక్క విలువను బడిమానేసిన విద్యార్థుల కు, వారి తల్లిదండ్రులకు వివరించి, తిరిగి బడికి వెళ్ళే దిశగా ప్రోత్సాహం కల్పించారు. ఈకార్యక్రమంలో డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ క్యాంపు నిర్వాహకులు సోమ్లనాయక్, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి



**నర్సంపేట, ఏప్రిల్ 9(నినాదం):** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద కట్టెల పొయ్యి తో వంట చేస్తూ బుధవారం నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరరూ 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర876 నుండి905 పెరగడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల పెరుగుదల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ ధరలు మోపటం దారుణమని అని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు కలకోట అనిల్ ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి నాయకులు జగన్నాధం కార్తీక్, గణిపాక విలియం కేరి, బి లక్ష్మి, యాక లక్ష్మి, ఐటిపాముల వెంకన్న,పస్తం ఎల్లయ్య, సంతోష్, రవి, సాంబయ్య, నర్సింహా రాములు, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్‌యూఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**నర్సంపేట, ఏప్రిల్ 9(నినాదం):** నల్లబెల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్ ఎస్ యు ఐ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్ ఆధ్వర్యంలో 55 వ ఎన్ఎస్యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి ఎన్ఎస్యు ఐ జిల్లా అధ్యక్షులు జయ్యారపు అఖిల్ గముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్ , ఇస్తురి శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి నాయకులు జెట్టి రామ్మూర్తి , దేగల కృష్ణ , బత్తిని మహేష్ , శివ కోటి , సురేష్ , పవన్ , చోటు , రాయసాబ్ , వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి



**మహేశ్వరం, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్)**
ప్రభుత్వ సిటీ కళాశాలలో గ్రాస్ రూట్ లెవెల్ ఉమెన్ లీడర్షిప్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించడం జరిగింది సుమారు వందమంది ప్రొఫెసర్లు ఈ కార్యక్రమానికి ప్రత్యక్షంగా పరోక్షంగా తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు మహిళల నాయకత్వం మహిళా సాధికారత మహిళలకు ఉన్న సమస్యలు మహిళా రిజర్వేషన్ బిల్లు అన్ని రంగాలలో మహిళల ప్రాతినిధ్యం తదితర అంశాల పైన ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సమావేశ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కృష్ణ కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ హాజరై కీలక ఉపన్యాసం ఇచ్చారు అదేవిధంగా డాక్టర్ ఏలూరు యాదయ్య ఏ బి ఆర్ ఎస్ ఎం రాష్ట్ర కన్వీనర్ మహిళల భాగస్వామ్యం లేనిదే అభివృద్ధి సాధ్యం కాదు అదే విధంగా పి మోహన్ రావు రాజకీయంగా పాలనపరంగా మహిళల పొజిషన్ వివిధ రంగాలలో ఏ విధంగా ఉంది ఏ విధంగా పెంచుకోవాలి అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు అదేవిధంగా ఈ సమావేశ కార్యక్రమానికి కన్వీనర్ గా తిరుపతి కో కన్వీనర్ గా శంకర్ నాయక్ రెండు రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించినందుకు పలువురు అభినందించారు కృష్ణవేణి, లతా రాణి, సుదక్షణ, వరే శ్రీదేవి భూపాల్ లక్ష్మీనారాయణ వివిధ కాలేజీలకు చెందిన ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల: కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుట్టడం అదృష్టం**

**-అమ్మాయిలను బాగా చదివించాలి.**

**-సన్నబియ్యం లబ్దిదారులైన అమ్మాయి తల్లిదండ్రులతో కలిసి భోజనం.**

**-సారధినగర్ లో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి, స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్**

**ఖమ్మం, ఏప్రిల్09(నినాదం న్యూస్):** ప్రేమానురాగాలకు ప్రతీకైన ఆడపిల్ల పుట్టడం తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం పట్టణం సారధి నగర్ లోని మౌనిక – సురేష్ దంపతులకు 2025, మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా బుధవారం ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, బట్టలు, సర్టిఫికెట్ అందించి తల్లిదండ్రులను, అత్తమామలు ఆరూరి మంగమ్మ, ఆరూరి నరసింహాలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లిదం డ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల అని, ఆడపిల్ల పుట్టితే భారంగా భావించ వద్దని అదృష్టంగా భావించి అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్లి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు.ఇంటిలో అమ్మాయిలు ఉంటే ఇల్లు కళ కళ లాడుతుందని, ప్రతి ఆడపిల్లను ఉన్నత చదువులు చదివించాలని, కుటుంబానికి గొప్ప పేరు తీసుకుని వస్తుందని అన్నారు.మౌనిక – సురేష్ దంపతుల కోరిక మేరకు పెద్ద పాప రితికకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం గావించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యం అందిన వివరాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రామ్ గోపాల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ రవి కుమార్,



సిడీపీఓ వీరభద్రమ్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ. 41.50 లక్షల గంజాయి కాల్చివేత

**ఐదు ఎక్సైజ్ స్టేషన్లలోని 32 కేసుల్లో పట్టుబడిన 83 కిలోల గంజాయి దహనం**



**ఖమ్మం, ఏప్రిల్09(నినాదం న్యూస్):** సత్తుపల్లి, మధిర, నేలకొండపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 32 కేసుల్లో పట్టుబ డిన 83 కిలోల గంజాయిని కాల్చివేయాలని డిస్పోజల్ అధికారి, ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి ఇచ్చిన అదేశాల ఇచ్చారు. ఈ మేరకు ఆయా స్టేషన్ల ఎస్‌హెచ్‌లు ఖమ్మం జి ల్లాలోని తల్లేడ మండలం గోపాల్‌పేట్‌లో ప్రభుత్వ ఆమోదం పొందిన ఏ డబ్ల్యు ఎం ప్రైవేట్ లిటెడ్ కంపెనీలు గంజాయిని కాల్చి వేశారు. కాల్చివేసిన గంజాయి విలువ రూ. 41.50 లక్షలు ఉంటుందని అధికారులు అంచనాలు వేశారు.

## ప్రజా ప్రయోజనాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా అబ్దుల్ రెహమాన్



**కరీంనగర్, ఏప్రిల్ 9(నినాదం న్యూస్):** నగరంలో నేడు ప్రజా ప్రయోజనాల పరిరక్షణ సమితి కరీంనగర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గా అబ్దుల్ రెహమాన్ బిన్ మహమ్మద్ ని నియామకం చేయడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ,సేవా స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తూ అవినీతి మీద పోరాడుతానని నా మీద నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అమీర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చెయ్యాలి

**మాజీ మంత్రి పువ్వాడ..**

**-25వసంతాల రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన పువ్వాడ..**



**ఖమ్మం, ఏప్రిల్09(నినాదం న్యూస్):** బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చెయ్యాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కోరారు.మమత హాస్పిటల్ క్యాంపస్ అజయ్ కుమార్ గారి ఇంటికి వద్ద ఖమ్మం నియోజకవర్గం బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.కెసిఆర్ ఆదేశాలతో కేటీఆర్ గారి ఆధ్వర్యంలో సభను విజయవంతం చేసి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని మాజీ మంత్రి పువ్వాడ అన్నారు.రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలి వస్తారని మన ఖమ్మం నియోజకవర్గం నుండి 10000వేల మందిని తరలించి సభను జయప్రదం చేయాలని కోరారు.సభ అనంతరం ఆన్ లైన్ మెంబర్షిప్ కొత్త కమిటీలు ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు.మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ 2000వ సంవత్సరంలో పిడికెడు మందితో పెట్టిన %ు=ా% పార్టీ 2025 నాటికీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకొని రజతోత్సవ వేడుకలు జరుపుకుంటున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీనేని అన్నారు. 2000వ సంవత్సరంలో మొదలుపెట్టిన ఉద్యమం ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసిన చావునోట్లో తలపెట్టి 2014 తెలంగాణ సిద్దించే వరకు పోరాడారు.ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు ప్రాజెక్టుల విషయంలో నిరుద్యోగుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగింది.తాగు నీరు కోసం ఎన్నో ఇబ్బంది పడ్డాము. 2014లో తెలంగాణ ఏర్పడి తెరాస ప్రభుత్వం వచ్చిన తర్వాత సాగునీరు,తాగునీరు, 24గంటల కరెంటు ఇచ్చిన ఘనత కేసిఆర్ దేనని అన్నారు.మిషన్ భగీరథ పథకంలో తాగునీరు,మిషన్ కాకతీయ పథకంలో చెరువులను తవ్వించి తెలంగాణలో కొత్త ప్రాజెక్టులు కట్టి కట్టించి చెరువులు నింపి దండగ అన్న వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు.ఇప్పుడు ఈ ప్రభుత్వం కేసీఆర్ చేసిన పనులు పథకాలు కానరాకుండా చేరిపేసే కార్యక్రమం చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఆటకేక్కాయ్,మహిళలకు మహాలక్ష్మి పథకం,పెంచాల్సిన పెంక్షన్లు, కల్యాణలక్ష్మి తులంబంగారం, ఆడపిల్లలకు స్కూటీలు కోసం ఎదురుచూపులు ఇవ్వన్నీ రోజులు గడుపుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి మాకు అప్పచెప్పారు అని అబద్దాలు చెపుతున్నారు. మసీద్ హిమాంలకు,మౌజంలకు జీతాలు లేవు,పురోహితులుకు దూపదీపా నైవేద్యం లేదు.రైతులకు రుణమాపి అంతా చేసేసాం అన్ని చేతులు దులుపులున్నారు,రైతు భరోసా టకి టకి మని పడుతుంది అని ముఖ్యమంత్రి రేవంత్ చెప్పి దాన్ని కూడా కొందరికే ఇచ్చి చేతులు ఎత్తేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మండల అధ్యక్షుడు వీరునాయక్, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మాజీ గ్రంధాలయ చైర్మన్ ఖమర్, జేఏసీతిరుమల రావు, సుగుణరావు,మెంతుల శ్రీశైలం, హరిప్రసాద్, కార్పొరేటర్లు,మాజీ సర్పంచ్లు, ఎంపిటీసీలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీని తనిఖీ చేసిన డిపిఓ



**హుజూర్‌నగర్ (గరిడేపల్లి)ఏప్రిల్ 09(నినాదం న్యూస్)** జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రెడ్డి గరిడేపల్లి గ్రామ పంచాయతీని బుధవారం సందర్శించి తనిఖీ చేశారు.పంచాయతీ రికార్డ్స్,ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్,నర్సరీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం గ్రంథాలయం దగ్గరలో ఉన్న సర్వేనెంబర్ 716 లో గల వివాదమైన భూమిని పరిశీలించారు.ఆయన వెంట ఎంపీఓ వీరయ్య,పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరావు, సైదా,ఫీల్డ్ ఆఫీసర్ మేకపోతుల సరిత,రావుల వెంకన్న, నర్సిరెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలలో చైతన్యానికే పోలీస్ ప్రజా భరోసా...

**సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి**


**జిల్లా ఎస్పీ నరసింహ**




**కోదాడ,ఏప్రిల్ 9(నినాదం న్యూస్):** ప్రజలను చైతన్యం చేసేందుకే పోలీస్ ప్రజా భరోసా లక్ష్యమని ఎస్పీ నరసింహ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని కొమరబండ గ్రామంలో కోదాడ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజలను ఉద్దేశిస్తూ ఎస్పీ మాట్లాడుతూ... సామాజిక అంశాలు చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కోరారు.సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని పేర్కొన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో వెంటనే సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, రూరల్ సీఐ రజిత రెడ్డి, ఎస్సై అనిల్ రెడ్డి, కళాజాత ప్రదర్శన సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

**కాంగ్రెస్ అనంతగిరి మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి.**



**కోదాడ,ఏప్రిల్ 9(నినాదం న్యూస్)** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదే శాల మేరకు అనంతగిరి మండల కేంద్రానికి చెందిన రెడ్డిమల్ల చంద్రయ్యకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధ వారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....సామాన్య ప్రజలకు నాణ్యతమైన వైద్య సేవలు అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ చేయూత"నిస్తుందని వెల్లడించారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దేగ కొండయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల సూర్యం ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంవిధాన్ యాత్ర




భీమదేవరపల్లి ఏప్రిల్ 9 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పిలుపుమేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. బుధవారం రోజు మండలంలోని మంగళపల్లి రాంనగర్ బోల్లోనిపల్లి గట్ల నర్సింగాపూర్ గ్రామాలలో యాత్ర విజయవంతంగా కొనసాగింది. పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో జరిగిన సంవిధాన్ పాదయాత్రలో మహిళా కార్యకర్తలు సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే భారత రాజ్యాంగానికి రక్షణ ఉంటుందని ప్రజల అభీష్టం మేరకు తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో పాలన కొనసాగిస్తూ ఎన్నికలలో ఇచ్చిన హామీను అమలు చేస్తుందని నాయకులు అన్నారు. సంవిధాన్ యాత్ర జరుగుతున్న గ్రామాలలో ప్రజలు కార్యకర్తలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొలుగూరి రాజు, ఆదరి రవి, ఉసకోయిల ప్రకాష్, కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా,జక్కుల అనిల్, అశోక్ ముఖర్జీ, సయ్యద్ భాష, బొల్లి సుమన్, గోనెల సంపత్, పోల్సాని గోపాలరావు, పార్నంది వెంకటయ్య, పెద్దవేని కొమురయ్య,కదిర బాబు, డప్పు శ్రీనివాస్, మహిళా నాయకురాలు కళావతి,స్నేహలత, శారద, ధనలక్ష్మి, వసంత పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలి..

**-ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు**

**-వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్**



**ఖమ్మం, ఏప్రిల్09(నినాదం న్యూస్):** మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్ప త్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వసతులు, వైద్య కళాశాల లో సౌకర్యాలపై స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సౌకర్యాల మెరుగుపర్చుటకు చర్యలు చేపట్టాల న్నారు. టాయిలెట్ల మరమ్మత్తులు, అవసరమైన క్రొత్త తాయిలెట్ల నిర్మా ణంనకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విభాగాల వారిగా కావా ల్సిన సౌకర్యాల నివేదిక ఇవ్వాలన్నారు. ఓపి గదులు చిన్నవిగా ఉండడం వల్ల ఇబ్బందిగా ఉన్నట్లు, సరిపోవు విధంగా ప్రత్యామ్నాయ గదులు చూడాలన్నారు. మరో అంతస్తు, లిఫ్ట్ ల ఏర్పాటుకు ప్రతిపా దనలు సిద్ధం చేయాలన్నారు. రేడియాలజిస్ట్ తదితర కావాల్సిన సిబ్బం దిని అవుట్ సోర్సింగ్ పై నియామకానికి చర్యలు తీసుకోవాలని, కావా ల్సిన పరికరాలు, టెస్టింగ్ కిట్స్, మందుల జాబితా సమర్పించాలన్నారు. ఎలక్ట్రిషియన్, ప్లంబర్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల వసతులు, మరమ్మతులపై దృష్టి పెట్టాలన్నారు. ఆరోగ్యశ్రీ వార్డ్ ను అభివృద్ధి చేయాలన్నారు. ఆరోగ్యం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కని, ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించే బాధ్యత మనపై ఉందని కలెక్టర్ అన్నారు. ప్రతి విభాగాధిపతిని వారి వారి విభాగంలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అత్య వసర సౌకర్యాల విషయమై వెంటనే చర్యలు చేపట్టనున్నట్లు అన్నారు. వైద్యాధికారులు సేవాదృక్పథంతో ప్రజలకు వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఉప జిల్లా వైద్య, ఆరో గ్య అధికారిడా. సైదులు, వైద్యాధికారులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ షఫీయుల్లా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్‌ను పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ.



**ఖమ్మం, ఏప్రిల్09(నినాదం న్యూస్):** ఖమ్మం మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మందడపు నరసింహారావు ఇటీవల మోకాలు చికిత్స ఆపరేషన్ చేయించుకున్నారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు ఖమ్మం వీడియోస్ కాలనీ నందు వారి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,సీనియర్ నాయకులు సిరిపురపు సుదర్శన్,మాజీ ఆత్మకమిటీ చైర్మన్ భూక్య లక్ష్మణ్ నాయక్, భూక్య రాము,అజయ్, విజయ్,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవాలి

**ఐసిడిఎస్ సూపవైజర్ రేవతి**



**గరిడేపల్లి,ఏప్రిల్ 09(నినాదం న్యూస్)** గర్భిణీలు ఆరోగవంతమైన ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ రేవతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో అంగన్వాడీ రెండులో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని ఈ నెల 08 నుండి 23 వరకు పదిహేను రోజులు నిర్వహిస్తామన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు మొదటి వంద రోజులు చాలా ముఖ్యమని గుడ్లు,ఆకు కూరలు ఇలా బలమైన ఆహారం తీసుకున్నపుడే పుట్టే బిడ్డ,తల్లి ఆరోగ్యంగా ఉంటారన్నారు. గర్భవతులకు,బాలింతలకు బరువు ఎత్తులు నమోదు చేసినట్లు తెలిపారు.ఆరోగ్య సూత్రాలతో పాటు పౌస్టిక ఆహారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నాగమణి,చంద్రకళా,గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన తోడ్పాటు అందిస్తాం.

**-ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించినకలెక్టర్**



**ఖమ్మం, ఏప్రిల్09(నినాదం న్యూస్):** ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రోటరీ క్లబ్ కు అవసరమైన తోడ్పాటు అందిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.బుధవారం ఖమ్మం గట్టయ్య సెంటర్ లోని రోటరీ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్, ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్, ట్రస్టు ద్వారా అందించే సేవలను చైర్మన్ మల్లాది వాసుదేవ్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. రోటరీ కమ్యూనిటీ సెంటర్ లోని ఖమ్మం రోటరీ క్లబ్ – రోటరీ ఆర్టిఫీషియల్ లింబ్ సెంటర్ ద్వారా వికలాంగులకు కృత్రిమ పాదాలను జైపూర్ టెక్నాలజీ తో గత 15 సంవత్సరాలుగా ఉచితంగా అందిస్తున్నామని, నిరంతరం సాగుతున్న ఈ సేవా స్రవంతి వేలాది జీవితాల్లో వెలుగు నింపుతున్నదని, నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి ఉచితంగా సేవలందిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అలింకో సంస్థ ద్వారా క్యాంపు ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని, అలింకో సంస్థతో సమన్వయం చేసుకునే అవకాశాలు పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.అనంతరం ఖమ్మం రోటరీ ట్రస్టు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రోటరీ ఆరోగ్య సేవా కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య సేవా కేంద్రం ప్రారంభం అనంతరం అందించే ఆరోగ్య సేవలను అడిగి తెలసుకున్నారు. వైద్య పరీక్షల రిపోర్టులు హెల్త్ ప్రొఫైల్ లో నమోదు అయ్యేలా చూడాలని, ఇక్కడి సేవా కేంద్రం ద్వార అందించే సేవలపై ప్రచారం నిర్వహించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో అవసరమైన సహకారం అందిస్తామని, రాబోయే 10 రోజుల్లో మరోసారి సమావేశం నిర్వహించి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న పథకాలలో నుంచి ఎటువంటి సహాయం అందించే ఆస్కారం ఉందో పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సేవా కేంద్రం ఆవరణలో కలెక్టర్ మొక్క నాటారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు ఎన్. రవీంద్రనాథ్, దొడ్డపనేని సాంబశివ రావు, కాళ్ళ పాపారావు, పసుమర్తి రంగా రావు, వల్లభనేని రామారావు, ఏజి భూషణ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలో వాటా కొరకే మా భూమి రథయాత్ర

**మా భూమి రథయాత్ర పోస్టర్ ఆవిష్కరించిన డి.ఎస్.పి నాయకులు**



**భీమదేవరపల్లి ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** రాజ్యాధికారంలో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఎస్టీల భాగస్వామ్యం కొరకే ధర్మ సమాజ పార్టీ మాభూమి రథయాత్ర చేస్తుందని ఆ పార్టీ మండల కన్వీనర్ మంద రాజు అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోనీ ప్రజా గ్రంథాలయంలో ఈనెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభమయ్యే ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకుడు విశారదన్ మహరాజ్ లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. దేశానికి స్వతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటిన ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలు రాజ్యాధికారంలో, సంపదలో నేటికీ వారికి పాలకులు భాగస్వామ్యం కల్పించలేకపోతున్నారని, డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ స్ఫూర్తిని మహనీయుడు కన్సీరాం ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలు రాజ్య సింహాసనంపై తీసుకురావడానికి రథయాత్ర చేస్తున్నట్టు నాయకులు తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ భూకంపం రాబోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్కపల్లి గణేష్, వెంకటేష్, ప్రశాంత్, శివ, రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే-6 గని..50 వసంతాల సంబురం



నస్పూర్ , ఏప్రిల్ 9(నినాదం న్యూస్): శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-6 గని 50 వసంతాల పండుగను బుధవారం నిరాడంబరంగా నిర్వహించారు. గని ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమిష్టి కృషితో పనిచేయడం వల్ల భూగర్భ గనుల్లో బొగ్గు ఉత్పత్తిలో అగ్రగామిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ తిరుపతి, గుర్తింపు కార్మిక సంఘం బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా తదితరులు పాల్గొన్నారు.

## క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**50 మందికి రూ. 17.23 లక్షల మేరకు లబ్ది**



ఖమ్మం, ఏప్రిల్09,(నినాదం న్యూస్): ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఎంపీ సిఫారసు మేరకు ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 50 మందికి రూ. 17.23 లక్షల మేరకు లబ్ది చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ..సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం లాంటిదని, అందుకే వేగవంతంగా ప్రభుత్వం చెక్కులు మంజూరు చేస్తోందని అన్నారు. అర్హులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు స్వామి రమేష్, కొప్పుల చంద్రశేఖర్, నాయకులు ముస్తఫా, మిక్కిలినేని నరేందర్, మాజీద్, గౌసుద్దీన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి అభినందనలు





చెన్నూర్ ఏప్రిల్ 9 ( నినాదం న్యూస్ ) చెన్నూరు పట్టణానికి చెందినటువంటి వ్యాపారవేత్త, వహాజుద్దీన్ అస్మ దంపతుల కుమారుడు డా,జిహాన్ కాకతీయ యూనివర్సిటీలో ఎంబిబిఎస్ పూర్తి చేసుకున్నాడు. ఈ సందర్భంగా బుధవారం యూనివర్సిటీ క్యాంపస్ లో ఎంబిబిఎస్ కోర్స్ సర్టిఫికెట్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, స్థానికులు అభినందనలు తెలిపారు. ఎంతో కష్టపడి చదివి పవిత్రమైన వైద్య వృత్తిని ఎంచుకొని ఎంబిబిఎస్ పూర్తి చేసి యువతకు ఆదర్శంగా నిలిచాడు..

# హెచ్‌బీ కాలనీలో యూజీడీ పనులు

• శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్09(నినాదం న్యూస్):** హెచ్ బి కాలనీ డివిజన్ ఫేజ్-1 ఓం శాంతి బిల్డింగ్ గల్లీలో 2 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు బుధ వారం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, కార్యక్రమంలో వాటర్ వర్క్స్ వేణుగోపాల్, ఏఈ లింగారావు, కాలనీ అధ్యక్షులు శివరాం ప్రసాద్, ప్రతాప్ రెడ్డి, శివప్రసాద్, ఎన్ఎన్ చారి, హరికృష్ణ, కాళిదాస్, దేవేందర్ కుమార్, బాలయ్య గౌడ్, చారి, మల్లేష్ గౌడ్, పూస రమేష్, మరియు బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, నిసార్ అహ్మద్ గోరి, నవీన్ మరియు కాలనీ నాయకులు పాల్గొన్నారు.



## పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవనం

• ఆల్వాల్ ప్రాజెక్టు సిడిపివో స్వాతి



**జవహర్‌నగర్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవనం పొందవచ్చునని పిల్లల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలని ఆల్వాల్ ప్రాజెక్టు సిడిపిఓ స్వాతి పిలుపునిచ్చారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ అంగన్వాడి కేంద్రంలో టీచర్ జయ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ స్వాతి సూపర్వైజర్ ధనలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని మొదటి దశపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. శరీరంలో అధిక కొవ్వు పేరుకు పోతే ఉబకాయం వస్తుందని పిల్లలను అధికంగా మొబైల్ ఫోన్లకు టీవీలకు అలవాటు పడకుండా మైదానాల్లోని ఆటలకు అలవాటు చేయాలని తెలిపారు. సమతుల ఆహారంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం శారీరక శ్రమ అవసరమని పేర్కొన్నారు. పోషణ్ పక్వాడ ప్రాముఖ్యతను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్పర్ నాగమణి బాలింతలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్‌లో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో రంగారెడ్డి నగర్ డివిజన్ ఆదర్శనగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి పాల్గొన్నారు. అందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు 127 రంగా రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు బియ్యని శివ అధ్వర్యంలో ఆదర్శ్ నగర్ ఎన్ .టీ .ఆర్ విగ్రహం నుండి సుమిత్ర నగర్ వరకు నిర్వహించిన పాదయాత్ర లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి తో కలిసి మాజీ మున్సిపల్ చైర్మన్ జైరామ్, మేడ్చల్ జిల్లా ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్లయ్య కాక , మైనార్టీ నాయకులు జలీల్ ఖాన్, మొహ్మద్ ఉస్మాన్, కార్యం ప్రకాష్, కె.శ్యామ్ బాబు, పాషా భాయ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు మాధవి రాణి, చిన్నమ్మ, లక్ష్మి రెడ్డి, లక్ష్మి, లీలా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం దేశ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను ప్రజలందరికీ తెలియచేస్తూ, జాతిపిత మహాత్మా గాంధీ రాజ్యాంగ రచయిత అంబేద్కర్ త్యాగాలను తెలియచేస్తు ప్రజలను చైతన్యవంతం చేయడం కోసమే ఈ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి..

• ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పలు ప్రాంతాల్లో జరగబోయే శు భకార్యాలకు హాజరుకావాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ఇటీవలే అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన సి ఎం ఆర్ ఎఫ్ పత్రాలను బుధవారం అందజేశారు.లబ్ధిదారులలో దుంపటి కిషన్ రూ.52,500/లు, కాడలి దుర్గాప్రసాద్ కు రూ.40,000/- ,ముచర్ల రమాదేవి కి రూ.30,000/ల సి ఎం ఆర్ ఎఫ్ పత్రాలను కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.శివకుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,సంజీవ్ కుమార్, అరుణ్ కుమార్, మాక్బుల్, మోటే శ్రీనివాస్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలలో నిర్వహించే ఉత్సవాలకు హాజరుకావాలి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ పరిధిలోని గాలి పోచమ్మ బస్తీలో నూతన శ్రీ వీరబ్రహ్మం స్వామి దేవాలయం ఆహ్వానం పత్రిక, శ్రీ రామ్ నగర్ "ఎ" లోని శ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకలకు హాజరుకావాలని బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి కి ఉత్సవాల నిర్వాహకులు ప్రత్యేకంగా ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ కు గాలి పోచమ్మ బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో జరుగు ఉత్సవాలకు హాజరుకావాలని కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి ఆలయ నిర్వహకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గాలి పోచమ్మ బస్తి నరసింహ జగదీష్ గుప్తా మురళీకృష్ణ మెమొరీ సతీష్ గౌడ్, వేమూరి నరేష్ గౌడ్, ఊరికి లక్ష్మణ్ గౌడ్, ధార రాజేష్, ఖన్నా హరాస్, బిజెపి నాయకులు రచ్చ చక్రధర్, నరసింహ, మురళీకృష్ణ, మధు, వైకుంఠం, సుందర్ రావు, శివ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు, మహిళలకు రాచకొండ షీ టీమ్స్ అండ

• ఉమెన్ సేఫ్టీవింగ్ డిసిపి ఉషారాణి



**కాప్రా, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** బాలికలను, మహిళలను వేధించే పోకిరిలను రాచకొండ షీ టీం పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తే లేదని మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ డీసీపీ టీ ఉషారాణి సూచించారు. మహిళలను యువతులను వేధించిన ఈవ్ టీజర్లకు రాచకొండ క్యాంప్ కార్యాలయంలో బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపీ మాట్లాడుతూ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, స్కూలు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీం డెకాయ్ ఆపరేషన్స్ చేస్తున్నట్లు తెలిపారు. వేధింపులకు గురి చేస్తున్న 203 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఫోన్ ద్వారా వేధించిన కేసులు 30, సోషల్ మీడియా యాప్ ద్వారా 87, నేరుగా వేధించినవి 132, వాటిలో క్రిమినల్ కేసులు 14, నమోదు చేసిన కేసులు 84, మరో 116 మందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు.

## ప్రభుత్వ భూముల పరిరక్షణే ధ్యేయం

• క్షేత్రస్థాయిలో పర్యటించిన బాచుపల్లి ఎమ్మార్వో పూల్‌సింగ్ చౌహన్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూముల పరిరక్షణె ధ్యేయంగా తన వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తానని ప్రభుత్వ భూముల పరిస్థితులను తహసిల్దార్ స్వయంగా వెళ్లి పరిశీలించారు.భారతీయ జనతా పార్టీ నాయకులు బిక్షపతి యాదవ్, నరేంద్ర చౌదరి, ప్రసాద్, రాజు అభ్యర్థన మేరకు బుధవారం బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహన్ వివిధ సర్వేనెంబర్లలో పర్యటించి ప్రభుత్వ భూములను కాపాడాలని, ప్రభుత్వ భూములలో వెలిసిన అక్రమ కట్టడాలను వెంటనే తొలగించుకోవాలని, వారు తొలగించని పక్షంలో వారిపైన కేసులను నమోదు చేస్తున్నామని తహసిల్దార్ హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడాలని లక్ష్యంతోనే పనిచేస్తున్నామని కాకపోతే చర్యలు తీసుకోవడానికి కొన్నిసార్లు ఆలస్యమైన, ఎన్ని రాజకీయ ఒత్తిడిలు వచ్చినా తట్టుకొని ప్రభుత్వ భూములను కాపాడుతున్నామని పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలోనే సబ్ స్టేషన్ కు ఐదు ఎకరాలు కేటాయించామని కలెక్టర్ ఉత్తర్వుల మేరకు రెవెన్యూ డిపార్ట్మెంట్ పనిచేస్తుందన్నారు. ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే వారి పైన కట్టిన కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా అవసరమైతే పోలీస్ కేసులు కూడా పెడతామని ఈ సందర్భంగా కబ్జాదారులను తహసీల్దార్ హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడడానికి క్షేత్రస్థాయిలో పర్యటించిన స్థానిక ఎమ్మార్వో కు బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## వార్షికోత్సవానికి ముస్తాబైన మరకత లక్ష్మీ గణపతి ఆలయం



**అల్వాల్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** కానాజిగూడ డైరీ ఫామ్ రోడ్లో వెలిసిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 16 నుండి 18 వరకు జరుపుటకు సకల ఏర్పాట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని దేవస్థానంలో అంగరంగ వైభవంగా సభక్తి పూర్వకంగా జరిగే నవమ వార్షిక బ్రహ్మోత్సవాల కు విచ్చేయు భక్తులకు ఆహ్వానం పలుకుతున్నామని ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. ఈ మూడు రోజుల బ్రహ్మోత్సవాలలో అనేక రకమైన హోమాలు నిర్వహిస్తారని ఈ మూడు రోజులు పాల్గొనే భక్తులు రూపాయలు18000 ముందుగానే చెల్లించి గోత్రనామాలతో ఆలయంలో సంప్రదించాలని ఆయన భక్తులను కోరారు. వారికి మరకత గణపతి లాకెట్టు సిల్వర్ డాలర్ మహా ప్రసాదంగా ఉచితంగా ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

## పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలి

• సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ50ను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్,మండల కమిటీ సభ్యులు, కామ్రేడ్ బి సత్యం, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం షాపూర్ రైతుబజార్ నుండి శుభం హోటల్ వరకు నిరసన ర్యాలీ అనంతరం నిర్వహించి షాపూర్ ప్రధాన రోడ్ పై నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర రూ: 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర రూ:876 నుండి రూ: 905 పెరగడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి, పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, ప్రజలపై గ్యాస్ బండ భారం మోపటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఈ దేవదానం, డి కరుణాకర్, రావుల స్వాతి, ఎస్.కె కలీల్, జి వెంకన్న, భాష దుర్గనాయక్, యాదవరెడ్డి, నర్సింహులు, గోపి, సాదులు , తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీ కుమారుడు శంతన్ కుమార్ గ్రూప్ -1 ర్యాంకర్

• రాష్ట్ర స్థాయిలో 30వ ర్యాంక్, మల్టీజోన్-2లో 12వ ర్యాంక్

• అభినందించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్09(నినాదం న్యూస్):** రాచకొండ కమిషనరేట్ లో స్పెషల్ బ్రాంచి ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న బుసిరెడ్డి రవీంద్రరెడ్డి కుమారుడు శంతను కుమార్ రెడ్డి ఇటీవల విడుదలైన టీజీపీఎస్సీ గ్రూప్ వన్ పరీక్షా ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 30వ ర్యాంక్, మల్టీజోన్-2లో 12వ ర్యాంక్ సాధించిన సందర్భంగా కమిషనర్ సుధీర్ బాబు అభినందించారు. ఇలాగే ప్రిపరేషన్ కొనసాగించి యూపీఎస్సీ పరీక్షలలో కూడా ఉత్తీర్ణత సాధించాలి అని ఈ సందర్భంగా కమిషనర్ ఆకాంక్షించారు. టీజీపీఎస్సీ 30వ ర్యాంక్ సాధించిన శంతన్ కుమార్ రెడ్డి కూడా తండ్రి లాగానే డీఎస్పీ అవుతుండటం గమనార్హం..

## చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

• మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**అల్వాల్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** ఎండాకాలంలో ప్రజలకు స్వచ్ఛమైన చల్లటి మంచినీరు ఉచితంగా అందించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు.మల్కాజ్ గిరి చౌరస్తాలో గోగికర్ అరుణ్ కుమార్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంనీ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, మల్కాజ్ గిరి ఇంచార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి, బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, శ్రీనివాస్ ,సీనియర్ నాయకుడు చంద్రశేఖర్, డివిజన్ ప్రెసిడెంట్లు సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, పిట్టల శ్రీనివాస్, శంకర్, ఆలేటి సాయి బాబా,యువరాజ నాయకులు చరంజీత్ గౌడ్, సాయి కిషోర్, సురేష్ సింగ్,సయ్యద్ మబ్బు,పిట్టల నాగరాజు, నిరుగొండ వినయ్, సంజు, నిరుగొండ నరేందర్,మహిళ నాయకులు శారద, నజియా, లక్ష్మి, శారద, తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా జరుపుకుందాం

• మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్



**చేవెళ్ల, ఏప్రిల్ 09(నినాదం న్యూస్):** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారం నిర్వహించాలని మాల మహా నాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్ అన్నారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నినాదం పాత్రికేయునితో మాట్లాడుతూ అంటరాని ప్రజలకు విద్యను అందించడానికి ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసిన మహనీయుడు మా జ్యోతిరావు పూలే అన్నారు. 18 శతాబ్దంలో అంటరానితనం బుసలు కొడుతున్న తరుణంలో సమాజంలోని శుద్ర,అతిశద్ర ప్రజలను అక్షరాసులను చేయడానికి సమరసిల ఉద్యమాలు చేశారు. సమాజంలోని ఆయనను ఎన్నో అవమానాలకు గురి చేశారు. కూడా భార్య కూడా విద్య నేర్పి, వెలివాడలకు పంపించి ఆయా ప్రజలకు అక్షరాలు నేర్పమని చెప్పారు. మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతిని రాష్ట్ర ప్రభుత్వ%శీ% అధికారికంగా నిర్వహించాలని కోరారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి తోడ్పడిన జ్యోతిబాపూలే జయంతిని ప్రతి మండల, గ్రామ కేంద్రాలలో ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా పెట్టాలని అన్నారు. ఆధునిక కాలంలో కూడా ఇంకా అంటరానితనం కొనసాగడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే అన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ సమాన అవకాశాల కోసం ఉదృత ఉద్యమాలు చేయాలన్నారు.

## ఘనంగా రాముల వారి పట్టాభిషేకం

• పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్09,(నినాదం న్యూస్):** ఆ భగవంతుణ్ణి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజల మీద వుండాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఉప్పల్ రామాలయం లో జరిగిన పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెంచిన ధరలు వెంటనే తగ్గించాలి

• సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి తోటపల్లి శంకర్



**జవహర్‌నగర్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** అంతర్జాతీయంగా గ్యాస్ సమరు ధరలు తగ్గుతుంటే భారతదేశంలో పెరగడం విడ్డూరంగా ఉందని బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ధరలను తగ్గించి ఒకేసారి పెంచడంతో పేద ప్రజలు భరించలేరని వెంటనే కేంద్ర ప్రభుత్వం చమురు తగ్గించాలని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి తోటపల్లి శంకర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ చమురు ధరలను పెంచడాన్ని నిరసిస్తూ మహిళ సమైక్య మండల అధ్యక్షురాలు జయమ్మ ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన రహదారిపై గ్యాస్ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ నిత్యవసర ధరలు పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి ప్రభుత్వం హిందువుల పేరుతో పబ్బం గడుపుకోవడమే తప్పితే దేశ ప్రజలకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. పేదలకు తిండి విద్య ఆరోగ్యం దూరం చేయడమే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం పనిచేస్తూ దక్షిణ భారతదేశంలోని వ్యాపారస్తులకు లక్షల కోట్లు కట్టబెట్టడం కోసమే పని చేస్తుందని ప్రశ్నించారు. పెంచిన గ్యాస్ చమురు ధరలు తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూప, ఎల్లయ్య, సత్యం, సాగర్ ,మల్లికా, భారతమ్మ, నగేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శంకర్‌గౌడ్ మృతి పార్టీకి తీరని లోటు



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** సీనియర్ నాయకులు కొమరగౌని శంకర్ గౌడ్ మృతి పార్టీకి తీరని లోటు అని, కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎళ్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బుధవారం శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమరగౌని శంకర్ గౌడ్ మృతి చెందిన విషయం తెలియగానే పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కాజా గూడలో వారి నివాసానికి వెళ్లి శంకర్ గౌడ్ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ గౌడ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, శంకర్ గౌడ్ మృతి చెందడం చాలా బాధకరమైన విషయం అని, ఆయన మరణం తీరని లోటు అని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి మనసారా ప్రార్థిస్తున్నానని, వారికి సద్గతి ప్రాప్తించాలన్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనసారా ఆ భగవంతున్ని ప్రార్థిస్తూన్నానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ గౌడ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంటల మద్దతు ధర విముక్తి చట్టంకై ఐక్య ఉద్యమాలు



**నర్సంపేట, ఏప్రిల్9(నినాదం):** రైతులకు పంట మద్దతు ధర, రుణ విముక్తి చట్టం కోసం ఐక్య ఉద్యమాలు ఉధృతం చేయాలని ఏ ఐకెఎఫ్, జేకేఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు. రైతు సంఘాల ఉమ్మడి సమావేశం పంజాబ్ రాష్ట్రం లోని జలంధర్ పట్టణంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పాలకులు, పెట్టుబడి దారులు, కార్పొరేట్ శక్తుల మూలంగా పంటల ఉత్పత్తి ఖర్చులు పెరిగి పోయాయన్నారు.రైతుల పంటల మద్దతు ధర రుణ విముక్తి చట్టంకై రాజకీయాలక తీతంగా ఐక్య ఉద్యమాలను ఢిల్లీ సరిహద్దు ఉద్యమ తరహాలో అన్ని రాష్ట్రాల్లో ఉధృతం చేయాలన్నారు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర రాక దేశానికి అన్నం పెట్టే రైతన్నలు ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయి ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నూటికి 70% వ్యవసాయ ఆధారిత దేశంగా ఉన్న పాలకవర్గాలు మాత్రం దేశీయ వ్యవసాయానికి రైతాంగానికి కనీస ప్రాధాన్యత ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. పైగా రైతు వ్యతిరేక చట్టాలను రూపొందించి రైతులని దివాలా తీయించి వ్యవసాయాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నదని ఈ క్రమంలో మార్కెట్ వ్యవస్థను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు నూతన మార్కెటింగ్ విధానాన్ని రూపొందించారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయం లాభసాటిగా మారాలంటే ఉత్పత్తి ఖర్చులు తగ్గించి ఉచిత ఉపకరణాల అందించి పంటలకు కనీస మద్దతు ధర రుణ విముక్తి చట్టాలను చేపట్టే విధంగా పాలకుల బుద్ధి మారాలని అందుకోసం చారిత్రాత్మక ఢిల్లీ సరిహద్దుల్లో చేపట్టిన రైతాంగ ఉద్యమం స్ఫూర్తితో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో రాజకీయాలకి అతీతంగా రైతాంగాన్ని ఉద్యమాల్లోకి తీసుకురావాలని ఆ దిశలో ఏఐకేఎఫ్, జెకెఎస్ జాతీయ సమావేశాలు నిర్ణయం తీసుకున్నదని రాబోయే రోజుల్లో ఏకీకృతంగా ముందుకు సాగుతూ దేశవ్యాప్తంగా రైతాంగాన్ని నిర్మాణాత్మక పోరాటాల వైపు మళ్లించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతు వ్యతిరేక చట్టాలను విధానాలను అణిచివేత పద్ధతులను మానుకొని రైతాంగ ఉద్యమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ క్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మే 20న దేశవ్యాప్త గ్రామీణ సమ్మె బందు పిలుపును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు వరికుప్పల వెంకన్న తుకారాం నాయక్ లతో పాటు 15 రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి



**వెల్గటూర్,ఏప్రిల్09(నినాదం న్యూస్):** మండలంలోని జగదేవ్ పేట గ్రామంలో ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.స్థానిక ఎస్సై సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన సంగెపు మహేష్ (40) అనే వ్యక్తి గత సోమవారం జగదేవ్ పేట గ్రామంలోని బంధువుల ఇంటికి శుభకార్యం నిమిత్తం వచ్చాడు. మృతుడు సంగెపు మహేష్కి గత కొన్ని సంవత్సరాలుగా కిడ్స్ వ్యాధితో అనారోగ్యం పాడిన పడ్డాడు.సోమవారం బంధువుల ఇంటికి వచ్చిన మృతుడు మహేష్ బుధవారం తెల్లవారుజామున బహిర్భూమి కోసం గుగ్గిళ్ళ మల్లేశం అనే రైతు వ్యవసాయ భూమి లోని భావి వద్దకు వెళ్ళగా అదే సమయంలో పిట్స్ రావడంతో బావిలో పడి మృతి చెందాడు.మృతిడి భార్య సంగేపు మంగ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## 11న కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**జమ్మికుంట, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** జమ్మికుం ట మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం క్రింద వచ్చిన 233 చెక్కులను హు జూరాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా ఈ నెల11వ తేదీన ఉదయం. 10 గంటలకు హుజూరాబాద్లోని క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేయబడునని జమ్మికుంట తహసిల్దార్ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు అందరూ సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు. కార్యక్రమం అనంతరం భోజన వసతి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి



**మల్యాల, ఏప్రిల్ 9( నినాదం న్యూస్):** మండలంలోని ముత్యంపేట మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మల్యాల పోచయ్య మంగళవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందాడు. స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సందర్శించి నివాళులర్పించారు .అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా నాయకులు దారం ఆదిరెడ్డి ,బత్తిని శ్రీనివాస్ గౌడ్, మేక లక్ష్మణ్ ,మాజీ జెడ్పిటిసి మారంపల్లి లక్ష్మణ్, రామలింగారెడ్డి ,అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, వెంకన్న, తాళ్ల హరినాథ్, మల్యాల మోహన్, గంగాధర్ .తదితరులు ఎమ్మెల్యే వెంటా ఉన్నారు.

## చెక్కు అందజేత



**నూతనకల్ ఏప్రిల్ 9నినాదం న్యూస్:** మండల పరిధిలోని గుండ్ల సింగారం ప్రమాదవశాత్తు గాయపడి అనారోగ్యంతో బాధ పడుతున్న షేక్ సలీమా కుటుంబానికి శ్రీనిధి క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ వారు బుధవారం రూ 25000 చెక్కును తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో పిఎస్సిఎస్ చైర్మన్ నాగం జయ సుధ, శ్రీనిధి ఆర్ఎం శివప్రసాద్, తాసిల్దార్ శ్రీనివాస్, ఎం పీడీవో సునీత, ఏపిఎం రమణాకర్, ఆర్ఎం సతీష్, సీసీ సరస్వతి, సాగర్, పసుల అశోక్, మధుసూదన్ రెడ్డి ,పాల్గొన్నారు.

## కోదాడ వాసి స్వప్నకు గోల్డ్ మెడల్



**కోదాడ,ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణానికి చెందిన కనమర్లపూడి స్వప్న భగవద్గీత పారాయణ పరీక్షలో గోల్డ్ మెడల్ సాధించింది. ప్రతి ఏటా మైసూరులోని శ్రీ గణపతి సచ్చిదానంద అవధూత దత్త పీఠం ఆధ్వర్యంలో నిర్వ హించే భగవద్గీత పారాయణ పరీక్షలో మొదటి ప్రయత్నంలోనే 18 అధ్యాయాలు 700 శ్లోకాలను నిర్విరామంగా పారాయణం చేసి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతాకం గెలుచుకుంది. కాగా నేడు హైదరాబాద్లోని దిండిగల్లో గల దత్త ఆశ్రమం లో శ్రీ సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ తో పాటు సర్టిఫికెట్ ను అందుకున్నారు..

# పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

**- సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



**నేరేడుచర్ల ఏప్రిల్ 09(నినాదం న్యూస్):** అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర భారీగా తగ్గినందున భారతదేశంలో పెట్రోలియం ధరలు తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బుధవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో సిపిఐ ముఖ్య నేతలతో కలిసి పార్టీ సమావేశంలో మాట్లాడుతూ అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతున్నప్పటికీ దేశీయంగా పెట్రోలు, డీజిల్ తదితర పెట్రోలియం ఉత్పత్తుల ధరలను తగ్గించేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోగా మరింతగా పెంచడం విచారకరమని ఆయన అన్నారు. గడచిన నాలుగేళ్లలో మొట్టమొదటి సారిగా ముడిచమురు బ్యారెల్ ధర 65 డాలర్లకు పడిపోయిందని అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్కి మించి సరఫరా జరగడం వల్ల రోజు రోజుకు ముడి చమురు ధరలు తగ్గుతున్నాయని గతంలోనూ అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గినప్పటికీ భారత్ లో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు ఏ మాత్రం తగ్గలేదని ఉత్పత్తి రవాణా ఖర్చులు భారీ స్థాయిలో ఉన్న కారణంగా దేశంగా చమురు ధరలు అధికమవుతున్నాయని పెట్రోలియం, డీజిల్ ధరలను జిఎస్టి పరిధిలోకి తేవాలని తద్వారా లీటరు 50 రూపాయలకే డీజిల్, పెట్రోల్ ప్రజలకు అందుబాటులో ఉంచ వచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

సమావేశానికి రావుల సత్యం అధ్యక్షత వహించగా మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి,పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఉన్నారు.

# ప్రజలలో చైతన్యానికే పోలీస్ ప్రజా భరోసా: ఎస్పీ నరసింహ

**సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి**



**కోదాడ,ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** ప్రజలను చైతన్యం చేసేందుకే పోలీస్ ప్రజా భరోసా లక్ష్యమని ఎస్పీ నరసింహ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని కొమరబండ గ్రామంలో కోదాడ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశిస్తూ ఎస్పీ మాట్లాడుతూ సామాజిక అంశాలు చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కోరారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని పేర్కొన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో వెంటనే సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, రూరల్ సీఐ రజిత రెడ్డి, ఎస్సై అనిల్ రెడ్డి, కళా జాత ప్రదర్శన సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉద్యమ పార్టీ పోరాటంతోనే స్వరాష్ట్ర కాంక్ష సాకారం

- రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి
- హనుమకొండ మాజీ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్



**భీమదేవరపల్లి ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** నాటి తెలంగాణ పోరాటంలో ఎన్నో అవమానాలు, మరెన్నో అవహేళనలు, అడ్డంకులు అన్నింటిని అధిగమించి తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసింది నాటి టిఆర్ఎస్, నేటి టిఆర్ఎస్ పార్టీయేనని హనుమకొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో బుధవారం రోజు వెంకట సాయి గార్డెన్లో పార్టీ మండల అధ్యక్షుడు మండల సురేందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఏప్రిల్ 27న జరిగే ఈ మహాసభకు స్వచ్ఛందంగా తరలిరావాలని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు ప్రజలు 20వేల మందికి తగ్గకుండా జన సమీకరణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, మాజీ ఎంపీపీ సంగ సంపత్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు షరీపోద్దీన్, నాయకులు సల్పల తిరుపతి సదానందం అప్పాని బిక్షపతి మర్రి మల్లేష్ గుడికందుల పూర్ణచందర్,రాజు కండే సుధాకర్ ఎర్రోజు వినయ్ తాళ్లపల్లి కుమార్ అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**



**మల్యాల, ఏప్రిల్ 9( నినాదం న్యూస్):** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని జగిత్యాల జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.బుధవారం మల్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పార్టీ పిలుపుమేరకు పార్టీ మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు పూర్తి అయినా కానీ హామీలు అమలు పరచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. హామీలు నెరవేర్చకపోతే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం మల్యాలకు చెందిన భోగ రామకృష్ణ కేంద్ర మంత్రి బండి సంజయ్ పై అభిమానంతో బిజెపి పార్టీ బూతు అధ్యక్షులకు హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పొన్నం సాయి కుమార్ పార్టీ మాజీ అధ్యక్షుడు నేరెళ్ల శ్రావణ్, బోట్ల ప్రసాద్ ,మాజీ ఎంపీటీసీలు సంగాని రవి, కొల్లూరి గంగాధర్, ముదిగంటి అనిత, రాజిరెడ్డి ,కోకన్వీనర్లు నూలుగొండ సురేష్, కొక్కెర మల్లేష్ యాదవ్ ,కటకం లత, రమ, కెల్లేటి రమేష్ ,కోన శ్రీనివాస్ ,రాచర్ల రామన్న తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**గరిడేపల్లి,ఏప్రిల్ 09(నినాదం న్యూస్):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గడ్డిపల్లి,పొనుగోడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహాశీల్దార్ బండ కవిత ప్రారంభించారు.మంగళ వారం సూర్యాపేట గరిడేపల్లి మండల పరిధిలోని పొనుగోడు, గడ్డిపల్లి గ్రామాల సహకార సంఘాలలో సొసైటీ చైర్మన్ గంట సుధాకర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చి విక్రయించుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న మద్దతు ధర పొందాలని తెలిపారు.ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాకి రూ.2320,బి గ్రేడ్ ధాన్యానికి 2300 చొప్పున చెల్లించటం జరుగుతుందన్నారు.రైతులు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్,ఏఎస్ఓ గోపి కుమార్,వ్యవసాయ శాఖ ఏఈఓ త్రివేణి,సొసైటీ మాజీ చైర్మన్ వీరభద్రయ్య,సొసైటీ డైరెక్టర్లు దొంగరి భద్రయ్య, సెక్రటరి బచ్చు సైదయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మ్యారమా యాడీ విగ్రహ ప్రతిష్టాపన

**- కొలిచిన భక్తులకు కొంగు బంగారం మాకుల క్షేత్రం**

**మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి**



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 09(నినాదం న్యూస్):** మాకుల క్షేత్రంలో కొలువై ఉన్న బావ్ సింగ్ బావ్,శ్రీ వెంకటేశ్వర స్వామి ని గిరిజనలు అధికంగా ఎల్లప్పుడూ దర్శించుకుంటారని,భక్తుల కోరికలను నెరవేర్చే కొంగుబంగారంగా మాకుల క్షేత్రానికి పేరు ఉంది.. మాకుల క్షేత్రంలో నూతనంగా మ్యారమా యాడి విగ్రహాన్ని మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రతిష్టించడం జరిగింది.. నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ పాల్గొని మాట్లాడుతూ... మాకుల క్షేత్రానికి వంద సంవత్సరాల చరిత్ర ఉందని,మాకుల ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి నిధులను కేటాయించమన్నారు.. మాకుల చెరువును మినీ ట్యాంక్ బండ్ గా వచ్చే మాకుల జాతర వరకు ఆ సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు..ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ డైరెక్టర్ మాలోత్ నెహ్రు నాయక్,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి, అభినవ్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్,మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి, పానుగోత్ రాంలాల్,ఐలమల్లు, మెంచు అశోక్ కుమార్, అఫ్జల్, గుగులోత్ రవి నాయక్,అజ్మీరా శ్రీను,వంకుడోత్ రవి, బానోతు నరేష్ నాయక్, సోమన్న గౌడ్, దాస్రు తొట్టి గౌతమ్,పాక శరత్,కాంగ్రెస్ నాయకులు శ్రీపాల్ రెడ్డి, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి,అలవాల ప్రజాపతి,అఫ్జల్,రమేష్ నాయక్,భరత్ నాయక్,ఆలయ ఈవో, కాంగ్రెస్ నాయకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు...

## పెండింగ్ బిల్లులు చెల్లించకుండా వేధిస్తారా

**నాటి సర్పంచులు, అధికారులకు కంగ్రాట్స్**

**కష్టపడి పనిచేసిన సర్పంచులపట్ల పాలకుల వివక్ష**

**లేనిపక్షంలో తగిన గుణపాఠం తప్పదు**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, ఏప్రిల్ 9(నినాదం న్యూస్):** సుస్థిర అభివృద్ధి సాధనలో భాగంగా "గ్రామ పంచాయతీ పురోగతి"లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 6 గ్రామాలు ర్యాంకులు సాధించడం హర్షణీయం. తెలంగాణలో 25 గ్రామ పంచాయతీలు ర్యాంకులు సాధిస్తే వాటిలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని తిమ్మాపూర్, బండపల్లి(చందుర్తి మండలం), గంద్రపల్లి (జమ్మికుంట మండలం), బల్వంతపూర్ (మల్యాల మండలం), రుద్రంగి, ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీలు మెరుగైన ర్యాంకులు సాధించడం సంతోషదాయకం. ఆయా పంచాయతీల అభివృద్ధిలో కీలకంగా పనిచేసిన నాటి సర్పంచులు, అధికారులకు నా అభినందనలు. ఇతర పంచాయతీలు కూడా సుస్థిర అభివృద్ధి సాధన కోసం కృషి చేయాలని కోరారు.అదే సమయంలో పంచాయతీల అభివృద్ధి, ప్రజలక మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అహర్నిశలు కష్టపడిన మాజీ సర్పంచులపట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు తీవ్రమైన నిర్లక్ష్యాన్ని చూపడం సహించరాని విషయం. ప్రజల కోసం అప్పులు చేసి, ఆస్తులమ్మి పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టిన మాజీ సర్పంచులకు ఏళ్ల తరబడి పెండింగ్ బిల్స్ చెల్లించకపోవడం దుర్మార్గం. ఇకనైనా వెంటనే మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా. లేనిపక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మాజీ సర్పంచులు కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పడం తథ్యమన్నారు.

## పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెంపుతో సామాన్యులపై భారం

**జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి**



**జమ్మికుంట, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలపై పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి ప్రజలకు ఆర్థిక నష్టాన్ని భర్తీ చేస్తున్నారని జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి తీవ్రంగా వ్యతిరేకించారు. బుధవారం జమ్మికుంట పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తొమ్మిది సార్లు పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజల పైన ఆర్థిక భారం మోపడం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనమని అన్నారు. దేశంలోని బడా పారిశ్రామికవేత్తలకు బిజెపి ప్రభుత్వం కొమ్ము కాస్తుందని పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వాసు వడ్లూరి డిమాండ్ చేశారు.

## కేంద్రం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి : సిపిఐ డిమాండ్



**గరిడేపల్లి ఏప్రిల్ 09 ( నినాదం న్యూస్ ):** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పెంచిన ధరలకు నిరసనగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో నిరసన వ్యక్తం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రం చెప్పే మాటలు చేసే విధానాలు పొంతన లేకుండా ఉన్నాయని నిత్యవసర ధరలు పెరిగి ప్రజలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య,కొండూరు వెంకటరెడ్డి,షేక్ నబి సాహెబ్, ఈద చిన్న భద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ నిర్వహణపై అవగాహన




**చింతపల్లి, ఏప్రిల్ 9 ( నినాదం న్యూస్):** మండలంలోని హెూమంతాలపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు పోలీస్ స్టేషన్ నిర్వహణ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. రమేష్ మండల విద్యాధికారి నీరుడు అంజయ్య పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థులకు పోలీస్ స్టేషన్ నిర్వహణ పట్ల అవగాహన కల్పించాలని ఎస్సై భీమనమోని యాదయ్యను కోరారు. ఈ సందర్భంగా ఎస్సై భీమనమోని యాదయ్య , కానిస్టేబుల్ ముసిని శివ , తదితరులు పోలీస్ స్టేషన్ లో ఉన్న రిసెప్షన్, 100 కాల్ డయల్, తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి నాగరాజు, ప్రేమలత, జయశ్రీ, సంధ్య, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నిద్రమాత్రలకు బదులుగా ఆ పండ్లు..?



ఈ మధ్య సోషల్ మీడియాలో ఒక కొత్త ట్రెండ్ వైరల్ అవుతోంది. రాత్రి పడుకునే ముందు అరటిపండు తినడం వల్ల నిద్ర బాగా పడుతుందని అరటిపండులో పొటాషియం, మెగ్నీషియం, ట్రిప్టోఫాన్ వంటి పోషకాలు ఉండడమే దీనికి కారణమని చెబుతున్నారు. ఈ పోషకాలు శరీరాన్ని రిలాక్స్ చేసి, నిద్రను మెరుగుపరుస్తాయని అంటున్నారు. కానీ, ఇది నిజంగా పని చేస్తుందా? నేషన మెడిసిన్ నుంచి వచ్చిన ఒక అధ్యయనం దీనిపై ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం..

**అరటిపండు ఎలా సహాయపడుతుంది?**

అరటిపండులోని ట్రిప్టోఫాన్ అనే పదార్థం శరీరంలో సెరోటోనిన్, మెలటోనిన్‌గా మారి నిద్రకు సహాయపడుతుందని చెబుతారు. అలాగే, పొటాషియం, మెగ్నీషియం కండరాలను సడలించి, ఒత్తిడిని తగ్గిస్తాయి. ఈ కారణాల వల్ల చాలా మంది రాత్రి అరటిపండు తింటే నిద్ర లోతుగా, హాయిగా వస్తుందని నమ్ముతారు.

**అధ్యయనం ఏం చెప్పింది?**


నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, అరటిపండు తినడం వల్ల కొంత మేరకు ప్రయోజనం ఉంటుందని, కానీ అది అందరికీ ఒకేలా పని చేయదని తేలింది. ఆహారపు అలవాట్లు, నిద్ర వాతావరణం, వ్యక్తిగత జీవనశైలి వంటివి నిద్ర నాణ్యతను ఎక్కువగా ప్రభావితం చేస్తాయట. కొందరికి అరటిపండు తినడం వల్ల స్వల్పంగా ఉపయోగం ఉండొచ్చు, కానీ ఇది నిద్రమాత్రల్లా అద్భుతంగా పని చేస్తుందని చెప్పలేమని నిపుణులు అంటున్నారు. కొందరికి ఇది మానసికంగా సంతృప్తినిచ్చే "ప్లసీబో ఎఫెక్ట్" కావచ్చని కూడా వారు సూచిస్తున్నారు.

**అరటిపండు తినాలా? వద్దా?**

అరటిపండు ఆరోగ్యకరమైన ఆహారం అనడంలో సందేహం లేదు. రాత్రి తినడం వల్ల ఎటువంటి హాని లేనప్పటికీ, దీన్ని నిద్ర సమస్యలకు పరిష్కారంగా పూర్తిగా ఆధారపడకూడదు. మీరు ఇప్పటికే మంచి నిద్ర అలవాట్లు పాటిస్తుంటే, అరటిపండు ఒక చిన్న అదనపు ప్రయోజనం ఇవ్వొచ్చు. కానీ రాత్రంతా ఫోన్ చూసి, ఒత్తిడితో ఉండి, కేవలం అరటిపండు తింటే నిద్ర పడుతుందనుకుంటే అది అంత సులభం కాదు.

**మంచి నిద్రకు ఇది ముఖ్యం..**

అరటిపండు రాత్రి తినడం ఒక ఆసక్తికరమైన ఆలోచన, కానీ అది అందరికీ సరిపడే సమాధానం కాదు. మంచి నిద్ర కోసం సమతుల ఆహారం, క్రమం తప్పని షెడ్యూల్, ఒత్తిడి లేని మనసు చాలా ముఖ్యం. మీరు ఈ ట్రెండ్‌ను ప్రయత్నించాలనుకుంటే, ఒకసారి ట్రై చేసి చూడండి. దీని వల్ల ప్రయోజనాలే తప్ప సైడ్ ఎఫెక్ట్స్ ఏమీ ఉండవని నిపుణులు సూచిస్తున్నారు.



## శరీరంలో చెడుకొలెస్ట్రాల్ కరిగిపోవాలంటే...

**శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పేరుకుపోతే దాని పరిణామాలు మనకు తెలియకుండానే మన ఆరోగ్యంపై పడుతుంది. దీంతో బయట ఆరోగ్యంగా కనిపిస్తున్నప్పటికీ శరీరంలోపల కొన్ని ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంటుందని ఆరోగ్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ కొలెస్ట్రాల్‌లో రెండు రకాలుగా ఉంటుంది. కొలెస్ట్రాల్ రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి మంచి కొలెస్ట్రాల్, మరొకటి చెడు కొలెస్ట్రాల్. చెడు కొలెస్ట్రాల్‌ని %హాఖా% అంటారు. ఇది రక్తనాళాలలో అడ్డుపడి రక్తాన్ని గుండెకి చేరకుండా చేస్తుంది. దీని వల్లే గుండె పోటు, స్ట్రోక్ వంటి సమస్యలొస్తాయి. అందువల్లే శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించే కొన్ని ఆహారాలను తీసుకోవటం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం...**

**బీన్స్:**బీన్స్‌లో ఫైబర్, మొక్కల ఆధారిత ప్రోటీన్ ఎక్కువగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ కరిగించడంతో పాటు బరువు అదుపులో ఉంచుతాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. మీ డైట్‌లో బీన్స్, చిక్కుళ్ళు, టోఫు వంటి ప్లాంట్ బేస్డ్ ప్రోటీన్ తీసుకోవడం కూడా మంచిది. దీని వల్ల ప్రోటీన్ బాడీకి అందుతుంది. ప్రోటీన్ కారణంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది.

**ఓట్స్:**ఓట్స్‌లో సాల్యుబుల్ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఈ ఓట్ మీల్ తీసుకోవడం ద్వారా చెడు కొలెస్ట్రాల్ కరిగించుకోవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఫైబర్ కొలెస్ట్రాల్‌ని కరిగించి బయటికి పంపుతుంది. ఇందుకోసం పీచుపదార్థాలు తీసుకుంటే గుండెకి మంచిది. ఓట్స్‌ని చాలా రకాలుగా తీసుకోవచ్చు. మసాలా ఓట్స్, పాలతో కలిపి తీసుకోవచ్చు.

**గింజలు:** బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, పిస్తా వంటి గింజల్లో ఫైబర్ మెండుగా ఉంటాయి. ఎల్డీఎల్ కొలెస్ట్రాల్ కరిగించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. బరువు అదుపులో ఉంచుతాయి.

**వంకాయ, బెండకాయ:**

వంకాయ, బెండకాయల్లో కేలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. వీటిలోని సాల్యుబుల్ ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుం ది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**వెజిటేబుల్ ఆయిల్:**

చెడు కొలెస్ట్రాల్ కరగాలంటే పొద్దుతిరుగుడు, కనోలా, సఫోలా ఆయిల్ వాడటం మంచిది. ఇవి చెడు కొలెస్ట్రాల్ తగ్గించి గండెను ఆరోగ్యంగా ఉంచుతాయి.

**సోయా:**

సోయా పాలు, సోయా బీన్స్, టోఫు వంటి సోయా ఉత్పత్తుల్లో మొక్కల ఆధారిత ప్రోటీన్, ఫైబర్ మెండుగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో దోహదపడుతాయి.

**పండ్లు:**

యాపిల్, గ్రేప్స్, స్ట్రాబెర్రీ, నిమ్మ, నారింజ, బత్తాయి వంటి పండ్లలో పెక్టిన్ ఉంటుంది. ఇది సాల్యుబుల్ ఫైబర్. ఇది చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది.

**కొవ్వు చేపలు:**

సాల్మోన్, మాకరెల్, ట్యూనా వంటి కొవ్వు చేపల్లో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ కరిగించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. మెదడును చురుగ్గా మారుస్తాయి. సాల్మన్ చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇందులో హెల్దీ ఫ్యాట్స్ చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. దీంతో పాటు ట్రై గ్లిజరైడ్స్ స్థాయిలు తగ్గుతాయి.

**బార్లీ:**

బార్లీలో ఫైబర్ మెండుగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ కరిగించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

## వేసవిలో ఖర్బూజ తినడం ఆరోగ్యానికి మంచిదేనా..?

ఖర్బూజను కొన్ని ప్రాంతాల్లో సీతాఫలం అని కూడా పిలుస్తారు. ఇది వేసవిలో ఎక్కువగా కనిపించే తీపి రుచిగల పండు. ఇది శరీరానికి తేమను అందిస్తుంది. చాలా మందికి ఇష్టమైన ఈ పండు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే కొంతమంది విషయంలో దుష్ప్రభావాలు కలిగించవచ్చు. శరీర పరిస్థితిని బట్టి లాభాలు, నష్టాలు ఉంటాయి. ఖర్బూజలో నీరు దాదాపు 90 శాతం ఉంటుంది. వేసవిలో ఇది శరీరాన్ని చల్లబరచడం, హైడ్రేట్ చేయడంలో సహాయపడుతుంది. వడదెబ్బలు, శరీరంలో నీరు తగ్గిపోవడం లాంటి సమస్యలను తగ్గించడంలో ఇది ఉపయోగపడుతుంది. ఈ పండులో విటమిన్ సి, విటమిన్ ఎ, బీటా కెరోటిన్, పొటాషియం, ఫోలేట్ ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.



చర్మం ఆరోగ్యంగా ఉండటానికి, గుండె పనితీరు బాగా ఉండటానికి కూడా సహాయపడతాయి. ఖర్బూజలో ఫైబర్ బాగా ఉంటుంది. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం ఇస్తుంది. ప్రేగు కదలికలు సజావుగా జరిగేలా చేస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ బాగుపడుతుంది. ఈ పండులో కొవ్వు తక్కువగా ఉంటుంది. కానీ తినగానే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీనివల్ల అధిక ఆహారం తినకుండా నియంత్రణ సాధించవచ్చు. బరువు తగ్గాలనుకునే వారికి ఇది సరైన ఆహారంగా మారుతుంది. ఈ పండులో ఉన్న యాంటీఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్ శరీరంలోని సెల్‌లను రక్షిస్తాయి. చర్మం మెరుస్తుంది.. కంటి దృష్టి బలంగా ఉంటుంది. వయసు పెరిగే వేళల్లో వచ్చే మార్పులను కొంత వరకు అడ్డుకుంటాయి. ఖర్బూజలో గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉండకపోవచ్చు. కాబట్టి దీన్ని ఎక్కువగా తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంటుంది. మధుమేహం ఉన్నవారు ఖర్బూజ తినే ముందు డాక్టర్ సూచన తీసుకోవడం మంచిది. అతిగా తినడం వల్ల ఉబ్బరం, తరచుగా మూత్ర విసర్జన వంటి ఇబ్బందులు రావచ్చు. రాత్రిపూట తింటే ఎక్కువసార్లు లేచి బాత్‌రూమ్‌కు వెళ్లే అవకాశం ఉంటుంది. అందుకే సరిపడినంత మాత్రమే తినడం మంచిది. కొన్ని సందర్భాల్లో నోరులో, గొంతులో కొద్దిపాటి దురద రావచ్చు. అలాంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆపేయాలి.

## మార్కెట్

### స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో భారత్ రికార్డు.. ఐఫోన్ల వాటా ఎంతంటే?



భారతదేశంలో గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 54 శాతం పెరిగాయి. ఈ వృద్ధి వరల్డ్ వాల్యూ చైన్‌లో భారతదేశానికి సంబంధించిన ఏకీకరణను ప్రతిబింబిస్తుందని, అలాగే భారీ ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని కేంద్ర మంత్రి వైష్ణవ్ తెలిపారు. భారతీయ ఎంఎస్‌ఎంఈలు ఇప్పుడు ప్రపంచంలో కీలకంగా మారుతున్నాయని వివరించారు. దేశీయ ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. భారతదేశ ఎగుమతుల పెరుగుదలకు ప్రధానంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎల్‌ఐ స్కీమ్ ప్రధానం కారణమని ఆయన పేర్కొన్నారు. పీఎల్‌ఐ స్కీమ్ వల్ల స్థానిక ఉత్పత్తిని గణనీయంగా పెరిగిందని వివరించారు. ముఖ్యంగా భారతదేశం దిగుమతి చేసుకున్న స్మార్ట్‌ఫోన్‌లపై ఆధారపడటాన్ని తగ్గించడంలో సహాయపడింది. ప్రస్తుతం భారతదేశంలో అమ్ముడవుతున్న స్మార్ట్‌ఫోన్‌లలో దాదాపు 99 శాతం దేశీయంగా తయారవుతున్నాయని తెలిపారు. ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ అంచనాలు 2025 ఆర్థిక సంవత్సరంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 20 బిలియన్ యూఎస్ డాలర్లకు చేరుకుంటాయని అంచనా వేస్తున్నారు. అయితే తుది సంఖ్య ఈ అంచనాను సులభంగా అధిగమించింది. దీన్ని బట్టి ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీలో భారతదేశ పాత్రను అర్థం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో యాపిల్ అగ్రస్థానంలో ఉంది. మొత్తం షిప్‌మెంట్‌లలో దాదాపు 70 శాతం వాటాతో అగ్రగామిగా ఉంది. ముఖ్యంగా తమిళనాడులోని ఫాక్స్‌కాన్ సౌకర్యం ఒక ప్రధాన ఎగుమతి కేంద్రంగా మారింది. భారతదేశం నుంచి ఎగుమతైన ఐఫోన్ షిప్‌మెంట్‌లలో దాదాపు సగం ఎగుమతులు ఫాక్స్‌కాన్ నుంచే ఎగుమతయ్యాయి. అలాగే ఈ ఎగుమతులు సంవత్సరానికి 40 శాతం వృద్ధిని నమోదు చేస్తుంది. అలాగే టాటా ఎలక్ట్రానిక్స్ కూడా స్మార్ట్‌ఫోన్ రంగంలో తన మార్క్‌ను చూపిస్తుంది. కర్ణాటకలోని విస్ట్రాన్ సౌకర్యంలో దాని వాటా, పెగాట్రాన్ తమిళనాడు యూనిట్‌లో 60 శాతం వాటా భారతదేశంలో ప్రధాన ఐఫోన్ తయారీదారుగా దాని స్థానాన్ని బలోపేతం చేసుకున్నాయి.

## అమెరికాకు చైనా బిగ్ షాక్..

ప్రపంచ దేశాలపై సుంకాల మోత మోగించిన అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. బుధవారం(ఏప్రిల్ 9) నుంచి భారత్, చైనాపై ట్రంప్ విధించిన టారిఫ్‌లు అమల్లోకి వచ్చాయి. అమెరికా దేశ వాణిజ్య లోటును తగ్గించడం, అమెరికన్ పరిశ్రమలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఏకంగా 180 దేశాలపై సుంకాలు విధించారు ట్రంప్. ఇక అనుకున్న దానికంటే భారత్‌పై ఎక్కువగానే సుంకాల మోత మోగించారు. ఈ నేపథ్యంలోనే అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదిరింది. తన హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో చైనా వస్తువులపై విధించిన సుంకాలు 104 శాతానికి చేరాయి. బుధవారం(ఏప్రిల్ 9) నుంచి అమలులోకి రానున్నాయి. ఇటీవల చైనా కూడా అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34శాతం అదనపు సుంకం విధించింది. దీంతో ట్రంప్.. ఏప్రిల్ 8లోగా చైనా తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. ఇచ్చిన గడువులోగా చైనా స్పందించకపోవడంతో తాను చెప్పినట్లుగానే అదనంగా మరో 50 శాతం సుంకాలు పెంచుతున్నట్లు అమెరికా ప్రకటించింది. చైనా టారిఫ్‌పై ట్రంప్ మాట్లాడుతూ ఇవన్నీ శాశ్వత సుంకాలన్నారు. తగ్గించే చర్చలు జరుపుతామన్నారు అమెరికా అధ్యక్షుడు. టారిఫ్‌లపై మొండి వైఖరి లేదన్నారు. మరోవైపు డొనాల్డ్ ట్రంప్ విధించిన 104 శాతం సుంకాలకు ప్రతిగా చైనా కూడా అమెరికా వస్తువులన్నింటిపై 84 శాతం అదనపు సుంకాలను విధించింది. ఏప్రిల్ 10 నుండి అమెరికా నుండి వచ్చే వస్తువులపై ఈ అదనపు సుంకాలు విధించడం జరుగుతుందని చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ చెప్పిందని



వార్తా సంస్థ రాయిటర్స్ పేర్కొంది. గతంలో ప్రకటించిన 34 శాతం నుండి బీజింగ్ ప్రతీకార సుంకం రేటు పెంచింది. చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ 12 అమెరికన్ సంస్థలను దాని ఎగుమతి నియంత్రణ జాబితాలో చేర్చినట్లు ప్రకటించింది. అదే సమయంలో 6 అమెరికన్ సంస్థలను దాని విశ్వసనీయ సంస్థ జాబితాలో చేర్చింది. ఈ ప్రకటన వెలువడిన వెంటనే, అమెరికా స్టాక్ ఇండెక్స్ ఫ్యూచర్స్ కూడా భారీగా పతనమైనట్లు సమాచారం. ట్రంప్ చైనాపై 104 శాతం సుంకాలను విధించిన ఒక రోజు తర్వాత ఇది జరిగింది. అదనపు సుంకాలు ఏప్రిల్ 9 బుధవారం నుండి వసూలు చేయడం జరుగుతుందని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ తెలిపారు. తన పరస్పర సుంకాలకు చైనా ప్రతీకార చర్యగా ట్రంప్ ఈ చర్య తీసుకున్నారు. మంగళవారం అధ్యక్షుడు 100 శాతానికి మించి సుంకాలను అమలు చేయడానికి ముందు చైనా నుండి ప్రతిస్పందన కోసం ఎదురు చూస్తున్నానని చెప్పారు. చైనా, అమెరికా మధ్య ఈ సుంకాల యుద్ధం ఇప్పుడు మరింత తీవ్రమైంది. రెండు దేశాలు ఒకదానికొకటి "టైట్-ఫర్-టాట్" విధానాన్ని అవలంబిస్తున్నాయి, ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతోంది. ఇక ఇవాళ్టి నుంచి భారత్ నుండి అమెరికాకు ఎగుమతయ్యే వస్తువులపై 26 శాతం ఎగుమతి సుంకాలు అమలులోకి రానున్నాయి. ప్రస్తుతం అమెరికా ఉత్పత్తులపై 52 శాతం వరకు సుంకాలు విధిస్తోంది భారత్. దీంతో 26 శాతం రేటుతో రెసిప్రొకల్ టారిఫ్‌ను విధించారు ట్రంప్.. ప్రస్తుతం అమెరికాతో వాణిజ్య ఒప్పంద చర్చలు జరుపుతుంది విదేశాంగ శాఖ. ఇవి ఈ ఏడాది చివరికి ఫలప్రదం అయ్యే అవకాశముంది. ట్రంప్ టారిఫ్‌లు భారత ఎగుమతులపై కొంత ప్రభావం చూపినప్పటికీ, దేశ ఆర్థిక వ్యవస్థపై పెద్దగా నష్టం ఉండకపోవచ్చని భావిస్తున్నారు నిపుణులు.

## ఆరోగ్య బీమాతో ఆర్థిక ధీమా..

సాధారణంగా 20 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వయసులో ఆరోగ్య బీమాను తీసుకోవడం ప్రారంభించాలి. చిన్న వయస్సులో ఎక్కువ కవరేజ్ ఎంచుకోవడం వల్ల ఎక్కువ వయస్సులో పెద్ద బీమా మొత్తం లభిస్తుంది. రెగ్యులర్ చెకప్ లు, టీకాలు, వెల్నెస్ బెనిఫిట్లను అందించే ప్లాన్లను తీసుకోవాలి. చాలా సంస్థలు ఎన్సీబీని అందిస్తాయి. అంటే ప్రతి క్లెయిమ్ రహిత సంవత్సరానికి మీ బీమా మొత్తం పెరుగుతూ ఉంటుంది. కాలక్రమీణా ఎక్కువ ప్రయోజనాలను పొందటానికి ఇది మంచి మార్గం.

**30 నుంచి 40 ఏళ్లకు..**

30 ఏళ్ల నుంచి 40 ఏళ్లలోకి అడుగుపెట్టేసరికీ బాధ్యతలు పెరుగుతాయి. వివాహం, పిల్లలు కారణంగా ఖర్చులు ఎక్కువవుతాయి. ఈ సమయంలో ఆరోగ్య బీమా పాలసీ తీసుకునేటప్పుడు కొన్ని విషయాలను పరిశీలించాలి. వ్యక్తిగత పాలసీలకు బదులుగా భార్య, పిల్లలకు కలిపి ఒకే బీమాను అందించే ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్ ఎంచుకోవాలి. ఈ పాలసీలు ఇంకా నిర్ధారణ కాని వ్యాధు లకు కూడా కవరేజీ అందిస్తాయి. ప్రినేటల్,




ప్రసవా నంతర ఖర్చులు, డెలివరీ ఖర్చులు, నవజాత శిశువులకు టీకాలు వేసి పాలసీలను తీసు కోవాలి. క్యాన్సర్, గుండె జబ్బులు, మూత్రపిండాల వైఫల్యం తదితర వాటికి ఒకేసారి చెల్లింపులను అందించే యాడ్ ఆన్ లను పరిగణించాలి. కీమోథెరపీ, డయాలసిస్ వంటి డేకేర్ చికిత్సలు, ఔట్ పేషెంట్ విభాగం (ఓపీడీ) ఖర్చులను కవర్ చేసే పాలసీని తీసుకోవాలి. కొన్ని పాలసీలు మధ్యంతర కాలంలో, పునరుద్దరణ సమయంలో కొత్త సభ్యులను చేర్చుకునే అవకాశం కల్పిస్తాయి.

**40 నుంచి 50 ఏళ్ల వయసులో..**

సాధారణంగా 40 నుంచి 50 ఏళ్లకు మధ్య వయస్సుగా పరిగణిస్తారు. ఈ సమయంలో హైపర్ టెన్సన్, దయాబెటీస్, గుండె వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంది. వీటి కవరేజీ పాలసీలను తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య చికిత్సలు ఖరీదుగా ఉంటాయి. కాబట్టి అధిక మొత్తం బీమా మొత్తం కలిగిన పాలసీని ఎంపిక చేసుకో వాలి. చాలా బీమా సంస్థలు వార్షిక ఆరోగ్య పరీక్షలు, వెల్నెస్ ప్రోత్సాహకాలను అందిస్తాయి.

**ఉద్యోగ విరమణ తర్వాత..**

బీమా సంస్థలు 60 ఏళ్లు పైబడిన వ్యక్తుల కోసం ప్రత్యేక పాలసీలను అందిస్తాయి. వయస్సు సంబంధిత వ్యాధు లను కవర్ చేస్తాయి. కవరేజీలో ఇంటెన్సివ్ కేర్, అవయవ మార్పిడి ఉండేలా చూసుకోవాలి. పాలసీదారులు ఎటువంటి సహ చెల్లింపులు, గది అద్దె పరిమితులు లేని పాల సీల కోసం వెతకాలి. వైద్య సంరక్షణ అందుబాటులో ఉండే లా చూసుకోవడానికి తక్కువ వెయిటింగ్ పిరియడ్ ఉన్న పాలసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

### ఇకపై ప్రపంచంలో ఎక్కడ చూసినా

## మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లే..!



టెక్ దిగ్గజం ఆపిల్ కంపెనీ తన ఐఫోన్ ఉత్పత్తిని భారతదేశానికి మారుస్తూ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోంది. 2025 చివరి నాటికి ప్రతి నాలుగు ఐఫోన్‌లలో ఒకటి భారత్‌లో తయారవుతుందని అంచనా. ఈ నిర్ణయం వెనుక అమెరికా చైనా ఉత్పత్తులపై విధించిన 54% టారిఫ్‌లను నివారించే ప్రయత్నం ఉందని వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదించింది. ఈ మార్పు భారత ఆర్థిక వ్యవస్థకు ఊపిరి పోసే అవకాశం ఉన్నప్పటికీ, అనేక సవాళ్లు సైతం ముందున్నాయి. ఆపిల్ కంపెనీ భారత్‌లో ఐఫోన్ ఉత్పత్తిని విస్తరించడం వల్ల 2025 ఆర్థిక సంవత్సరంలో 6 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇందులో 2 లక్షల ఉద్యోగాలు ఫాక్స్‌కాన్, పెగాట్రాన్ వంటి సరఫరాదారుల వద్ద నేరుగా లభిస్తాయి. అంతేకాకుండా, లాజిస్టిక్స్, కాంపోనెంట్ తయారీ, రిటైల్ రంగాల్లో మరో కొన్ని లక్షల పరోక్ష ఉద్యోగాల సృష్టి జరుగుతుంది. ఇది భారత్‌లో నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారత్‌లో ఐఫోన్ ఎగుమతులు 2024 ఆర్థిక సంవత్సరంలో రూ. 1.2 లక్షల కోట్లుకు చేరుకునే అవకాశం ఉందని, ఇది సాంప్రదాయ టెక్స్‌టైల్ ఎగుమతులను మించి భారత ఎగుమతి ఆదాయాన్ని వైవిధ్యీకరణ చేస్తుందని నివేదికలు సూచిస్తున్నాయి. జనవరి 2025లో భారత్‌లో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు రూ. 250 బిలియన్‌తో గరిష్ట స్థాయికి చేరాయని బిజినెస్ స్టాండర్డ్ నివేదించింది. ఆపిల్ ఐఫోన్ విక్రేతలు భారత ఎగుమతుల్లో 70% వాటాను కలిగి ఉన్నారు, ఇందులో ఫాక్స్‌కాన్ తమిళనాడు యూనిట్ దాదాపు సగం ఎగుమతులకు దోహదపడింది. భారత ప్రభుత్వం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ద్వారా ఆపిల్‌కు ఆర్థిక ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సరఫరా గొలుసు డిజిటలైజేషన్, కార్మికుల శిక్షణలను అందిస్తోంది. ఈ స్కీమ్ ద్వారా భారత్‌లో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2024 ఆర్థిక సంవత్సరంలో 42% వృద్ధి చెంది 15.6 బిలియన్‌కు చేరాయని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించింది. ఈ వృద్ధి భారత్‌ను స్మార్ట్‌ఫోన్ తయారీలో చైనా తర్వాత రెండో అతిపెద్ద దేశంగా నిలిపింది. చైనా దాదాపు రెండు దశాబ్దాలుగా ఆపిల్ ఉత్పత్తి కేంద్రంగా ఉంది. అయితే, చైనాలో కార్మిక వ్యయాలు నెలకు %వి%600 దాటగా, భారత్‌లో వి150-వి300 మధ్య ఉండటం వల్ల ఆపిల్‌కు భారత్ ఆకర్షణీయంగా మారింది. చైనాలో కార్మిక వ్యయాలు పెరగడానికి పలు కారణాలు ఉన్నాయి: పెరిగిన వేతనాలు: గత దశాబ్దంలో చైనాలో తయారీ కార్మికుల వేతనాలు రెట్టింపు అయ్యాయి. కనీస వేతనాల పెంపు, నైపుణ్య కార్మికుల డిమాండ్ ఇందుకు కారణం. నగరీకరణ: షాంఘై, గ్వాంగ్‌డాంగ్ వంటి పారిశ్రామిక కేంద్రాల్లో జీవన వ్యయం పెరగడం వల్ల వేతనాలు పెరిగాయి. వృద్ధాప్య జనాభా: చైనాలో జనాభా వృద్ధాప్యం వల్ల కార్మిక శక్తి తగ్గుతోంది, దీనివల్ల వేతనాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ విధానాలు: కఠినమైన కార్మిక చట్టాలు, పర్యావరణ నిబంధనలు, మౌలిక సదుపాయాల పెట్టుబడులు తయారీ వ్యయాన్ని పెంచాయి. ఈ కారణాల వల్ల చైనా కంటే భారత్, వియత్నాం వంటి దేశాలు తక్కువ వ్యయంతో తయారీకి ఆకర్షణీయంగా మారాయి. అదనంగా, చైనా కఠినమైన కోవిడ్-19 విధానాలు, భౌగోళిక రాజకీయ ఒత్తిళ్లు కూడా ఆపిల్‌ను భారత్ వైపు చూసేలా చేశాయి. ఆపిల్ మాత్రమే కాదు, లెనోవో తన ల్యాప్‌టాప్ ఉత్పత్తిని మూడేళ్లలో పూర్తిగా భారత్‌కు తరలించాలని ప్లాన్ చేస్తోంది.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కేంద్రం కుట్రలను తిప్పి కొడదాం
- కేంద్రం రాజ్యాంగ సవరణ ప్రయత్నాల వల్ల రిజర్వేషన్లకు ముప్పు
- అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచి కుల, మతాల మధ్య చిచ్చు పెట్టడమే బిజెపి ఎజెండా






**సుల్తానాబాద్, ఎప్రిల్ 09 (నినాదం న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం అని పె ద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారా వు స్పష్టం చేశారు.జై బాపు, జై భీమ్,జై సంవిధా న్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాం గ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు పెద్ద పల్లి జిల్లా ఎలిగేడు మండలం ర్యాకల్ దేవుపల్లి గ్రామం నుండి రాములపల్లె గ్రామం వరకు బుధ వారం సాయంత్రం కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు.అనంతరం ఆయన మాట్లా డుతూ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ ఎంతో శ్రమకూర్చి రచించిన రాజ్యాంగం వ ల్లనే ఇప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. పెద్ద పెద్ద కుబేరులకాసేందుకే రాజ్యాంగ సవరణకు కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు. వీటిని తిప్పి కొట్టే బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని పిలుపు నిచ్చారు. ఇందుకోసం ఏఐసీసీ అగ్రనేత చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు ప్రజలు, ముఖ్యంగా అనగారి న వర్గాలు మద్దతు ఇవ్వాలని కోరారు. కుబేరుల నుండి నల్లధనం వెలికి తీస్తామని హామీ ఇచ్చి బి జెపి మాట నిలుపుకోలేదని, వారికి నల్లధనాన్ని వైట్ మనీ గా చేసుకునే ఛాన్స్ ఇచ్చారని చెప్పా రు. అలాగే జన్ దన్ బ్యాంకు ఖాతాలల్లో డబ్బు లు జమ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నయా పైసా వేయలేదని పేర్కొన్నారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపు కోవడమే బిజెపి విధానమని చెప్పారు. కోట్లల్లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ దిశగా కనీసం ఆలోచనలు కూడా చేయ డం లేదని అన్నారు. గతంలో కేంద్రంలో అధికా రంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతోమంది పేదల కడు పులు నింపుతున్నదని అన్నారు. రాష్ట్రంలో నిధు ల కొరత ఉన్నప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమా లను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. కేంద్రం కుట్రలను ప్రజలకు వివ రించి చెప్పేందుకు వారిని చైతన్యవంతులుగా చేసేం దుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గ్రా మ గ్రామాన పాదయాత్ర చేపట్టాలని నిర్దేశించారని చెప్పారు.కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహంకు వసతుల కల్పన

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, ఏప్రిల్ 09(నినాదం న్యూస్):**
ఓదెల మండలంలో ఆకస్మికంగా తహసిల్దార్ కార్యాలయం,బీసీ బాలుర వసతి గృహం పరిశీలించిన జిల్లా కలెక్టర్పెద్దపల్లి రూరల్,ఏప్రిల్-09(నినాదం): ఓదెల మండలంలోని బీసీ బాలుర వసతి గృహంలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష ఓదెల మండలంలో ఆకస్మికంగా తహసిల్దార్ కార్యాలయం,బీసీ బాలుర వసతి గృహం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ, తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ భూ,సమస్యల పరిష్కారానికి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని,ధరణి దరఖాస్తుల పెండింగ్ ఉంచకుండా చూడాలని అన్నారు.బిసి బాలుర వసతి గృహంలో 9 లక్షల రూపాయలతో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు.వసతి గృహంలో డోర్స్,కిటికిలు,టాయిలెట్స్, విద్యుత్ మరమ్మత్తు పనులు, పేయింటింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు.వసతి గృహంలో షెడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ సునీత,ఏఈ జగదీష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మంథని టౌన్ ఏప్రిల్ 09 (నినాదం న్యూస్)** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , యువ నాయకులు శ్రీను బాబు ఆదేశాల మేరకు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు జంజర్ల శైలందర్ ఆధ్వర్యంలో బుధవారం మంథని పట్టణంలోని క్యాంప్ కార్యాల యంలో ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసిశు భాకాంక్షలుతెలిపారు.అనంతరం మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లకు బ్రెడ్ ,పండ్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, ఆర్టిఏ మెంబెర్ మంథని సురేష్, మాజీ ఐఎన్టియుసి జాతీయ నాయకులు పేరావేన లింగయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్,ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, దొరగార్ల శ్రీనివాస్, పెరుగు తేజ ,రాధారపు నితీష్,నల్ల రాజశేఖర్,శీలం ఈశ్వర్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ. సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంచిక దేవేందర్ యాదవ్ ,నాగుల రాజయ్య పాల్గొన్నారు.

## విద్యారంగంలో మనువాద భావా జాలానికి వ్యతిరేకంగా పోరాడుదాం



**చెన్నూర్ ఏప్రిల్ 9 ( నినాదం న్యూస్ ):**
చెన్నూర్ పట్టణ కేంద్రంలోని కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఉస్మానియా క్రాంతి ధార కామ్రేడ్ జార్జ్ రెడ్డి 53 వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు పి.సికిందర్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో మతోన్మాదానికి ,మహిళలపై లైంగిక దాడులకు వ్యతిరేకంగా పిడికిలి బిగించి పోరాడిన విప్లవ విద్యార్థి నాయకులు కామ్రేడ్ జార్జి రెడ్డి క్యాంపస్ లో జరుగుతున్న అన్యాయాలను లంపెన్ గుండాల దాడులను ఎదిరించాడు అన్నారు సమాజ స్థాపనకు ఉద్యమిస్తున్న జార్జి రెడ్డి ఎదుగుదలని జీర్ణించుకోలేని మతోన్మాద గుండాలు హత్య చేశారన్నారు ఆయన ఆశయాల సాధనకై పోరాడాలని,అమరత్వాన్ని.స్మరించుకుంటూ, జరుగు వర్ధంతి సభలను జయప్రదం చేయాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాహుల్, రవికిరణ్, స్నేహ, రవళి, లక్ష్మి, పూజ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు సకాలంలో అందించాలి

### -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 9(నినాదం న్యూస్):**



ప్రభుత్వ పాఠశాలలలో చదు వుతున్న విద్యార్థులకు జూన్ మా సం మొదటి వారంలోగా పాఠశా లలకు కేటాయించిన మేరకు నాణ్యమైన ఏకరూప దుస్తులు అం దించే విధంగా చర్యలు తీసుకోవా లని జిల్లా కలెక్టర్ కుమార్ అన్నా రు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యా లయాల భవన సమావేశ మందిరం లో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, విద్యాశాఖ సమన్వయకర్త చౌదరి లతో కలిసి మండల విద్యాధికారులు, ఎ.పి.ఎం.లు, జిల్లా సమాఖ్య, మెప్మా సభ్యులతో ఏకరూప దుస్తుల తయారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, వంటశాల, భోజనశాల, ప్రహరీగోడ ఇతర మౌళిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను వేగవంతం చేయాలని, మే నెల 20వ తేదీ లోగా దుస్తులు సిద్ధం చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు సంబంధించి దుస్తుల తయారీ కొరకు కొలతలు ఇప్పటికే తీసుకోవడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ కొరకు మహిళా స్వయం సహాయక సంఘాలకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం మాదిరిగా వచ్చే విద్యా సంవత్సరంలో సైతం విద్యార్థులకు ఏకరూప దుస్తులను తయారు చేసేందుకు అవకాశం ఇవ్వడం జరుగుతుందని, కొన్ని ప్రాంతాలలో కుట్టు మిషన్లను కూడా అందించడం జరిగిందని, ఈ మేరకు సంఘాల సభ్యులు దుస్తుల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఒక జత దుస్తులకు 75 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మందమర్రి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద పెట్రోల్ బంక్ ఏర్పాటు కొరకు అవకాశం కల్పించడం జరిగిందని, ఏజెన్సీ ప్రాంతం అయినందున ఆసక్తి గల షెడ్యూల్డ్ తెగలకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి పనులు పూర్తి అయి ఎం.బి. రికార్డులు సమర్పించిన వాటికి బిల్లులు చెల్లించడం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న ప్రాంతాలలో పనులను త్వరగా పూర్తి చేసి రికార్డులు సమర్పించాలని తెలిపారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు హైదరాబాద్లో అందించిన శిక్షణకు సంబంధించిన ధృవపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణం... కమనీయం....



**సుల్తానాబాద్,ఏప్రిల్ 09(నినాదం న్యూస్):**
భారతదేశంలో ఉన్న పురాతన దేవాలయాల్లోనే రెండవదేవాల యంగాప్రసిద్ధిగాంచిన శ్రీ మహమ్మా యిదేవి బ్రహ్మోత్సవాలలో భాగంగా సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామం లోనీ శ్రీ మహమ్మా యి దేవాలయంలో మంగళవారం సాయంత్రం శ్రీ ఉమామహేశ్వర స్వాముల కళ్యాణం కన్నుల పం డువగా నిర్వ హించారు. ఈ బ్రహ్మోత్సవాలు మం గళ వారం రోజున ప్రారంభం కావడంతో, సాయం త్రం జరిగిన ఈ కళ్యాణ వేడుకకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. మొదటగా శ్రీ మహమ్మా యిదేవి సుప్రభాతం, ఉత్సవమూర్తులకు పంచా మృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు, హెూమాలు, అ గ్ని ప్రతిష్ట, మహా నివేదనలు,మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ మొదలగు కార్యక్రమాలు చే పట్టారు.శ్రీ ఉమామ హేశ్వర స్వాముల కళ్యాణ మ హెూత్సవాన్ని ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవ ని ర్వాహకుల ఆధ్వర్యంలో కళ్యాణ వేదిక ఏర్పాటు చేయగా వేదపండితులు, అర్చకులమంత్రోచ్ఛరణా లు,మేళతాళాల నడుమ శుభలగ్న సుముహూ ర్తంలో సాయంత్రం కళ్యాణాన్ని వైభవంగా జరిపా రు.శ్రీ మహమ్మాయి దేవాలయ నిర్మానితులు, ఆ లయ వ్యవస్థాపక ధర్మకర్తలు, బ్రహ్మోత్సవ నిర్వా హకు లందరూ శ్రీ ఉమామహేశ్వర స్వాముల వా రికి పట్టు వస్త్రాలు సమర్పించార ు.కాగా, కళ్యాణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో దేవాలయానికి తర లివచ్చిన భక్తులు, శ్రీ ఉమామహేశ్వర స్వాముల కళ్యాణ అనంతరం మొక్కులుచెల్లించుకొని,అమ్మవారికి ఓడిబియ్యంసమర్పించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యే క ఏర్పాట్లు చేశారు.ఈ బ్రహ్మోత్సవాలకు సుల్తానా బాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్ ఆ ధ్వర్యంలో ప్రత్యేకమైన పోలీస్ బందోబస్తును ఏ ర్పాటు చేశారు. అనంతరం శ్రీ మహమ్మాయి దేవా లయ వ్యవస్థాపకులు, నిర్మాణీతులు దేవరకొండ వెంకటనర్సయ్య ముని మనవడు కట్ట సాయి చర ణ్ మంగళవారం సాయంత్రం అన్నదానం కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు దేవరకొండ కృష్ణమా చారి,రాధాకృష్ణమాచారి, శ్రీధరాచారి, ఈశ్వరచారి, కట్ట రాజానందం,కట్ట రాజబ్రహ్మం,ప్రసాద్, రాజ బ్రహ్మంచారి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పాల్గొన్నారు.


## వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులదే గెలుపు



**సుల్తానాబాద్, ఎప్రిల్ 09(నినాదం న్యూస్)** స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులదే గెలుపు అని, ప్రతి కార్యకర్త సైనికుల పని చేయా లని జిల్లా కార్య దర్శి చౌదరి మహేందర్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు లు పిలుపు నిచ్చారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని ఆర్యవైశ్య భవన్లోమండల, పట్టణ అధ్య క్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో గాంచలో, బ స్తి చలో కార్యక్రమం లో భాగంగా క్రియాశీల సభ్యు లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి చౌదరి మహేం దర్ యాదవ్ హాజర్రై, మాట్లాడుతూ, రాష్ట్రంలో అ భివృద్ధి నరేంద్రమోదీనిధులతోనే జరుగుతుందని, రేషన్ బియ్యం పంపిణీ కేంద్రమే ఇస్తుందని వార న్నారు. ఈ జీఎస్ నిధుల ద్వారా గ్రామాలలో సిసి రోడ్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని రాష్ట్రంలోని కాం గ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ప్రజలు కాంగ్రెస్ పా ర్టీని నమ్మేస్థితిలో లేరనివారు తెలిపారు.వచ్చే స్థా నిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయానికి నా యకులు అందరూ కూడా సమిష్టంగా కృషి చేయా లని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కొమ్ము తిరుపతి యాదవ్, చతరాజు రమేష్,వేగోళం శ్రీని వాస్ గౌడ్, లంక శంకర్, కోట నాగేశ్వర్, కొల్లూరు సంతోష్ గౌడ్, ఎర్రం సంతోష్ రెడ్డి, దొంగల శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, ఎల్లంకి రాజన్న,భాగ్యలక్ష్మి, ఎస్ఎస్ వనజ, లత రామస్వామి ఎనగందులసతీష్, ఎల వేని తిరుపతి యాదవ్ తో పాటు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

- 13న టిడిఎస్‌ఏ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసన : టిడిఎస్‌ఎ చైర్మన్ బాలసాని మణిదీప్ గౌడ్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 09(నినాదం న్యూస్):**
దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న డెంటల్ విద్యార్థుల స్కాలర్ షిప్లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ డెంటల్ స్టూడెంట్ అసోసియేషన్ చై ర్మన్ బాలసాని మణిదీప్ గౌడ్ ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉ న్న దాదాపు 9 వేల కోట్ల రూపాయలు నిధులు వి డుదల చేయక పోవడం వల్ల డెంటల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. వి ద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ డెంటల్ స్టు డెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చెయ్య డానికి సిద్ధమయ్యామని అన్నారు. అలాగే స్కా లర్షిప్ లను విడుదల చెయ్యక పోవడంతో కాలేజీ యాజమాన్యం డబ్బులను చెల్లించాలని డెంటల్ విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని, దీంతో పేదా వి ద్యార్థులు చేసేది ఏమి లేక ఇబ్బంది పడుతు డ బ్బులు కడుతున్నరని, అందుకే ఈ నెల13న శాం తియుత నిరసన తెలియజేస్తాం అని తెలిపారు. అనంతరం అన్ని యునియన్స్, అసోసియేషన్ ల ను కలుపుకొని తెలంగాణ విద్యార్థుల తరుపున రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చ రించారు.

## కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

### అదనపు కలెక్టర్ సబావాత్ మోతిలాల్



**చెన్నూర్ ఏప్రిల్ 9, ( నినాదం న్యూస్ ):**
రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, క్రమంలో నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల షాదిఖానాలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మండల తహసిల్దార్ మల్లికార్జున్, అధికారులతో కలిసి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు వెంటనే రసీదు అందించాలని, కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు సౌకర్యాలు కల్పించాలని, గోనె సంచులు, టార్పాలిన్ కవర్లను అవసరమైన మేరకు సమకూర్చాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత రైతుల వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని, ఓ. పి. ఎం. ఎస్. ట్యాబ్ లో రైతుల వివరాలు నమోదు జరిగిన 48 గంటల లోపు సంబంధిత నగదు రైతుల ఖాతాలలో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కల్లాలలోనే తప్ప, తాలు, మట్టి గడ్డలు లేకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, మార్కెటింగ్ డి.పి.ఎం., చెన్నూరు, జైపూర్, భీమార%శీ%, మందమర్రి, కోటపల్లి మండలాల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం పారదర్శకంగా చేపట్టాలి

### -కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 9(నినాదం న్యూస్):**
10వ తరగతి పరీక్షల సంబంధిత జవాబు పత్రాల మూల్యాంకనం పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల కార్మల్ కాన్వెంట్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్షా కేంద్రాల మూల్యాంకన కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి మూల్యాంకనం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పారదర్శకంగా వ్యవహరించాలని, ఎలాంటి పక్షపాతం చూపకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో 10వ తరగతి పునాది వంటిదని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఆర్.డి.ఓ. శ్రీనివాసరావుతో కలిసి 163జి జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను పరిశీలించారు. మంచిర్యాల-వరంగల్-ఖమ్మం- విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నేరాలు నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం




**నస్పూర్, ఏప్రిల్ 9(నినాదం న్యూస్):**
నేరాలు నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్ పేర్కొన్నారు. బుధవారం కృష్ణ కాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటుతో నిరంతర భద్రత ఉంటుందని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రధాన పాత్ర వహిస్తాయని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఆధారంగా దొంగతనాల కేసులు తక్కువ సమయంలో చేదించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## చలి వేంద్రం ప్రారంభించిన కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, ఏప్రిల్ 09(నినాదం):**
వేసవి కాలంలో ప్రయాణికులకు కలెక్టరేట్ కు వచ్చే సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా బస్ స్టాప్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ప్రారంభించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ మీదుగా ప్రయాణించే ప్రయాణికులకు వేసవి కాలంలో చలివేంద్రం ఉపయోగ పడుతుందని,చలి వేంద్రంలో ప్లాస్టిక్ గ్లాసులు వినియోగించవద్దని, చల్లని నీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.కలెక్టరేట్ ఏ.ఓ.డి. శ్రీనివాస్,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఈసీఎల్ఐ కంపెనీ అందిస్తున్న సహకారం ఎంతో గొప్పది

- వ్యవసాయంలో రైతులకు డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడతాయి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ






**భూపాలపల్లి, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** జిల్లా అభివృద్ధిలో ఈసీఎల్ఐ కంపెనీ భాగస్వామి కావడం ఎంతో గొప్ప విషయం అని,మారుమూల ప్రాంతాల్లో అంగన్ వాడి సిబ్బంది సేవలకు, రైతులకు ఉపయోగపడే డ్రోన్లు, వైద్య సేవల పరికరాలు జిల్లా ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఈసీఐఎల్ కంపెనీ సిఎస్ఆర్ నిధులు నుండి 20 ఎలక్ట్రానిక్ స్కూటీలు, 12 డ్రోన్ల పంపిణీ చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్ వాడి సూపర్ వైజర్లు మారుమూల గ్రామాల్లో. సేవలు అందించడానికి, వ్యవసాయంలో డ్రోన్లు వినియోగం, వైద్య సేవలు సిటీ స్కాన్, ఇతర పరికరాలు ఈసిఐఎల్ సి ఎస్ ఆర్ నిధులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మారుమూలు ప్రాంతాలకు అంగన్వాడి సూపర్ వైజర్లు వెళ్ళడానికి రవాణా సౌకర్యాలు లేవని ఎలక్ట్రానిక్ స్కూటీలు కుగ్రామానికి సైతం సులువుగా వెళ్ళడానికి ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ రోజుల్లో వ్యవసాయ పనులకు కూలీలు కొరత ఉందని, ఈ ఆధునిక సాంకేతికత డ్రోన్లు వినియోగం రైతులకు చాలా ఉపయోగమని అన్నారు. రసాయన మందులు పిచికారీ సమయంలో ప్రజలు ప్రాణాలకు అపాయం ఏర్పడుతుందని, డ్రోన్లు వినియోగం ద్వారా ప్రాణాలకు ఎలాంటి అపాయం ఏర్పడదని, సమయం కూడా ఆదా అవుతుందని తెలిపారు. అలాగే జిల్లా ప్రధాన ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలకు సిటీ స్కాన్ ఇతర పరికరాలు ఇవ్వనున్నారని తెలిపారు. రానున్న నెల రోజుల్లో వైద్య పరికరాలు ఏర్పాటు జరుగు తుందిని తెలిపారు. ఈసిఐఎల్ సి అండ్ ఎండి అనురాగ్ కుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ స్కూటీ లు, డ్రోన్లు, వైద్య పరికరాలు మొత్తం 4 కోట్ల సి ఎస్ ఆర్ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. స్కూటీలు, డ్రోన్లు వినియోగం వల్ల అంగన్వాడీ సేవలకు, రైతులకు ఉపయోగకర మని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సీపీఓ బాబు రావు, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, వ్యవసాయ అధికారి వీరు నాయక్, ఆసుపత్రి పర్య వేక్షకులు డా నవీన్ కుమార్, ఈసిఐఎల్ హెచ్ ఆర్ ఈడీ మురళీధర్, సీఎంఓ వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య పాఠశాల్లో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు

**నేరేడుచర్ల ఏప్రిల్ 9(నినాదం న్యూస్) :** నేరేడుచర్ల పట్టణం లోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరి మరియు ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ను బుధవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ...యూ.కే.జీ ఐదవ తరగతి పూర్తి చేస్తున్న విద్యార్థులు పరస్పరం ఈ ఉత్సాహాన్ని ఏర్పాటు చేసుకున్నారని దీని యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యూ.కే.జీ పూర్తి చేసుకుని ప్రీ ప్రైమరీ నుండి ప్రైమరీకి ప్రమోట్ అవుతున్న సందర్భంగా మరియు ఐదవ తరగతి నుండి ఆరో తరగతికి అంటే ప్రైమరీ నుండి హై స్కూల్ విద్యను అభ్యసించే అవకాశం పొందిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రొఫెషనల్ దుస్తులను ధరించడం వలన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు అమితానందాన్ని పొందారని,ఈరోజు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మరువలేని తీపి జ్ఞాపకం గా వారి విద్యాదశలో చిరకాలం గుర్తుండి పోతుందని తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్,శ్రీవిద్య,డీజీఎం సుధాకర్,ఆర్ఐ సుజిత,కోఆర్డినేటర్లు నాగేశ్వరరావు,రమేష్,మహేశ్వరి,ప్రి ప్రైమరీ ఇన్చార్జి శైలజ,ప్రైమరీ ఇన్చార్జి శిరీష మరియు హై స్కూల్ డీన్ విజయ్ కృష్ణ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9( నినాదం న్యూస్) :** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి .రాంబాబు అన్నారు. బుధవారం పిల్లలమర్రి , రాజ్ నాయక్ తండ , బాలెంల ఐకెపి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి రైతుకు టోకెన్ జారీ చేయాలని ప్రేమ శాతాన్ని పరిశీలించి ధాన్యాన్ని మిల్లుకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన ప్రాంతాలలో మాత్రమే కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ గోపి, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వెంకటమ్మ, నాగరాజు, బాలాజీ,, దేవి, తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసంపై అవగాహన కల్పించండి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్) :** రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి దరఖాస్తుల స్వీకరించడమే కాకుండా వారికి అవగాహన కూడా కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ యువ వికాసం పథకంపై అదనపు కలెక్టర్ యాదయ్య తో కలిసి ఎంపీడీవోలతో కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా వారికి అవగాహన కూడా కల్పించాలని ఆదేశించారు. అర్హులైన నిరుద్యోగ యువత, ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి దరఖాస్తు గడువును ప్రభుత్వం ఏప్రిల్ 14 వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు. ఈ పథకానికి జిల్లాలోని అర్హులైన వారు నేరుగా ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలకు వచ్చి దరఖాస్తు చేసుకునేలా కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తు ఫారంలను అందుబాటులో ఉంచాలన్నారు. పథకానికి ఎంపికైన వారికి రూ.50 వేల లోపు యూనిట్ పెట్టుకునే 100శాతం సబ్సిడీ ఉంటుందని, రూ.50 వేల నుంచి రూ.లక్ష లోపు యూనిట్ పెట్టుకునే వారికి 90శాతం సబ్సిడీ, 10శాతం బ్యాంకు రుణం లభిస్తుందని, రూ. 1 లక్ష నుండి రూ. 2లక్షల లోపు యూనిట్ పెట్టుకునే వారికి 80శాతం సబ్సిడీ 20శాతం బ్యాంకు రుణం, రూ. 2లక్షల నుండి రూ. 4 లక్షల లోపు యూనిట్ పెట్టుకునే వారికి 70శాతం సబ్సిడీ 30శాతం బ్యాంకు రుణం లభిస్తుందని తెలియజే యాలన్నారు. ఇందులో భాగంగా వ్యవసాయేతర యూనిట్ పెట్టుకో వాలనుకునే వారికి 21-55 మధ్య వయసు కలిగిన వారు అర్హులని, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ యూనిట్లు పెట్టుకునే వారు 21-60 మధ్య వయసు కలిగిన వారు అర్హులని చెప్పారు. ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్కుల ద్వారా ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ 14 వరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించి మండల స్థాయిలో వెరిఫై చేసి ఏప్రిల్ 20 లోపు జిల్లాస్థాయి కమిటీకి పంపాల్సి ఉంటుందని చెప్పారు. అదేవిధంగా జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మంజూరీ పత్రాలు పొంది ఇంకా ప్రారంభించని లబ్ధిదారులు మార్కింగ్ వేసుకొని గ్రౌండింగ్ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని



సూచించారు. ఇదివరకే మార్కింగ్ పూర్తయిన వాటిని బేస్మెంట్ పూర్తి చేసుకునే విధంగా ప్రోత్సహించి, సహకారం అందించాలి. ఈ విషయంలో ఎంపీడీవోలు చొరవ తీసుకొని వేగంగా ప్రక్రియ ముందుకు వెళ్లేలా చూడాలన్నారు. ఇల్లు కట్టుకునే వారికి ఇసుకకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత మండల తహసీల్దారుతో సమన్వయం చేసుకొని ఇసుక ఇప్పించాలన్నారు. సమావేశంలో డి ఆర్ డి ఓ ఉమాదేవి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అబ్జాలుద్దీన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, ఎంపీడీవోలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

NINADAM CINEMA

# అవును.. నేను ఒంటరినే : తమన్నా



అవును...నేను ఒంటరినే అంటూ తమన్నా భాటియా సమాధానం ఇచ్చారు. తమన్నా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. ఆమె కొన్నేళ్లుగా విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. వారిద్దరూ విడిపోయినట్లు కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయని, అందుకే బ్రేకప్ చెప్పేసుకున్నారని తెలుస్తోంది. అయితే, బ్రేకప్ వార్తలపై వీరిద్దరూ ఎక్కడా స్పందించలేదు. 'ఓదెల 2'ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా పాల్గొంటున్న నటి తమన్నా తాజాగా జరిగిన ట్రైలర్ విడుదల ప్రచార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. నటుడు విజయ్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ ఒక విలేకరి తమన్నాను ప్రశ్నించారు.దీనిపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. విజయ్ అనే పేరు ఎక్కడా రాకుండా ఆమె బదులిచ్చారు. కార్యక్రమంలో తమన్నాతోపాటు- ఇతర చిత్రబృందం పాల్గొంది. ఇందులోభాగంగా ఓ విలేకరి.. మంత్రాలు, తంత్రాలు ఉపయోగించి మీరు ఎవరిమీదనైనా విజయం సాధించాలను కుంటున్నారా అని ప్రశ్నించింది. దీనిపై తమన్నా స్పందిస్తూ.. 'మంత్ర, తంత్రాలతో అలాంటిది జరుగుతుందంటే నేను నమ్మను. ఒకవేళ అదే నిజమైతే మీపై ప్రయోగిస్తా. అందరూ నా చేతుల్లో ఉంటారు. నేను చెప్పింది వింటారు. నేను ఏం చెబితే అదే రాసుకుంటారని ఆమె సరదాగా బదులిచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విజయ్ పేరు ప్రస్తావించ డానికి కూడా తమన్నా ఇష్టం చూపించడం లేదని మాట్లాడుకుంటున్నారు. అనంతరం ఆధ్యాత్మిక జీవనం గురించి తమన్నా మాట్లాడారు. 'జీవితంలో మనకు ఎలాంటి సమస్య ఎదురైనా దానినుంచి బయట పడేందుకు ఎదుటి వ్యక్తులపై ఆధారపడాలను కుంటాం. ఆవిధంగా వారి నుంచి మనం సపోర్ట్ పొందుతాం. కానీ, ఆధ్యాత్మిక ప్రయాణంలో నేను ఒక విషయాన్ని నేర్చుకున్నా. ఆనందం లేదా బాధ మన చేతుల్లోనే ఉండాలి. ప్రశ్న ఏదైనా లోతుగా ఆలోచిస్తే సమాధానం కూడా దొరుకుతుందని ఆమె చెప్పారు. 2022లో విడుదలైన 'ఓదెల రైల్వేస్టేషన్'కు కొనసాగింపుగా 'ఓదెల 2' సిద్ధమైంది.




# లెనిన్‌గా వస్తోన్న అక్కినేని అఖిల్



అఖిల్ అక్కినేని హీరోగా, మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'లెనిన్'. అక్కినేని నాగార్జున, సితార నాగవంశీ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు తాజాగా 'లెనిన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అఖిల్ పుట్టిన రోజును పురస్కరించుకుని లెనిన్ టైటిల్ గ్లింప్స్ ను విడుదల చేశారు. ప్రేమ కన్నా ఏ యుద్ధం హింసాత్మకమైనది కాదు.. అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందిన ఈ సినిమా గ్లింప్స్ చూస్తుంటే లవ్, యాక్షన్, రొమాన్స్, డివోషనల్ అంశాలతో తెరకెక్కించినట్టు- క్లియర్‌గా అర్థమవుతుది. ముఖ్యంగా తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అదిరిందనే చెప్పాలి. ఇదిలా ఉండగా లెనిన్ టైటిల్ గ్లిమ్స్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. యూట్యూబ్ లో టాప్ లో ట్రెండింగ్ అవుతోంది. ఈ విషయాన్ని మూవీ టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. అఖిల్ ను మునుపెన్నడు చూడని లుక్ లో కనిపించడం అటు ఫ్యాన్స్ తో పాటు సినీ ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఇక శ్రీలీల ఈ మూవీలో హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. శ్రీ లీల ఈ సినిమాలో డిఫరెంట్‌గా రెండు జడలలో కనిపించింది. వరుస డిజాస్టర్స్ తర్వాత అటు అఖిల్ ఇటు శ్రీ లీల చేస్తున్న ఈ సినిమాతో సాలిడ్ హిట్ ఇస్తారని ఇరువురి ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.


# ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో



22 నుంచి షూటింగ్‌లోకి జూనియర్ టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ర ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ 31గా ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నది. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. అయితే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్. ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు ఈ మూవీ సెట్స్‌లో అడుగుపెట్టబో తున్నాడని అభిమానులు ఎదురుచూస్తుండగా.. వారికి గుడ్ న్యూస్ చెబుతూ.. ఈ నెల 22 నుంచి తారక్ ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ క్రేజీ అప్‌డేట్‌తో ఎన్టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించనున్నారు.

# అజిత్ ఇచ్చిన ధైర్యమే ముందుకు నడిపించింది

సీనియర్ నటుడు అజిత్‌ను కలిసిన తర్వాత తన జీవితమే మారిపోయిందన్నారు దర్శకుడు అధిక్ రవిచంద్రన్. ఆయన తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ అజిత్‌పై ప్రశంసలు కురిపించారు. 22 ఏళ్ల దర్శకుడిగా తొలి సినిమాను తెరకెక్కించాను. ఆ తర్వాత ఓ సినిమా (అన్బానవన్ అసరాధవన్) ఫ్లాప్ అయింది. ఆ సమయంలో అజిత్ తప్ప నాకెవ్వరూ ధైర్యం చెప్పలేదు. ఆయన ఇచ్చిన మద్దతు ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటినుంచి నా ఆలోచనల్లో మార్పు వచ్చింది. అప్పటితో పోలిస్తే ఇప్పుడు ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. ప్రేక్షకులు ఎలాంటి సినిమాలను ఆదరిస్తారో అర్థమైంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెరకెక్కించే సమయంలో ఆయన గురించి మరింత తెలుసుకునే అవకాశం వచ్చింది. ఆయన చుట్టూ ఉండే వ్యక్తులతో ఎలా వ్యవహరిస్తారో తెలుసుకున్నాను. ఆయన ఒక లెజెండ్. ఎవరినీ బాధపెట్టరు. ఎవరి గురించి చెడుగా మాట్లడరు. ఆయన కోసం ఎన్నో కాస్ట్యూమ్స్ తయారుచేశాం. వాటిని ఎంతో ఓపికగా ధరించారు' అని చెప్పారు. అజిత్‌కుమార్ హీరోగా అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కోసం సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన -ట్రైలర్, పాటలు సినిమాపై అంచనాలు పెంచేశాయి. అజిత్, త్రిషల మధ్య సంభాషణలు ఆకట్టు-కునేలా ఉన్నాయి. తాజాగా ఈ సినిమాలోని 'గాడ్ బ్లస్ యూ' అంటూ సాగే రెండో పాటను చిత్రబృందం విడుదల చేసింది.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741